RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in



ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :161 మంగళవారం, సెప్టెంబర్ 30, 2025, పేజీలు -20 వెల :5/-

## తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదల

(తెలంగాణ పత్రిక ప్రతినిధి)




తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. స్థానిక ఎన్నికల షెడ్యూల్ ను ఎన్నికల సంఘం విడుదల చేసింది. రెండు విడతల్లో ఎంపిటిసి, జెడ్ పిటిసి ఎన్నికలు, మూడు విడతల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్నారు. 31 జిల్లాల్లోని 565 మండలాల్లో ఎన్నికలు జరుగన్నాయి. అక్టోబర్ 23, 27న ఎంపిటిసి, జెడ్ పిటిసి ఎన్నికలు, అక్టోబర్ 31, నవంబర్ 4, 8 తేదీల్లో పంచాయతీ ఎన్నికలు జరుగుతాయి.పోలింగ్ రోజునే పంచాయతీ ఎన్నికల ఫలితాలు వెలువడుతాయి. నవంబర్ 11న ఎంపిటిసి, జెడ్ పిటిసి ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి.




## రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మరో కీలక నిర్ణయం

### రూ. 104 కోట్ల పంచాయతీ కార్యదర్శుల బిల్లులు విడుదల

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) తెలంగాణ ప్రభుత్వం మరో శుభవార్త తెలిపింది. పంచాయతీ కార్యదర్శులకు గుడ్ న్యూస్ చెప్పింది. రూ. 104 కోట్ల పంచాయతీ కార్యదర్శుల బిల్లులు విడుదల చేసింది రేవంత్‌రెడ్డి ప్రభుత్వం. మరికాసేపట్లో వారి ఖాతాల్లో జమ కానున్నాయి నిధులు. ఎప్పుడు లేని విధంగా పంచాయతీ కార్యదర్శులకు ఏకకాలంలో రూ. 104 కోట్లు విడుదల చేసిన సీఎం రేవంత్ రెడ్డికి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు ధన్యవాదాలు తెలిపారు పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు.



## పండుగ సందడి

### ప్రయాణికులతో బస్టాండ్లు కిటకిట

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) భాగ్యనగర వాసులు పల్లెబాట పడుతున్నారు. సద్దుల బతుకమ్మ, దసరా పండుగ కోసం ప్రజలు సొంతూళ్లకు పయనమయ్యారు. దీంతో సిటీలో బస్టాండ్లు ప్రయాణికులతో కిట కిటలాడుతున్నాయి. ఇప్పటికే స్కూళ్లకు దసరా సెలవులు ప్రకటించేశారు. అయితే నిన్నటి వరకు నగరంపై వరణుడి ప్రతాపం కొనసాగింది. కొద్దిరోజులుగా నగర వ్యాప్తంగా భారీ వర్షాలు పడటంతో - మిగతా2లో

## తెలంగాణ బతుకమ్మకు రెండు గిన్నిస్ రికార్డులు




(తెలంగాణ పత్రిక ప్రతినిధి) తెలంగాణ బతుకమ్మ సంబరాలు గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌ను సొంతం చేసుకున్నాయి. ఏకంగా రెండు గిన్నిస్ రికార్డులను సాధించి.. గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ చరిత్రలో నిలిచింది. సరూర్‌నగర్ స్టేడియంలో మహా బతుకమ్మ కార్యక్రమాన్ని అధికారులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. కోసం 10 వేల మందితో బతుకమ్మ వేడుకను అధికారులు చేపట్టారు. మహా బతుకమ్మ దగ్గర గిన్నిస్ బుక్ రికార్డు సభ్యుల పర్యవేక్షణ చేశారు. - మిగతా2లో




## ఎమ్మెల్యేల ఫిరాయింపు కేసు.. ముగిసిన మొదటి రోజు విచారణ..

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా మారిన ఎమ్మెల్యేల ఫిరాయింపు కేసు మొదటి రోజు విచారణ ముగిసింది.ఉదయం 11 గంటల నుంచి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చాంబర్లో విచారణ కొనసాగింది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యేల తరుపు న్యాయవాదులు పిటిషన్ దారులను క్రాస్ ఎగ్జామినేషన్ చేశారు. విచారణకు పిటిషనర్లు కల్వకుంట్ల సంజయ్, చింతా ప్రభాకర్, పల్లా రాజేశ్వర్ రెడ్డి, వారి తరఫు న్యాయవాదులు హాజరయ్యారు. - మిగతా2లో




## తెలంగాణ హైకోర్టు స్టే..

### ఆ ప్రాంతాల్లో ఎన్నికలు వాయిదా

### మూడు విడతల్లో పంచాయతీ వార్డు ఎన్నికలు.. రెండు విడతల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు...

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసింది తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం . మొదట ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు జరుగనున్నాయి. ఆ తర్వాత వార్డులు, సర్పంచ్ ఎన్నికలు నిర్వహించనుంది ఎన్నికల సంఘం. అయితే రాష్ట్ర హైకోర్టు స్టే కారణంగా తెలంగాణలో 14 ఎంపీటీసీ, 27 గ్రామపంచాయతీలు, 246 వార్డులకు ఎన్నికలు వాయిదా పడనున్నాయి.మూడు విడతల్లో పంచాయతీ వార్డు ఎన్నికలు.. -2లో

## స్థానిక ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేస్తాం

"ఆరు గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ చేసిన గారడీని ప్రజలు మర్చిపోలేదని మాజీ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ గ్యారెంటీ కార్డులతో చేసిన గారడీలను గుర్తుచేసేందుకు తాము 'బాకీ కార్డులను' తీసుకెళ్తున్నామని తెలిపారు.



(తెలంగాణ పత్రిక ప్రతినిధి) స్థానిక సంస్థల ఎన్నికల కు తాము సిద్ధమేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు స్పష్టం చేశారు. స్థానిక ఎన్నికల్లో -2లో

## కేటీఆర్‌కు మంత్రి జూపల్లి కృష్ణారావు సవాల్

(తెలంగాణపత్రికప్రతినిధి)



తెలంగాణ రాష్ట్ర రాజకీయాలు ఆసక్తికరంగా కొనసాగుతున్నాయి. ప్రతిపక్ష, అధికారపక్షాల నాయకుల మధ్య మాటల యుద్ధాలు బీకర స్థాయికి చేరుకున్నాయి. నాయకుల సవాళ్లు ప్రతి సవాళ్ల మధ్య రాష్ట్ర రాజకీయాలు అట్టుడుకుతున్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ - మిగతా2లో



## తెలంగాణకు ప్రత్యేక స్థానం తెచ్చిన పండగ బతుకమ్మ

(తెలంగాణపత్రికప్రతినిధి)ప్రపంచంలోనే తెలంగాణకు ప్రత్యేక స్థానాన్ని తెచ్చిన పండగ.. బతుకమ్మ అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు తెలిపారు. ప్రపంచంలో పువ్వులను పూజించే గొప్ప 2లో

## అన్ని వైపులా లోపం ఉంది..

### కరూర్ తొక్కిసలాటపై చిదంబరం



(తెలంగాణ పత్రిక ప్రతినిధి) దీనిపై తిరుచ్చిలో మీడియాతో చిదంబరం మాట్లాడుతూ, తొక్కిసలాట ఘటనపై తమిళనాడు కాంగ్రెస్ చీఫ్ కె.సెల్వపెరుంతగై పార్టీ వైఖరిని చెప్పారని, తన అభిప్రాయం కూడా అదేనని తెలిపారు. అయితే నిన్న, ఈరోజు వార్తాపత్రికలు చదవడం, టీవీలో విజువల్స్ చూసిన తర్వాత అన్ని వైపుల నుంచి లోపాలు ఉన్నట్టు తనకు అనిపించిందని చెప్పారు.'ఏవైతే లోపాలు కనిపించాయో వాటి ఆధారంగా ఒక పరిష్కారం సూచించాలని అనుకున్నాను. నా సూచనలను తమిళనాడు చీఫ్ సెక్రటరీకి తెలియచేశాను. ప్రభుత్వానికి కూడా చాలా సూచనలు వచ్చాయి. అన్ని సూచనలను పరిగణనలోకి - మిగతా2లో



## ఢిల్లీ బీజేపీ కొత్త కార్యాలయాన్ని ప్రారంభించిన మోదీ

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) బీజేపీ ఢిల్లీ శ్రేణుల్లో సంబరాలు నెలకొన్నాయి. దీన్ దయాళ్ మార్గ్‌లో కొత్తగా నిర్మించిన ఢిల్లీ బీజేపీ కార్యాలయాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీసోమవారంనాడు ప్రారంభించారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖాగుప్తా, ఢిల్లీ బీజేపీ అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవ్, పలువురు కేంద్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, కౌన్సిలర్లు, పార్టీ కార్యకర్తలు ఈ కార్యక్రమలో పాల్గొన్నారు.బీజేపీ జాతీయ ప్రధాన కార్యాలయానికి సమీపంలోనే ఈ కొత్త కార్యాలయం ఏర్పాటు కాగా, ప్రస్తుతం పండిట్ పంత్ మార్గ్ నుంచి - మిగతా2లో

## నేను ఎక్కడికీ పారిపోను

### నేపాల్ మాజీ ప్రధాని

(తెలంగాణ పత్రిక ప్రతినిధి)



ఇటీవల నేపాల్‌లో జరిగిన జెన్‌జెడ్ ఆందోళనల నేపథ్యంలో నేపాల్ మాజీ ప్రధాని కేపీ శర్మ ఓలీ దేశం వీడి వెళ్లనున్నట్టు వార్తలు వస్తున్నాయి. ఈ వార్తలపై ఓలీ స్పందిస్తూ ఖాట్మండు : ఇటీవల నేపాల్‌లో జరిగిన జెన్‌జెడ్ ఆందోళనల నేపథ్యంలో నేపాల్ మాజీ ప్రధాని కేపీ శర్మ ఓలీ దేశం వీడి వెళ్లనున్నట్టు వార్తలు వస్తున్నాయి. - మిగతా2లో

## ఘోర రోడ్డుప్రమాదం..

### నల్గొండ జిల్లాలో ఘోర రోడ్డుప్రమాదం కారు, ఆటో ఢీ



(తెలంగాణ పత్రిక ప్రతినిధి)నల్గొండ జిల్లా చింతపల్లి మండలం నసర్లపల్లి గేటు వద్ద సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రహదారిపై ఆటో, కారు ఢీ కొన్నాయి. ఈ ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే మృతిచెందారు. ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులతోపాటు అదే రహదారిపై వెళ్లున్న వాహనదారులు వెంటనే స్పందించి.. పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకుని.. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తిని అత్యవసర చికిత్స కోసం దేవరకొండ ఏరియా ఆసుపత్రికి తరలించారు. - మిగతా2లో



## ట్రంప్ సంచలన నిర్ణయం

### ఈసారి సినిమాలపై..

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. తాజాగా ఆయన దృష్టి సినిమాలపై పడింది. అమెరికా వెలుపల నిర్మించే చిత్రాలపై 100 శాతం సుంకం విధిస్తామని పేర్కొన్నారు. చిన్న పిల్లల నుంచి క్యాండీని - మిగతా2లో

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా నినాదం
GENERAL NEWS

# తెలంగాణ హైకోర్టు స్టే.. ఆ ప్రాంతాల్లో ఎన్నికలు వాయిదా

**-మొదటిపేజీ తరువాయి :** స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసింది తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం . మొదట ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు జరుగనున్నాయి. ఆ తర్వాత వార్డులు, సర్పంచ్ ఎన్నికలు నిర్వహించనుంది ఎన్నికల సంఘం. అయితే రాష్ట్ర హైకోర్టు స్టే కారణంగా తెలంగాణలో 14 ఎంపీటీసీ, 27 గ్రామపంచాయతీలు, 246 వార్డులకు ఎన్నికలు వాయిదా పడనున్నాయి.మూడు విడతల్లో పంచాయతీ వార్డు ఎన్నికలు..కాగా, మూడు విడతల్లో గ్రామపంచాయతీ వార్డు ఎన్నికలు జరుగనున్నాయి. మొదటి విడతలో 1998 గ్రామపంచాయతీలు ఉండగా.. 17 వార్డులకు ఎన్నికలు జరుగనున్నాయి. రెండో విడతలో 5414 గ్రామపంచాయతీలు ఉండగా.. 47,890 వార్డులకు ఎన్నికలు నిర్వహించనుంది ఎన్నికల సంఘం. మూడో విడతలో 5521 గ్రామపంచాయతీలు ఉండగా.. 47,788 వార్డులకు ఎన్నికలు జరుగనున్నాయి.రెండు విడతల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు...రెండు విడతల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు జరుగనున్నాయి. మొదటి విడతలో 2963, రెండో విడతలో 2786 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించనుంది ఎన్నికల సంఘం. మొదటి విడతలో 292, రెండో విడతలో 273 జెడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి.

# ఎమ్మెల్యేల ఫిరాయింపు కేసు.. ముగిసిన మొదటి రోజు విచారణ

**-మొదటిపేజీ తరువాయి :** అలాగే.. ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలు ప్రకాష్ గౌడ్, కాలే యాదయ్య, బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, వారి తరుపు న్యాయవాదులు విచారణలో పాల్గొన్నారు. బీఆర్ఎస్ టికెట్‌పై గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలంటూ అసెంబ్లీ స్పీకర్‌కు బీఆర్ఎస్ ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. రోజులు గడుస్తున్నా స్పీకర్ నిర్ణయం తీసుకోవడం లేదంటూ.. సుప్రీంకోర్టును బీఆర్ఎస్ ఆశ్రయించింది. దీంతో విచారణ చేపట్టిన న్యాయస్థానం కీలక ఆదేశాల జారీ చేసింది. ఈ నేపథ్యంలో పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీసులు జారీ చేశారు. అయితే దానం నాగేందర్, కడియం శ్రీహరి మినహా మిగిలిన 8 మంది తాము పార్టీ మారలేదంటూ అఫిడవిట్ల పూర్వకంగా వివరణ ఇచ్చారు. ఫిర్యాదుదారులూ వారికి వ్యతిరేకంగా ఆధారాలు సమర్పించారు. ఈ మేరకు నాలుగు రోజులు ఎమ్మెల్యేల విచారణ కొనసాగనుంది. దీనిలో భాగంగా మొదటి రోజు విచారణ ముగిసింది. కాగా, విచారణ అనంతరం స్పీకర్ నిర్ణయం తీసుకుంటారా..? లేదా సుప్రీంకోర్టును మరికొంత సమయం కోరుతారా..? అనేది రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

# స్థానిక ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేస్తాం

**-మొదటిపేజీ తరువాయి :** స్థానిక సంస్థల ఎన్నికల కు తాము సిద్ధమేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు స్పష్టం చేశారు. స్థానిక ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో వాతావరణం బీఆర్ఎస్‌కు అనుకూలంగా ఉందని ఉద్ఘాటించారు.తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు టీటీడీపీ నేత ప్రదీప్ చౌదరి. గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు కేటీఆర్. ఈ సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. 6 గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ చేసిన గారడీని ప్రజలు మర్చిపోలేదని చెప్పుకొచ్చారు.కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ కార్డుల తో చేసిన గారడీలను గుర్తుచేసేందుకు తాము 'బాకీ కార్డులను' తీసుకెళ్తున్నామని తెలిపారు. బాకీ కార్డుతో కాంగ్రెస్ ప్రతి వర్గానికి పడిన బాకీని ఇంటింటికీ వెళ్లి గుర్తు చేస్తామని వివరించారు. కాంగ్రెస్ 'బాకీ కార్డులు' ఇంటింటికీ తీసుకుపోతే.. అదే బీఆర్ఎస్‌కు బ్రహ్మాస్త్రమని నొక్కిచెప్పారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం హైదరాబాద్ నగరంలో ఒక్కటంటే ఒక్క ఫ్లైఓవర్ కూడా ఎందుకు కట్టలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. సిటీ రోడ్లను కూడా కనీసం పట్టించుకోవడం లేదని ఫైర్ అయ్యారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ప్రజలు బీఆర్ఎస్‌ను గెలిపిస్తారన్న నమ్మకముందని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ వచ్చిన తర్వాత ఎరువుల కోసం అన్నదాతలు లైన్లలో నిలబడి కొట్లాడే పరిస్థితి వచ్చిందని విమర్శించారు మాజీ మంత్రి కేటీఆర్. మహిళలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాంగ్రెస్ చేసిన మోసంపై కోపంగా ఉన్నారని తెలిపారు. రోమ్ నగరం తగలబడుతుంటే ఫిడేలు వాయించిన నీరో చక్రవర్తిలాగా సీఎం రేవంత్‌రెడ్డి ఉన్నారని ఎద్దేవా చేశారు. ఉన్న హైదరాబాద్ నగరాన్ని ఉద్ధరించే పరిస్థితి లేదు కానీ.. కొత్త నగరాన్ని కడతానని రేవంత్‌రెడ్డి ఫోజులు కొడుతున్నారని దెప్పిపొడిచారు. నగరంలో కనీసం మోరీలు శుభ్రపరిచే పరిస్థితి లేదని, వీధి దీపాలు వెలిగించే పరిస్థితి లేదని ధ్వజమెత్తారు. మున్సిపల్ శాఖ మంత్రిగా విఫలమైన ముఖ్యమంత్రి.. మరో కొత్త నగరం కడతానని పోజులు కొడుతున్నారని విమర్శించారు. ఒకప్పుడు తెలుగువారు దేశంలో ఉన్నారని ఎన్టీఆర్ నిరూపిస్తే.. దేశంలో తెలంగాణ వారున్నారని కేసీఆర్ నిరూపించారని మాజీ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు.

# కేటీఆర్‌కు మంత్రి జూపల్లి కృష్ణారావు సవాల్

**-మొదటిపేజీ తరువాయి :** తెలంగాణ రాష్ట్ర రాజకీయాలు ఆసక్తికరంగా కొనసాగుతున్నాయి. ప్రతిపక్ష, అధికారపక్షాల నాయకుల మధ్య మాటల యుద్ధాలు బీకర స్థాయికి చేరుకున్నాయి. నాయకుల సవాళ్ల ప్రతి సవాళ్ల మధ్య రాష్ట్ర రాజకీయాలు అట్టుడుకుతున్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు మంత్రి జూపల్లి కృష్ణారావు సవాల్ విసిరారు. పాలమూరు రంగారెడ్డిపై కేటీఆర్ చెప్పినవన్నీ అబద్ధాలే అని తెలిపారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుపై ఎక్కడైనా తాను చర్చకు సిద్ధమని సవాల్ చేశారు. ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుపై కేటీఆర్ అయినా హరీష్ రావు అయినా చర్చకు రావాలని మంత్రి జూపల్లి కృష్ణారావు సవాల్ విసిరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో 90 శాతం పనులు పూర్తి చేసినట్లు నిరూపిస్తే తన పదవికి రాజీనామా చేస్తానని అన్నారు. లేదంటే మీరు రాజీనామా చేస్తారా..? అని ప్రశ్నించారు. తాను కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తుందో రాదో అన్నట్లు దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తాను ఏం మాట్లాడానో పూర్తి వీడియో చూస్తే తెలుస్తుందని స్పష్టం చేశారు. కేటీఆర్ చర్చకు వస్తే.. పూర్తి వీడియో చూపిస్తానని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజలకు రూ.8 లక్షల కోట్లు బాకీ ఉందని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి పులి పంజా విసిరితే బీఆర్ఎస్ గద్దె దిగిందని మంత్రి జూపల్లి కీలక వ్యాఖ్యలు చేశారు.

## తెలంగాణకు ప్రత్యేక స్థానం తెచ్చిన పండగ బతుకమ్మ: ఎమ్మెల్యే హరీశ్ రావు

**-మొదటిపేజీ తరువాయి :** ప్రపంచంలోనే తెలంగాణకు ప్రత్యేక స్థానాన్ని తెచ్చిన పండగ.. బతుకమ్మ అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు తెలిపారు. ప్రపంచంలో పువ్వులను పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణలోనే ఉందని ఆయన పేర్కొన్నారు. దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం కొండపాక మండలం మర్పడ్గ శ్రీ విజయ దుర్గా సమేత శ్రీ సంతాన మల్లిఖార్జునస్వామివారిని ఆయన దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమ ప్రస్థానంతోపాటు ప్రత్యేక రాష్ట్ర సాధనతో ఈ పండుగలు విశ్వ విఖ్యాతమయ్యాయని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ఉద్యమం ఎప్పుడు ప్రారంభమైందో.. నాటి నుంచి ఈ బతుకమ్మకు చాలా గొప్ప గుర్తింపు వచ్చిందని ఈ సందర్భంగా హరీశ్ గుర్తు చేశారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో బతుకమ్మని రాష్ట్ర పండుగగా జరుపుకున్నామన్నారు. ఏ దేశంలో ఉన్నా.. ఎక్కడున్నా తెలంగాణ వాళ్లు చాలా గొప్పగా ఈ బతుకమ్మ పండగను జరుపుకుంటారని వివరించారు. ఈ పండుగ వెనుక సైన్స్ కూడా ఉందన్నారు. కొత్తగా వచ్చిన వర్షపు నీటిలో కీటకాలు ఉంటాయని.. వాటిని శుభ్రం చేయటం కోసం తంగేడు, గునుగు పువ్వులను నీటిలో వేస్తారన్నారు. దీని వల్ల నీరు పరిశుభ్రమవుతుందని తెలిపారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని తాను ప్రార్థించానన్నారు. ఈ రాష్ట్రం ఇంకా అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని కోరుకున్నానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు మాజీ మంత్రి హరీశ్ రావు తెలిపారు.

## నేను ఎక్కడికీ పారిపోను : నేపాల్ మాజీ ప్రధాని ఓలి

**-మొదటిపేజీ తరువాయి :** ఈ వార్తలపై ఓలీ స్పందిస్తూ తనపై జరుగుతున్న ప్రచారాన్ని ఖండించారు. తాను దేశం విడిచి ఎక్కడికీ పారిపోనని అన్నారు. ఎటువంటి ఆధారం లేని ఈ ప్రభుత్వానికి దేశాన్ని అప్పజెప్పి తాను పారిపోతానని అనుకుంటున్నారా ? అని పార్టీ యువ విభాగాన్ని ప్రశ్నించారు. ప్రస్తుత ప్రభుత్వం తన భద్రత, అధికారిక హక్కులను రద్దు చేయడానికి ప్రయత్నిస్తోందని ఆరోపించారు. తాను ఎవరికీ భయపడనని, దేశం లోనే ఉండి తన రాజకీయ పోరాటాన్ని కొనసాగిస్తానని ఓలీ అన్నారు. ట్రంప్ సంచలన నిర్ణయం.. ఈసారి సినిమాలపై.. దేశంలో శాంతిభద్రతలు, రాజ్యాంగ పాలనను తిరిగి పునరుద్ధరించడానికి కట్టుబడి ఉన్నానన్నారు. సుశీలా కార్కి నేతృత్వంలోని పరిపాలనకు ఎటువంటి చట్టబద్ధత లేదన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రజల తీర్పుతో కాకుండా ...విధ్వంస శక్తుల ద్వారా అధికారం లోకి వచ్చిందని మండిపడ్డారు. ఇప్పటికి కూడా తనకు బెదిరింపు సందేశాలు వస్తున్నాయన్నారు. నిరసనకారులు తన నివాసాన్ని ధ్వంసం చేయడంతో ప్రస్తుతం గుండు ప్రాంతం లోని అద్దె ఇంటిలో నివాసం ఉంటున్నట్టు తెలిపారు. నేపాలీ కాంగ్రెస్ అధ్యక్షుడు షేర్ బహదూర్ దేవుబా, అర్జు రాణా దేవుబా,రమేశ్ లేఖక్ సహా ఇతర నాయకుల పాస్‌పోర్టులను నిలిపివేయాలని తన నేతృత్వం లోని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్టు వస్తున్న వార్తలన్నీ అవాస్తవాలని స్పష్టం చేశారు.

# ట్రంప్ సంచలన నిర్ణయం..

**-మొదటిపేజీ తరువాయి :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. తాజాగా ఆయన దృష్టి సినిమాలపై పడింది. అమెరికా వెలుపల నిర్మించే చిత్రాలపై 100 శాతం సుంకం విధిస్తామని పేర్కొన్నారు. చిన్న పిల్లల నుంచి క్యాండీని లాక్కున్నట్లు ఇతర దేశాలు తమ సినిమా నిర్మాణ వ్యాపారాన్ని లాక్కున్నాయని అన్నారు. ఈ మేరకు ఆయన సోషల్‌మీడియా అకౌంట్ ట్రూత్‌లో పోస్ట్ చేశారు. "అమెరికా వెలుపల నిర్మించే అన్ని సినిమాలపై 100 శాతం సుంకం విధించబోతున్నాం. మా సినిమా నిర్మాణ వ్యాపారాన్ని ఇతర దేశాలు దొంగిలించాయి. పిల్లాడి నుంచి క్యాండీని దొంగిలించినట్లు మా వద్ద నుంచి ఇతర దేశాలు లాక్కున్నాయి. ముఖ్యంగా కాలిఫోర్నియాకు ఉన్న అసమర్థ, బలహీన గవర్నర్ వల్ల ఈ పరిస్థితి ఏర్పడింది. దీర్ఘకాలికంగా ఉన్న ఈ సమస్యను 100 శాతం సుంకం విధించడం ద్వారా పరిష్కరించి అమెరికాను మరోసారి అగ్రస్థానంలో నిలుపుతాను" అని ట్రూత్‌లో ట్రంప్ పేర్కొన్నారు. అయితే ఈ సుంకాలు ఎప్పటి నుంచి అమలులోకి వస్తాయనే విషయాన్ని వెల్లడించలేదు.

## పండుగ సందడి... ప్రయాణికులతో బస్టాండ్లు కిటకిట

**-మొదటిపేజీ తరువాయి :** కొద్దిరోజులుగా నగర వ్యాప్తంగా భారీ వర్షాలు పడటంతో ప్రజలు ఇళ్లలో నుంచి బయటకు రాని పరిస్థితి. అయితే నిన్నటి నుంచి వరుణుడు కాస్త కనుకరించాడు. దీంతో పండుగకు మూడు రోజులే ఉండటంతో నగర ప్రజలు సొంతూళ్ల బాట పట్టారు. నగరంలోని ప్రతీ బస్టాండ్‌లో ప్రయాణికుల సందడి నెలకొంది.మరోవైపు దసరా కోసం టీజీఎస్ఆర్టీసీ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. దాదాపు ఏడువేలకు పైగా బస్సులను నడిపిస్తోంది ఆర్టీసీ. అలాగే స్పెషల్ బస్సుల్లో 50శాతం అదనపు చార్జీలు వసూలు చేస్తున్నారు. అటు ఎంజీబీఎస్, జేబీఎస్, సీబీఎస్ బస్టాండ్లతో పాటు ఉప్పల్, దిల్‌సుఖ్‌నగర్, ఉప్పల్ బస్టాండ్లలో ప్రయాణికుల రద్దీ కొనసాగుతోంది. గత ఏడాది కంటే ఈసారి ఆర్టీసీ 600 అదనపు స్పెషల్ బస్సులు ఏర్పాటు చేసింది. హైదరాబాద్, సికింద్రాబాద్ నుంచి ఏపీ, కర్ణాటక మహారాష్ట్రలకు టీజీఎస్ ఆర్టీసీ స్పెషల్ బస్సులను నడిపించనుంది.

## తెలంగాణ బతుకమ్మకు రెండు గిన్నిస్ రికార్డులు..

**-మొదటిపేజీ తరువాయి :** ఈ నేపథ్యంలో మహా బతుకమ్మ కార్యక్రమం ఏకంగా రెండు గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డులను సొంతం చేసుకుంది. అతిపెద్ద జానపద నృత్యంగా తెలంగాణ బతుకమ్మ ఒక గిన్నిస్ రికార్డు సాధించింది. మరో రికార్డుఈ మేరకు తెలంగాణ బతుకమ్మ వేడుకకు 2 గిన్నిస్ రికార్డులు దక్కాయి. గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లోకి బతుకమ్మ వేడుక నమోదైంది. పది వేల మంది మహిళలు బతుకమ్మ చుట్టూ తిరుగుతూ.. పాటలు పాడుతుండగా గిన్నిస్ బుక్ ప్రతినిధులు వివరాలను నమోదు చేసుకుని ఫలితాన్ని ప్రకటించారు. ఒకేసారి పది వేల మందితో బతుకమ్మ ఆడించి గిన్నిస్ రికార్డుల్లో స్థానం దక్కించుకోవడమే లక్ష్యంగా మహా బతుకమ్మ కార్యక్రమం కార్యక్రమాన్ని అధికారులు చేపట్టారు. ఈ మేరకు అధికారుల అంచనాలను మించి మహా బత్తుకమ్మ రెండు గిన్నిస్ రికార్డులను సొంతం చేసుకుంది.

# అన్ని వైపులా లోపం ఉంది.. కరూర్ తొక్కిసలాటపై చిదంబరం

**-మొదటిపేజీ తరువాయి :**అన్ని సూచనలను పరిగణనలోకి తీసుకుని భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా అన్ని రాజకీయ పార్టీలకు వర్తించే నిర్ణయాలను ప్రభుత్వం తీసుకుంటుందని గట్టిగా చెప్పగలను' అని చిదంబరం అన్నారు. కరూర్ తొక్కసలాట మృతుల్లో 18 మంది మహిళలు, 13 మంది పురుషులు, ఐదుగురు యువతులు, ఐదుగురు యువకులు ఉన్నారు. మృతుల్లో కరూర్ జిల్లాకు చెందిన వారితో పాటు ఈరోడ్, తిరుపూరు, దిండిగల్ జిల్లాల నుంచి ఇద్దరేసి చొప్పున, సేలం జిల్లాకు చెందిన ఒకరు ఉన్నారు. మృతుల కుటుంబాలకు టీవీకే చీఫ్ విజయ్ రూ.20 లక్షలు చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. క్షతగాత్రులకు రూ.2 లక్షలు ఇస్తామన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున పీఎం జాతీయ సహాయనిధి నుంచి సాయం ప్రకటించారు. క్షతగాత్రులకు రూ.50,000 ఇవ్వనున్నారు. తమిళనాడు ప్రభుత్వం సైతం మృతుల కుటుంబాలకు రూ.10 లక్షలు చొప్పున, క్షతగాత్రులకు రూ.లక్ష చొప్పున పరిహారం ప్రకటించింది.

## ఢిల్లీ బీజేపీ కొత్త కార్యాలయాన్ని ప్రారంభించిన మోదీ

**-మొదటిపేజీ తరువాయి:** ప్రస్తుతం పండిట్ పంత్ మార్గ్ నుంచి పని చేస్తున్న ఢిల్లీ బేజీపీ కార్యాలయం ఇక నుంచి దీన్ దయాల్ ఉపాధ్యాయ్ మార్గ్ నుంచి పనిచేయనుంది. ఇప్పటి వరకూ అద్దెకుండటం, తాత్కాలిక కార్యాలయాల్లో పని చేసిన బీజేపీ కార్యాలయానికి ఇప్పుడు సొంత కార్యాలయం రావడం, అదికూడా నవరాత్రి రోజుల్లో ప్రారంభం కావడం పార్టీ శ్రేణుల్లో సంబరాలు నింపింది. బీజేపీ కొత్త కార్యాలయాన్ని 825 చదరుపు మీటర్ల ప్లాట్‌లో 5 అంతస్తులతో నిర్మించారు. వాహనాల పార్కింగ్ కోసం రెండు బేసమెంట్ లెవెల్స్ ఉన్నాయి. ఎకో-ఫ్రెండీ, అధునాతన సౌకర్యాలతో కార్యాలయాన్ని డిజైన్ చేశారు. గ్రౌండ్ ఫ్లోర్‌లో కాన్ఫరెన్స్ రూమ్, రెసెప్షన్ ఏరియా, కాంటిన్, 300 సీట్ల సామర్థ్యం కలిగిన ఆడిటోరియం ఏర్పాటు చేసారు. రెండో అంతస్తులో పార్టీ సెల్స్, సిబ్బందికి వసతి కల్పించారు. మూడో ఫ్లోర్ పార్టీ ఉపాధ్యక్షులు, జనరల్ సెక్రటరీలు, సెక్రటరీలకు కేటాయించారు. టాప్ ఫ్లోర్‌ను ఢిల్లీ బీజేపీ అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి (ఆర్గనైజేషన్)కు రిజర్వ్ చేశారు. ఢిల్లీ ఎంపీలు, రాష్ట్ర స్థాయి ఇన్‌చార్జి నేతలకు రూములు కేటాయించారు. రూ.2.23 కోట్ల వ్యయంతో కొత్త కార్యాలయ నిర్మాణం జరిగింది.

# ఘోర రోడ్డుప్రమాదం.. ముగ్గురు మృతి

**-మొదటిపేజీ తరువాయి:** అయితే బాధితుడి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు. ఇక మృతదేహాలను సైతం స్వాధీనం చేసుకుని.. పోస్ట్‌మార్టం నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దీంతో వీరంతా దేవరకొండ మండలం ముదిగొండ అవాసం మటిక తండా వాసులుగా పోలీసులు గుర్తించారు. మృతులు.. రాత్లావత్ భాస్కర్ (29), రాత్లావత్ వినోద్ (29), సఫవత్ రవి (29)గా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు.

# గ్రామ గ్రామాన సద్దుల బతుకమ్మ



(తెలంగాణ పత్రిక ప్రతినిధి) మండలంలోని ప్రతి గ్రామంలో సోమవారం సద్దుల బతుకమ్మ పండుగ ను ఘనంగా జరుపుకున్నారు. అడవి నుండి రకరకాల పువ్వులను సేకరించి బతుకమ్మలు తయారు చేశారు. అనంతరం గ్రామాలలోని ఆలయాల వద్ద కూడల వద్ద బతుకమ్మలు ఒక దగ్గర ఏర్పాటు చేసి బతుకమ్మ పాటలతో బతుకమ్మ ఆటలు ఆడారు. మరికొందరు బతకమ్మల వద్ద డీజీలు ఏర్పాటు చేసి బతుకమ్మ ఆడారు. అనంతరం గ్రామ చివరలోని చెరువులలో కాలువలలో బతుకమ్మలను వేశారు అనంతరం భోజనం చేశారు.

# ఒడ్డే ఓబన్న జీవితం భావితరాలకు స్ఫూర్తి

**-పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి,**
**ఎమ్మెల్సీ డా. చిన్న మైల్ అంజిరెడ్డి**

**పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 29 తెలంగాణ పత్రిక**

స్వాతంత్ర సమరయోధుడు ఒడ్డే ఓబన్న జీవితం భావి తరాలకు స్ఫూర్తిదాయకమని పటాన్చెరువు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. రామచంద్రపురం డివిజన్ పరిధిలోని శ్రీనివాస నగర్ కాలనీలో వడ్డెర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఒడ్డే ఓబన్న విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సిపాయిల తిరుగుబాటు కంటే ముందే ఉయ్యాలవాడ నరసింహారెడ్డి తో కలిసి బ్రిటీష్ సేనలపై వీరోచితంగా పోరాడిన మహనీయుడు ఒడ్డే ఓబన్న అని కొనియాడారు. ఆయన త్యాగాలను స్మరించుకోవడం, భావితరాలకు పరిచయం చేయడం



సమాజానికి ఎంతో అవసరమన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ డా. చిన్న మైల్ అంజిరెడ్డి మాట్లాడుతూ.. ఒడ్డే ఓబన్నను యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. సమాజ హితం కోసం ఆయన చేసిన పోరాటం మరువలేనిదని, ఆయన స్ఫూర్తి ఆధారంగా వడ్డెర కులస్తుల సామాజిక-ఆర్థిక స్థితిగతులను మెరుగుపర్చే దిశగా అడుగులు వేయాలని అన్నారు.



గొప్పవారిని స్మరించుకోవడం ద్వారానే నిజమైన గౌరవం చాటవచ్చని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తోందని కూడా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు లింగయ్య, సైదులు, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 29 :**

అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేద ప్రజలు సిఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోవాలని కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కోరారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధి షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నియోజకవర్గంలో ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన వేముల సత్యనారాయణ, కుర్ర మనిశేఖర్ గౌడ్, మాధగుంట లక్ష్మి లు మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సిఎం సహాయానిధి కింద దరఖాస్తు చేసుకున్నారు. వారికి సోమవారం తన నివాసం వద్ద లక్ష రూపాయల సిఎంఆర్ఆఫ్ చెక్కులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ సిఎంఆర్ఆఫ్ నిరుపేదలకు అండగా మారిందన్నారు.

ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రత్యేక కృషితో నియోజకవర్గంలో ప్రజాపాలన ద్వారా బడుగు,బలహీన వర్గాలకు అండగా నిలుస్తున్నారని కొనియాడారు.



ప్రజాపాలనలో పేద,మధ్యతరగతి ప్రజలకు ముఖ్యమంత్రి, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజానర్సింహా కార్పొరేట్ రంగంలో వైద్యం అందించడంతో పాటు వైద్యానికి అయిన ఖర్చులు సిఎంఆర్ఆఫ్ ద్వారా పేదలకు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో లబ్దిదారులు, బైరి శివకుమార్ గౌడ్, కూన రాఘవేంద్ర గౌడ్, కృష్ణ యాదవ్, జిమ్ వేణు, మహేందర్ రెడ్డి, మక్బూల్ బాయ్, మణికంఠ, నియోజకవర్గం ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# రెండో దశ మెట్రో ను రద్దు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

**-నిరసన చేస్తున్న శేరిలింగంపల్లి బీఆర్ఎస్ నేత మారబోయిన రవి యాదవ్, 106 డివిజన్ బీఆర్ఎస్ నాయకులను అరెస్ట్ చేసిన పోలీసులు..**

**రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, సెప్టెంబర్ 29,(తెలంగాణ పత్రిక)**

బీఆర్ఎస్ ప్రభుత్వం లో ప్రజల సౌకర్యార్థం హైదరాబాద్ ని విశ్వనగరం గా తీర్చిదిద్దేపనిలో రెండో దశ మెట్రో శంకుస్థాపన చేయటం జరిగింది,కాంగ్రెస్ ప్రభుత్వం మెట్రో ని నడిపే స్తోమత లేక అవగాహన రాహిత్యం తో మెట్రో ని రద్దు చేయటమే కాకుండా,శిలపాలకాన్ని కూడా



ధ్వంసం చేశారు, ఈ ప్రభుత్వం చేస్తున్న అకృత్యాలకు అవగాహనరాహిత్య చెర్యలకు విరుద్ధంగ బీఆర్ఎస్ శ్రేణులు కార్తీక్ రెడ్డి, అధ్వర్యంలో శిలాపాలకం ఏర్పాటు చేసిన స్థలం లో నిరసన కార్యక్రమం చేపట్టింది.కార్తీక్ రెడ్డి,నిరసన స్థలానికి



చేరుకోకముందు బీఆర్ఎస్ శేరిలింగంపల్లి 106 డివిజన్ నాయకులని మారబోయిన రవి యాదవ్,ని అరెస్ట్ చేయటం జరిగింది, ప్రజలకి మంచి జరిగే పని కోసం ప్రభుత్వం తో పోరాడి ఎన్ని అరెస్టులకి అయినా వెనకాడనని రవి యాదవ్ అన్నారు..

# స్థానిక ఎన్నికలె గ్రామాభివృద్ధికి ద్వేయంగా మారుతాయి

**-రాష్ట్ర కౌన్సిల్ ఫర్ సిటిజెన్ రైట్స్ కార్యదర్శి తాలూకా మల్లేష్**

**గొల్లపల్లి సెప్టెంబర్ 29 తెలంగాణ పత్రిక**

యువతరమే మార్పు తేవగల శక్తి గ్రామ అభివృద్ధిలో కీలకపాత్ర పోషించాల్సిన బాధ్యత ఇప్పుడు యువతపై ఉన్నది స్థానిక ఎన్నికలే గ్రామాభివృద్ధికి ద్వేయంగా మారుతాయి ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకుని గ్రామంలో అభివృద్ధి చేసే నాయకున్ని ఎన్నుకోవాలని కౌన్సిల్ ఫర్ సిటిజెన్ రైట్స్ (పౌర మరియు మానవ హక్కుల సంస్థ రాష్ట్ర కార్యదర్శి తాలూకా మల్లేష్ అన్నారు.ఆయన మాట్లాడుతూ స్థానిక పాలనలో అభివృద్ధి లో ప్రజలు అసంతృప్తి చెందుతున్నారు నాయకులు ఒకసారి



గెలిస్తే ప్రజల దగ్గరకు తిరిగి వెళ్ళరని ఆలోచన మారాలని ఆలోచన మారే విధంగా నూతనంగా ఎన్నుకోబడిన రాజకీయ నాయకుడు గ్రామ అభివృద్ధికి తోడ్పడి ఆ ఆలోచన రాకుండా చేయాలని అలాగే ఊరికి మార్పు కావాలంటే ఒక మంచి నాయకుడిని ఎన్నుకోవాలి. ఊరిలో మార్పు రావాలంటే మొదటగా మనం మారాలి గ్రామ సమస్యలపై అవగాహన ఉన్న వారిని, అలాగే విజన్, టెక్నాలజీ, వినియోగం ఇవన్నీ గ్రామ అభివృద్ధికి పనికొచ్చే అంశాలు నిజమైన సేవ భావనతో ముందుకు వచ్చినవారు గ్రామాన్ని సక్రమ దిశలో నడిపించగలరు గ్రామ సమస్యలు ఎత్తిచూపటమే కాదు వాటి పరిష్కారం చూపే దిశగా పనిచేయగల వ్యక్తిని ఎన్నుకోవాలి అలాగే ఓటర్లు కూడా డబ్బుకు మధ్యనికి లొంగకుండా కేవలం గ్రామ అభివృద్ధి మాత్రమే కోరుకోవాలని రాష్ట్ర కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ రాష్ట్ర కర్యదర్శి తాలూకా మల్లేష్ అన్నారు.

# చెరువు కట్ట, మత్తడిని పరిశీలించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి

**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 29**

జగిత్యాల ఉప్పరిపేట్ కండ్లపల్లి చెరువు కట్ట కుంగడంతో చెరువు కట్టను, చెరువు మత్తడిని పరిశీలించారు మాజీ మంత్రి. చెరువు పరిశీలించిన జీవన్ రెడ్డి అధికారులతో మాట్లాడి చెరువు కట్ట కింద బుంగ పడినట్టు అనుమానంగా ఉంది అని కట్ట తెగితే కింది గ్రామాలు వరద తీవ్రతకు నీట మునుగుతాయి అని



అన్నారు.అధికారులు వెంటనే చెరువు కట్ట ప్రాంగణానికి చేరుకొని మాజీ మంత్రితో కుంగిన కట్టను, మత్తడిని పరిశీలించారు.జీవన్ రెడ్డి అధికారులతో మాట్లాడుతూ వెంటనే చెరువు 4 తూములు తెరవాలని సూచించారు.తూములు తెరవకపోతే నీటి ప్రవాహాన్ని ఆపడం సాధ్యం కాదు అన్నారు. ఉన్నతాధికారులతో ఫోన్ లో మాట్లాడి సమస్యను వివరించారు. వెంట కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,రైతులు,ప్రాంత ప్రజలు ఉన్నారు.

# మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే జిఎంఆర్



**పటాన్చెరు**

శ్రీ దేవి శరన్నవరాత్రి దసరా మహోత్సవాలు పురస్కరించుకొని సోమవారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని శ్రీ మహంకాళి అమ్మవారి దేవాలయాన్ని దర్శించుకుని..ప్రత్యేక పూజలు నిర్వహించిన పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి. అమ్మవారి కరుణాకటాక్షాలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యే జిఎంఆర్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మాజీ కార్పొరేటర్ సపాన దేవ్, పటాన్చెరు సిఐ వినాయక్ రెడ్డి, ట్రాఫిక్ సిఐ లాలూ నాయక్, రామచంద్రారెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# జులైవాడ 50వ డివిజన్ హన్మకొండ దుర్గామాతను దర్శించుకున్నా నాయిని నీలిమ రెడ్డి



**తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 29**

దేవి శరన్నవరాత్రి ఉత్సావాల్లో భాగంగ హన్మకొండలోని డివిజన్లో ఎర్పాటు చేసిన దుర్గా మాతను దర్శించుకున్న నాయిని నీలిమా రెడ్డి
అనంతరం మాట్లాడుతు బతుకమ్మ సంబరాల్లో అందరితో కలిసి పాలుపంచుకోవడం అనందంగ ఉందని మన సంస్కృతి సామప్రదాయలను ఇలాగె కాపడుకోవాలని పెద్దలతో పాటు పిల్లలను కూడ అదే విధంగ ప్రోత్సాహించాలని తద్వార పండుగలపై అవగహాన కలుగుతుందని అన్నారు అమ్మవారికి తొమ్మిది రోజులు నిష్టతో భక్తి శ్రద్దలతో పూజలు చేశారు మహిళలందరూ కలిసి సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ సైయ్యద్ అఫ్సర్ పాషా మరియు నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

# "మై కార్స్" ఎన్. ఎస్. ఎంటర్ ప్రైజెస్ ప్రారంభం



**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 29:**

నిజాంపేట్ కార్పొరేషన్ పరిధి ప్రగతీ నగర్ కాకతీయ హిల్స్ చౌరస్తా లో సాయి కుమార్ కొణతం, నవీన్ గుంటుపల్లి ల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన మై కార్జ్ కార్ డిటైలింగ్ స్టోర్ ను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెరుగుతున్న వాహనాలకు అనుగుణంగా వాహనదారులకు విశేషమైన సేవలను అందిస్తూ మై కార్జ్ మంచి ఆదరణ, పేరును సంపాదించాలన్నారు.ఈ కార్యక్రమంలో నిజాంపేట్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు అజయ్ చౌదరి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ సాంబశివ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు స్టాలిన్ రెడ్డి, జశ్వంత్, బిక్షపతి, చంద్రయ్య, రాం నర్సయ్య, కురుమూర్తి, ఆంజనేయులు, నర్సింగ్ రావు, స్వామి, మహిళా నాయకురాలు లలితా రెడ్డి, కృష్ణ మంజరి తదితరులు పాల్గొన్నారు.

# హనుమకొండ జిల్లా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి చర్చ్ 30 వర్షికోత్సవం

**తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 29**

53వ డివిజన్ లష్కర్ బజార్ నందు గల చర్చ్ 30వ వార్షికోత్సవ మహోత్సవాన్ని ఘనంగ నిర్వహించిన సందర్బంగ నాయిని రాజేందర్ రెడ్డి అతిదిగా అనంతరం చర్చ్ నిర్వహులకు సంఘ పెద్దలను అభినందించి శుభాకంక్షలు తెలిపారు. ఈ



కార్యక్రమంలో కుమార్తె అల్లుడు గోదా విష్ణు వర్దన్ రెడ్డి మాజి పార్లమెంటు సభ్యులు పసునూరు దయకర్ మరియు స్థానిక కాంగ్రేస్ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను కలిసిన నూతనంగా గ్రూప్ 1 ఉద్యోగి

పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ 29 ( తెలంగాణ పత్రిక )



సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షను ఇటీవల నియమితులైన గ్రూప్ 1 ఉద్యోగి బనావత్ వనజ మర్యాదపూర్వకంగా కలిశారు. సెప్టెంబర్ 25న విడుదలైన గ్రూప్ 1ఫలితాలలో మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన బి. వనజకు 504.5 మార్కులు, 38వ ర్యాంక్ రావడంతో డిప్యూటీ కలెక్టర్ గా ఎంపిక చేయబడి పెద్దపల్లి జిల్లాకు శిక్షణ కోసం కేటాయించడం జరిగింది. సెప్టెంబర్ 27న ముఖ్యమంత్రి చేతుల మీదుగా అపాయింట్మెంట్ ఆర్డర్స్ తీసుకున్న తర్వాత సోమవారం కలెక్టరేట్ లోని ఛాంబర్ లో కలెక్టర్ మర్యాదపూర్వకంగా కలిసి ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ గా విధులలో చేరారు.

## రాబోయే సోయాబీన్, పత్తి పంట సీజన్‌లో రైతులకు సంపూర్ణ సహకారం అందించేందుకు

-బోథ్ ఎఎంసి చైర్మన్ బొడ్డు గంగారెడ్డి ,
-నేరడిగొండ ఎస్ఐ ఇమ్రాన్ ఖాన్




తెలంగాణ పత్రిక-బోథ్ ప్రతినిధి -సెప్టెంబర్ 29 :-

బోథ్ నియోజకవర్గం నేరదిగొండలోని స్థానిక పోలీస్ స్టేషన్ రోజు ఎస్ఐ ఇమ్రాన్ ఖాన్ ను ప్రత్యేకంగా కలుసుకొని. ఈ సందర్భంగా బోథ్ ఎఎంసి చైర్మన్ బొడ్డు గంగారెడ్డి మాట్లాడుతూ..... రైతుల పంటల రక్షణ, గ్రామాల్లో శాంతి భద్రతా చర్యలపై విస్తృతంగా చర్చించారు. పంటలపై మోసాలు, అక్రమ లావాదేవీలు జరగకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలో కూడా ఈ సమావేశంలో సమీక్షించారు ఈ కార్యక్రమంలో ఆత్మ డైరెక్టర్ గడ్డల నారాయణ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సంస్కారభారతి ఆధ్వర్యంలో బతుకమ్మవేడుకలు




జగిత్యాల,తెలంగాణ పత్రిక ప్రతినిధి:

సంస్కారభారతి జగిత్యాల జిల్లాపక్షాన సాహితికళారంగ జిల్లా కన్వీనర్ అయిత అనిత ఆధ్వర్యంలో స్థానిక LG గార్డెన్ లో బతుకమ్మ ఉత్సవం నిర్వహించారు మహిళలందరూ చప్పట్లతో బతుకమ్మ ఆడి మన సంప్రదాయాన్ని చాటారు. ఈ కార్యక్రమానికి అయిత అనిత వక్తగా వ్యవహరించారు.వారు మాట్లాడుతూ మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడుతూ కళాకారులను ప్రోత్సహించడమే సంస్కారభారతి ఉద్దేశం అన్నారు.మన పండుగల ప్రాముఖ్యతలను భావితరాలకు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమం లో ప్రధానకార్యదర్శి ఎ.భీమయ్య,ఉపాధ్యక్షురాలు ఎ న్.సుచరిత,సంయుక్త కార్యదర్శి వి చంద్రశేఖర్ కొక్కుల రమేష్,శైలజ, మహిళలు పాల్గొన్నారు.

## బతుకమ్మ ఘాట్న సందర్శించిన అధికారులు నాయకులు



కామారెడ్డి ,సెప్టెంబర్ 29,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

బతుకమ్మ పండుగ సందర్భంగా కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రం లోని కుడి చెరువు వద్ద బతుకమ్మ ఘాటును అధికారులు సందర్శించారు స్థలాన్ని పరిశీలించ డం జరిగింది ఇందులో భాగంగా ఎంపీడీఓ ,పంచాయితీ కార్యదర్శి ఏ యస్ ఐ మాజీ జెడ్పిటిసి అనంతరెడ్డి అధ్యక్షులు గ్రామ పెద్దలు శ్రీనివాస్ ,స్వామి ,నర్సింహారెడ్డి, షెఫీ, మధు తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ సీటు సాధించిన విద్యార్థులకు సన్మానం

-ఆర్థికసాయం అందించిన తొర్రూరు AMC చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి

పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక) :





తొర్రూరు మండలం చర్లపాలెం గ్రామానికి చెందిన అతియా తరన్నుమ్ నెట్ - యూజీ 2025లో 509 మార్కులు సాధించి వరంగల్ కాకతీయ మెడికల్ కళాశాలలో ప్రభుత్వ ఎంబిబిఎస్ సీటు సాధించింది.అలాగే ధర్మారపు లోకేష్ మంచిర్యాల గవర్నమెంట్ మెడికల్ కాలేజ్‌లో ఎంబిబిఎస్ ప్రభుత్వ సీటు దక్కించుకున్నాడు. ఈ విషయం తెలుసుకున్న వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి వీరిని కలసి శాలువ కప్పి సన్మానించారు. అనంతరం అనుమాండ్ల మాధవరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎంబిబిఎస్ సీటు సాధించడం అంత తేలికకాదు. ఎన్నో కష్టాలు ఎదుర్కొని తల్లిదండ్రుల కలను నెరవేర్చిన ఈ విద్యార్థులు ఇతరులకు ఆదర్శంగా నిలుస్తారు. వీరి విజయాన్ని చూసి మరెందరో విద్యార్థులు ఉన్నత చదువులు కొనసాగించి మన ఊరికి మంచి పేరు తీసుకొస్తారని ఆశిస్తున్నాను. ఏ పేద విద్యార్థి ఉన్నత విద్య కొనసాగించేందుకు అవకాశం వచ్చినా, మాధవరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ముందుండి సహాయం చేస్తుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మండల నాయకులు, వివిధ కుల సంఘాల అధ్యక్షులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# గర్రెపల్లి చెరువును ఆహ్లాదమైన పర్యాటక కేంద్రంగా మార్చేందుకు కృషి

-శివుడి విగ్రహం మరియు బతుకమ్మ ఘాటు ప్రారంభం..
-పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ 29 ( తెలంగాణ పత్రిక )





సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రామంలోని చెరువు వద్ద ఏర్పాటు చేసిన పరమశివుని విగ్రహాన్ని స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ప్రతిష్ఠాపన చేసి అనంతరం బతుకమ్మ ఘాటును గ్రామ ప్రజలతో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ.దాదాపు 16 లక్షల రూపాయలతో గర్రెపల్లి చెరువు వద్ద నిర్మించిన విగ్రహాలు ఆహ్లాదాన్ని అందించే విధంగా ఉన్నాయన్నారు. గ్రామంలో చక్కటి వాతావరణాన్ని నెలకొల్పి ప్రజలు సాయంకాలం వేళలో ఆనందంగా గడిపేందుకు గ్రామంలో ఉన్న ప్రకృతిని అందంగా మలిచి ప్రజలకు చేరువలోకి తీసుకువచ్చేందుకు కృషి చేసిన వారిని అభినందించారు. కన్నా రమేష్ గౌడ్ గ్రామంలో చెరువులో శివుడి విగ్రహాన్ని అలాగే బతుకమ్మ ఘాటును ఏర్పాటు చేసేందుకు దాతల సహకారంతో ముందుకు వచ్చి అకుంఠిత దీక్షతో విగ్రహాలను పూర్తి చేయడం గర్వించదగ్గ విషయమన్నారు. గర్రెపల్లి లో అతిపెద్ద చెరువు ఉండడం దీని ద్వారా కింది గ్రామాలకు ప్రాణదారగా ఈ నీరు ఉపయోగపడుతుందని రైతుల పొలాలకు ఈ నీరును వినియోగించి పంటలు పండిస్తున్నారన్నారు. పైనుండి వచ్చిన నీరు చెరువులో చేరి నిండుకుండలా ఎప్పుడు కళకళలాడుతుందని అన్నారు. ఇక్కడి ప్రజలకే కాకుండా మండల ప్రజలకు ఈ ప్రాంతం చక్కటి టూరిజంలా ఉపయోగపడుతుందని అన్నారు. రానున్న రోజులలో మరింత అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. విగ్రహాల నిర్మాణానికి సహకరించిన ఊరు పెద్దలు దాతలను ఎమ్మెల్యే సన్మానించారు. సమిండ్ల కిషన్ రావు దంపతులు, అమీర్ శెట్టి రాధాకృష్ణ దంపతుల తో పాటు రెండు లక్షల 50 వేల రూపాయలు విగ్రహాల నిర్మాణానికి అందించిన జూపల్లి తిరుమల రావు లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

# ప్రజలంతా సమరసతతో ముందుకు సాగాలి

-కరీంనగర్ జిల్లా పర్యావరణ ప్రముఖ్ బత్తిని ఆంజనేయులు

ఇల్లంతకుంట, సెప్టెంబర్ 29 (తెలంగాణ పత్రిక):



ఇల్లంతకుంట మండలంలోని పెద్దలింగాపూర్ గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో విజయదశమి ఉత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరైన కరీంనగర్ జిల్లా పర్యావరణ ప్రముఖ్ బత్తిని ఆంజనేయులు ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "1925లో విజయదశమి రోజున ఆవిర్భవించిన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ 2025 నాటికి శతజయంతి పూర్తి చేసుకుంది. ఈ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా ప్రతి గ్రామంలో శాఖలు ఏర్పాటు చేసి, జనజాగరణ కార్యక్రమాలు, హిందూ సమ్మేళనాలు, యువకుల సమ్మేళనాలు, ప్రతిష్ట వ్యక్తుల సమావేశాలు విజయవంతంగా నిర్వహించాలి" అని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. 100 సంవత్సరాల ప్రయాణంలో ఆర్ఎస్ఎస్ అనేక విజయాలను సాధించిందని పేర్కొన్నారు. అయోధ్యలో రామమందిర నిర్మాణం, ఆర్టికల్ 370 రద్దు, తిరుమల ఏడుకొండలు, రామసేతు కాపాడటం వంటి విషయాలు చారిత్రాత్మక విజయాలని అన్నారు. వరదలు, తుఫాన్లు, భూకంపాల సమయంలో సేవా కార్యక్రమాలు నిర్వహించడం, అలాగే యుద్ధకాలంలో సైనికులకు సహకరించడం వంటి సేవా భావనతో ఆర్ఎస్ఎస్ నిలిచిందని తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద స్వచ్ఛంద సంస్థగా ఆర్ఎస్ఎస్ గుర్తింపు పొందిందని అన్నారు. పంచ పరివర్తనలో భాగంగా కుల, మత, వర్గ భేదాలు లేకుండా సమాజంలో సమరసత పెంపొందించుకోవాలని, పౌర విధులు నిర్వర్తించాలని, స్వదేశీ వస్తువులను వినియోగించాలని, పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని, కుటుంబ విలువలను కాపాడుకోవాలని ఆంజనేయులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గుడిసెల జితేందర్ గౌడ్, ఖండ కార్యవాహ్ తాటిపల్లి మహేష్, శారీరక్ ప్రముఖ్ కంకటి శ్రీకాంత్, ఉపమండల ప్రముఖ్ గురజాల రాజిరెడ్డి, పయ్యావుల ఎల్లయ్య, కోల సంతోష్, అమ్ముల అశోక్, ముత్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు. వివిధ గ్రామాల స్వయంసేవకులు, ప్రజలు, పార్టీ నాయకులు ఈ వేడుకలో పాల్గొన్నారు.

# హత్య కేసు ఛేదించి నిందితులను అరెస్ట్ చేసిన సారంగాపూర్ పోలీసులు

-అభినందించిన ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్.

సారంగాపూర్ మండలం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 29




సారంగాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రేచపల్లి గ్రామంలో జరిగిన హత్య కేసుకు సంబంధించి నిందితులను పట్టుకోవడానికి జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు డీఎస్పీ రఘు చందర్ ఆధ్వర్యంలో,జగిత్యాల రూరల్ సిఐ డి.సుధాకర్ స్పెషల్ టీం ను ఏర్పాటు చేసి,వెతికే క్రమంలో నిందితులను పట్టుకొని సోమవారం రిమాండ్ కు తరలించడం జరిగింది వివరాలు ఇలా ఉన్నాయి. సారంగాపూర్ మండలం రేచపల్లి గ్రామంనకు చెందిన ఫిర్యాదుదారుడు ఎదురుగట్ల రాజం సెప్టెంబర్ 27 న సాయంత్రం రేచపల్లి గ్రామంలోని తన పశు వుల కొట్టం దగ్గరకు వెళ్ళగా ఫిర్యాదుదారుడి కొడుకు అయిన మృతుడు ఎదురుగట్ల సతీష్ తన ఇంటిలో పడుకొని ఉండగా, నిందితులు గత 20 రోజుల క్రితం మృతుడు ఇన్స్టాగ్రామ్ లో నిందితుల యొక్క కుటుంబ సభ్యురాలు అయిన ఎదురుగట్ల విజయ మృతుడు కలిసి దిగిన ఒక ఫోటోను పోస్ట్ చేసి, తాను నా లవర్ అని, వేరే ఎవ్వరు కూడా తనను పెళ్లి చేస్కోవద్దు అంటూ కామెంట్ వ్రాసి పోస్ట్ చేశాడు అట్టి విషయం మనసులో పెట్టుకొని ఎలాగైనా మృతుడు సతీష్ ను చంపాలనే ఉద్దేశ్యం తో తన ఇంటి లోపలికి వెళ్ళి బయటకు గుంజుకొని వచ్చి మృతుడి మీద కారం పొడి చల్లి, కర్రలతో విచక్షణారహితంగా తల మీద కొట్టగా మృతుడు తీవ్ర రక్త గాయాలతో అక్కడికక్కడే చనిపోయాడు.నేరం చేసిన ఆనంతరం అక్కడి నుండి పారిపోయారు. ఈ విషయం లో మృతుడి తండ్రి ఇచ్చిన పిర్యాదు మేరకు సారంగాపూర్ పోలీస్ స్టేషన్లో సెక్షన్ 333,103(1) నమోదు చేయడం జరిగింది. 2025 సెప్టెంబర్ 29తేదీ రోజున సమయం ఉదయం 10 గంటలకు రేచపల్లి గ్రామ టి-జంకన్ వద్ద వెహికల్ చెకింగ్ చేస్తున్న క్రమములో నిందితులను పట్టుకున్నారు. నిందితుల వివరాలు ఎ 1 నాథరి వినంజి ,ఎ2 నాథరి శాంత ,ఎ3 నాతరి జల. నిందితుల వద్ద నుండి రక్తం మరకలు గల దుస్తులు,కర్రలు, మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ కేసును త్వరిత గతిన చేదించి నిందితులను అరెస్ట్ చేయడంలో కృషి చేసిన జగిత్యాల రూరల్ సిఐ డి.సుధాకర్, సారంగాపూర్ ఎస్సై గీతను, స్పెషల్ టీమ్ ను ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు.

# పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య

**-అక్టోబర్ 12 నుండి 14 వరకు పల్స్ పోలియో**

సంగారెడ్డి సెప్టెంబర్ 29 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి

అక్టోబర్ 12 నుండి 14 వరకు నిర్వహించే పల్స్ పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు ు- జిల్లాలో 1,88,895 మంది 0-5 సంవత్సరాలలోపు పిల్లలు ఉన్నట్లు వీరందరికి పల్స్ పోలియో చుక్కల మందు వేయాల్సి ఉందని ,వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సర్వే ద్వారా అంచనా వేసినట్లు కలెక్టర్ తెలిపారు.పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేయడానికి కలెక్టర్ ఆయా శాఖల అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా పరిషత్ సీఈఓ, మున్సిపల్ కమిషనర్లు ఆధ్వర్యంలో అన్ని గ్రామాలలో ,పట్టణాలలో టాం టామ్ ల ద్వారా గ్రామస్థాయిలో ప్రచారం నిర్వహించేలా చర్యలు చేపట్టాలన్నారు. మున్సిపల్ కమిషనర్లు ఎంపీడీవోలో వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఆయా గ్రామాలలో పట్టణాలలో జరిగే పల్స్ పోరియో కార్యక్రమాన్ని పర్యవేక్షించాలని సూచించారు. జిల్లాలో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేయడానికి వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది 1583, అంగన్వాడి



సిబ్బంది 1505 ,ఆశా వర్కర్లు 904 మంది సిబ్బందితో పల్స్ పోలియో ఏర్పాట్లు చేయనున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నాగ నిర్మల , కలెక్టర్ కు తెలిపారు . విద్యాశాఖ ఆధ్వర్యంలో పాఠశాలల ద్వారా అవగాహన ర్యాలీలు నిర్వహించాలన్నారు . అంగన్‌వాడీ టీచర్లు, సూపర్‌వైజర్లు , సి డి పి ఓ లు అందరూ టీకా శిక్షణలు , పల్స్ పోలియో కార్యక్రమంలో చురుకుగా పాల్గొనేలా సూచనలు ఇవ్వాలని మహిళా శిశు సంక్షేమ శాఖ, అధికారిని ఆదేశించారు . జిల్లా విద్యా అధికారి ఆధ్వర్యంలో మండలాధికారుల సమన్వయంతో మండల స్థాయిలో ప్రభుత్వ , ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయుల తో సమీక్షలు నిర్వహించి పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంచేయాలన్నారు .జిల్లా లోని అన్ని ఆర్టీసీ



బస్టాండ్లలో ట్రాన్సిట్ బూతుల ఏర్పాటుకు ఆర్టీసీ సిబ్బంది ఏర్పాటుచేయాలని ఆదేశించారు . ఈ కార్యక్రమం విజయవంతం కోసం స్వచ్ఛంద సంస్థలైన రోటరీ క్లబ్ , రెడ్ క్రాస్, ఐఎంఏ, జిహెచ్ఎంసి సిబ్బంది స్వచ్ఛందంగా భాగస్వాములయ్యే ల చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని ప్రతి ఒక్క తల్లిదండ్రులు తమ ఐదు సంవత్సరాల లోపు పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పి సీఈవో జానకి రెడ్డి , డి డబ్ల్యు ఓ లలిత కుమారి అడిషనల్ డిఆర్డిఓ బాలరాజు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు .

# గ్రూప్-1 పరీక్షల్లో 76వ ర్యాంక్ సాధించిన భూషిత్ రెడ్డికి సన్మానం

పెద్దపల్లి, నియోజకవర్గం సెప్టెంబర్ 29 (తెలంగాణ పత్రిక)

పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఆదివారం గ్రూప్ వన్ పరీక్షలో 76 వ ర్యాంక్ సాధించిన పీ.భూషిత్ రెడ్డి ని జమాత్-ఎ-ఇస్లామీ హింద్,పెద్దపల్లి యూనిట్ ఆధ్వర్యంలో సన్మానించారు.గ్రూప్ వన్ పరీక్షలో 76 వ ర్యాంక్ సాధించి ఆర్.టి.ఓ.పదవిని పొందడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జమాత్-ఎ-ఇస్లామీ హింద్ జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ హై జావీద్,టౌన్ అధ్యక్షుడు ఎం.ఏ. మొయీద్ భూషిత్ రెడ్డి కృషి,పట్టుదల,అంకితభావాన్ని ప్రశంసించారు.ఈ ర్యాంక్ సాధన కుటుంబానికే కాకుండా



మొత్తం జిల్లాకు గర్వ కారణం అన్నారు. ఆయన విజయం నిజాయితీతో కృషి చేయాలనుకునే యువతకు ప్రేరణగా నిలుస్తుందన్నారు.ఇన్‌కమ్ టాక్స్ శాఖలో ఉద్యోగం ఉన్నప్పటికీ, భూషిత్ రెడ్డి మరింత కృషి చేసి ఉన్నత లక్ష్యం సాధించడానికి ముందుకు సాగారన్నారు.ఈ విజయానికి కారణమైన తల్లిదండ్రుల ప్రోత్సాహం, మార్గదర్శకత్వం, త్యాగాలను యూనిట్ హృదయపూర్వకంగా అభినందించారు.క్రమశిక్షణ,విలువలు, ఉన్నత లక్ష్యాలను పెంపొందించిన ఆదర్శ తల్లిదండ్రులను ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో ఖలీల్ అహ్మద్,సయ్యద్ మతీన్ ఉద్దీన్,మొహమ్మద్ అరిఫ్ ఉద్దీన్,ఎం.ఏ. కలీం, షేక్ అహ్మద్,మొహమ్మద్ తజుద్దీన్ పాల్గొన్నారు. ఇలాంటి విజయాలు సమాజానికి గౌరవాన్ని తెస్తాయని, యువత ఉన్నత లక్ష్యాలను సాధించడానికి కృషి చేస్తాయన్నారు.

# సేవాలాల్ జగదంబ ఆలయంలో మహా అభిషేకాలు, ప్రత్యేక పూజలు

**-దేవుని గుట్టతాండ వాసుల ఆధ్వర్యంలో.....**

కోటగిరి తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 29.

నిజామాబాద్ జిల్లా కోటగిరి మండలంలోని దేవుని గుట్ట గ్రామంలో శరన్న నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని రాజు మహారాజు చేత ఆలయంలో బంజారుల కుల దైవమైన సేవాలాల్ మహారాజ్ జగదాంబదేవి దుర్గామాత భక్తునికి ఉత్సవాలను పురస్కరించుకొని ప్రతి దినం ప్రత్యేక పూజలను దేవికి నూతన వస్త్రాలను సమర్పించి దేవికి అలంకరణ చేస్తూ ధూపాదీప నైవేద్యాన్ని సమర్పిస్తూ అభిషేకాలను ప్రత్యేక పూజలను తాండవాసుల అందరూ కలిసి మొక్కులను తీర్చుకున్నారు..... ఈ అభిషేకాలు ప్రత్యేక పూజల సందర్భంగా రాజు మహారాజ్ మాట్లాడుతూ.... దేవుని గుట్ట తాండ రైతులు పండించిన పంటలు సమృద్ధిగా పండి తాండవాసులందరూ అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ దేవికి ప్రత్యేక పూజలు చేయడం జరిగిందన్నారు.తాండాలోని పిల్లాపాపలు సుఖ



సంతోషాలతో ఉండాలని అమ్మవారికి వేడుకున్నారు. మధు సేవాలాల్ మహారాజ్ భోగ్ భోగ్ బండార్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తారు. దేవుని గుట్ట తండాలో ప్రత్యేకంగా 60 మంది భక్తులు 511, ఒక్క వెయ్యి 111 రూపాయల చొప్పున అభిషేకానికి చెల్లించి అభిషేకంలో పూజలో పాల్గొన్నారు. చందాలను చెల్లించిన వారి పేరు మీద అర్చనాలతో భక్తి భావాలతో ప్రత్యేక పూజలు చేసి వారిని జగదాంబ దేవి ఆశీర్వాదాలు ఎల్లవేళలా ఉండాలని దీవించారు. ఈ కార్యక్రమంలో దేవుని



గుట్టతండా నాయక్ కరోభారి దేవుల నాయక్ పుండలిక్ నాయక్ మాజీ సర్పంచ్ తుకారాం మాజీ ఎంపిటిసి ఫాకీరా నాయక్ ఆలయ కమిటీ చైర్మన్ సీతారాం నాయక్ తారాసింగ్ కిషన్ తుకారాం నారాయణ లాల్ సింగ్ గోపాల్ లక్ష్మణ్ రవి సీతారాం గంగారం గ్రామ పెద్దలు బలరాం విట్టల్ సర్దార్ సింగ్, ఫుల్ సింగ్ రాజు మహారాజ్ ఆధ్వర్యంలో వారికి ప్రత్యేక ఆశీర్వాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువకులు సేవాలాల్ సేన జిల్లా నాయకులు మండల నాయకులు మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ సమేతంగా బాసర ఆలయాన్ని దర్శించుకున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



తెలంగాణ పత్రిక-బోథ్ ప్రతినిధి-సెప్టెంబర్ 29:-

నిర్మల్ జిల్లాలోని బాసర లోగల ప్రముఖ శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి దేవస్థానాన్ని సోమవారం రోజు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. దేవి నవరాత్రుల్లో భాగంగా ఎనిమిదవ రోజు మూల నక్షత్రం సందర్భంగా



సోమవారం రోజు మహాగౌరి అలంకరణ సందర్భంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ..గతంలో కేసీఆర్ బాసర ఆలయ అభివృద్ధి కొరకు రూ. 50 కోట్లు మంజూరు చేశారని కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 10 కోట్లు మాత్రమే వినియోగించి రూ. 40 కోట్లను రద్దు చేయడం సరైన పద్ధతి కాదని ఆ 40 కోట్లను సైతం ఆలయ అభివృద్ధికి వినియోగించాలని అన్నారు. వీరి వెంట బాసర మండల కన్వీనర్ శ్యామ్, బిద్రేల్లి సర్పంచ్ డిగంబర్ తదితరులు ఉన్నారు.



# బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

ముధోల్,29సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రమైన ముధోల్ కు చెందిన వెన్నెల వాక్కు పాత్రికేయులు రాహుల్ తండ్రి ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో సోమవారం ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ, మాజీ ఎమ్మెల్యే బోస్లే నారాయణరావు పటేల్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని భరోసాను కల్పించారు. అదేవిధంగా భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనందరావు పటేల్ నాయకులతో కలిసి పరామర్శించారు. వీరి వెంట భైంసా మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ చంద్రే, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామ్ నాథ్ ,ముధోల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావుల



గంగారెడ్డి, మాజీ ఎంపీటీసీ సాయి రెడ్డి, నాయకులు రావుల శ్రీనివాస్,కిషన్ పటేల్,కిషన్ పతంగే,రమేష్,కాలీద్ పటేల్,దిగంబర్, పల్లె నగేష్,ప్రేమ్ నాథ్ రెడ్డి,భోజందర్ రెడ్డి, నజీమ్,షకీల్ తోపాటు తదితరులు పాల్గొన్నారు

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించినందుకు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ కలిసిన మాజీ జెడ్పిటిసి తీగల



కామారెడ్డి, సెప్టెంబర్ 29,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా దోమకొండ మండల మాజీ జడ్పిటిసి తీగల తిరుమల్ గౌడ్, కాంగ్రెస్ పార్టీటౌన్ అధ్యక్షులు సీతారాం మధు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ ని కలిసి శాలువతో సన్మానించి బీసీలకు 42% రిజర్వేషన్లు జీవో విడుదల చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు మంత్రివర్గానికి సోనియా గాంధీ రాహుల్ గాంధీకి , కార్గే పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# నిర్దేశిత ఆర్‌పీఎంలో ఉంచి వరి కోతలు కోయాలి



కామారెడ్డి, సెప్టెంబర్ 29,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాలోని హార్వెస్టర్ యాజమానులు తమ హార్వెస్టర్లను నిర్దేశిత ఆర్‌పీఎం లో ఉంచి వరి కోతలు కోయాలని జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాసరెడ్డి సూచించారు. సోమవారం తన కార్యాలయంలో హార్వెస్టర్ యజమానులకు వరి కోతలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లాలో ఈ సీజన్ వరి కోతలు ప్రారంభమవుతున్నందున హార్వెస్టర్ యాజమానులు వ్యవసాయ శాఖ అధికారులు సూచించిన మేరకు ప్రాధాన్యతా క్రమంలో వరి కోతలు చేపట్టాలని తెలిపారు. హార్వెస్టర్ ను నిర్దేశిత ఆర్‌పీఎం లో ఉంచి పొల్లు రాకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మోటార్ వాహన తనిఖీ అధికారులు, సహాయక మోటార్ వాహన తనిఖీ అధికారులు, ట్రాన్స్‌పోర్ట్ కానిస్టేబుళ్లు, హోమ్ గార్డులు, హార్వెస్టర్ యాజమానులు పాల్గొన్నారు.

# వరంగల్ ఇద్దరు సబ్ ఇన్స్ స్పెక్టర్ల బదిలీ

తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 29

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఇద్దరు సబ్ ఇన్స్పెక్టర్లను బదిలీ చేస్తూ సిపి సన్ ప్రీత్ సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీ అయినా వారితో టాస్క్ ఫోర్స్ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న కె. వంశీకృష్ణను సంగే0 పోలీస్ స్టేషన్ కు బదిలీ చేయగా ఇదే పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న ఎల్. నరేష్ ను మిస్ కాలనీ ఎస్సైగా బదిలీ అయ్యారు.



ORDER

Sub : Warangal Police Commissionerate - Transfer and Postings of Sub-Inspectors of Police of Warangal Police Commissionerate - Orders - Issued- Reg.

Ref : PSB C.No.12/A1-PSB/2025, dt 28-09-2025 of Commissioner of Police, Warangal.

In pursuance of the orders contained issued vide reference cited, the following Sub-Inspectors of Police of Warangal Police Commissionerate are transferred and posted to the places noted against each with immediate effect on administrative grounds.

| Sl. No. | Name of the Sub-Inspectors S/Smt./Sri | Present place of working | Now Posted to |
|---|---|---|---|
| 1 | K.Vamshi Krishna | Task Force, Warangal | SHO, Sangem PS, vice SHI L.Naresh, SI transferred out |

# గ్రూప్ 1, గ్రూప్ 2 ఫలితాల్లో రెండు ప్రభుత్వ ఉద్యోగాలను సాధించిన ఇచ్చోడ వాసి

**-ఉయికే శ్రీనివాస్**



తెలంగాణ పత్రిక- బోథ్ ప్రతినిధి-సెప్టెంబర్ 29:-

ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలో గల విద్యానగర్ కాలనీకి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఉయికే నాగేశ్వర్ ప్రభ దంపతులకు ముగ్గురు సంతానం మొదటి కుమారుడు ఉయికే శ్రీనివాస్ మొన్న వెలువడిన గ్రూప్ 1, గ్రూప్ 2 ఫలితాల్లో రెండు ప్రభుత్వ ఉద్యోగాలను సాధించాడు. గ్రూప్ 1 లో ఎంపీడీవో, గ్రూప్ 2 లో ఎక్సైజ్ ఎస్సైగా ఉద్యోగాలకు ఎంపికయ్యారు . కాగా హైదరాబాద్ లో సీఎం చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. రెండు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడంతో ఆయన కుటుంబ సభ్యులు, స్నేహితులు, కాలనీవాసులు ఆయనను అభినందించారు.

# ఘనంగా బతుకమ్మ పండగ

(తెలంగాణ పత్రిక రేగోడు సెప్టెంబర్ 29)

మండల కేంద్రమైన రేగోడు లో సోమవారం మహిళలు రంగురంగుల పువ్వులతో బతుకమ్మ లను అలంకరించి ఆయా కూడల వద్ద బతుకమ్మలను ఉంచి ఆటలు ఆడుతూ పాటలు పాడుతూ బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకున్నారు.



## సరస్వతిదేవి అవతారంలో భక్తులకు దర్శనం



పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 29 తెలంగాణ పత్రిక

సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని మల్లికార్జున నగర్ కాలనీలో దుర్గాభవాని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాల భాగంగా భక్తులకు అమ్మవారు సరస్వతి దేవి అవతారంలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారి మండపం వద్ద సరస్వతి దేవి పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని పూజా విధులను నిర్విరామంగా నిర్వహించారు.

## రాజారం బి ఆర్ ఎస్ పార్టీ గ్రామశాఖ తరుపున బాధితులకు ఆర్థిక సహాయం అందజేత



(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 29 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

తిరుమలయపాలెం మండలం రాజారం గ్రామం లో ఇటీవల మరణించిన సామ నారాయణ రెడ్డి కుటుంబాన్ని అలాగే కోతుల దాడిలో గాయపడిన మందుల జానకమ్మల కుటుంబాలను పరామర్శించి 10,000/- మరియు 5000/- టిఆర్ఎస్ పార్టీ పక్షాన అందజేశారు ఈ సందర్భంగా బాధితకుటుంబాలు బి ఆర్ ఎస్ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేసారు ఈ కార్యక్రమం బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు రంగాపురం బాలకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిందికమిటీ సభ్యులు ఈశ్వర్, దేవేందర్, సతీష్, వంశీ, భరత్ గౌడ్, దత్త సాయి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని పూజా విధులకు ఘనరూపంగా సహకరించారు.

## కొత్త జంటకు ఎంపీ వద్దిరాజు దంపతుల ఆశీర్వాదం



(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 29 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఖమ్మం జిల్లా సీనియర్ పాత్రికేయులు ఆకుతోట ఆదినారాయణ, అరుణ కుమారి దంపతుల ప్రథమ పుత్రుడు ఆకుతోట అన్వేశ్ వివాహ నిశ్చితార్థ వేడుక ఆదివారం సాయంత్రం జరిగింది. మేడ్చల్ జిల్లా వాసి ఎద్దుల సునీల్‌రెడ్డి, భారతిరెడ్డి దంపతుల ప్రథమ పుత్రిక విదితారెడ్డితో మియాపూర్‌లోని సునీల్‌రెడ్డి స్వగృహంలో జరిగిన ఈ నిశ్చితార్థానికి రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, విజయలక్ష్మి దంపతులు హాజరై ఆశీర్వదించారు. అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ సాదుల సారంగపాణితో పాటు ఇరు కుటుంబాల సన్నిహితులు హాజరై కొత్త జంటను ఆశీర్వదించారు.

## ప్రజా ప్రభుత్వంతో సొంతింటి కల సహకారం ఎమ్మెల్యే నాగరాజు



తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 29

పేద ప్రజల ఇంటి కల ప్రజా ప్రభుత్వంలోనే నెరవేరుతుందని ఎమ్మెల్యే నాగరాజు పేర్కొన్నారు. వర్ధన్నపేట్ నియోజకవర్గంలో 1,55,56,65వ డివిజన్ల లబ్ధిదారులకు ఆయన ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లను కేటాయిస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

## ప్రజల సమస్యలను పరిష్కరించినప్పుడు, పోలీసుల పట్ల విశ్వాసం, నమ్మకం అభివృద్ధి చెందుతుంది

-56 ఫిర్యాదుల స్వీకరణ, వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు.

-జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్.

( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)





ప్రజల ఫిర్యాదుల పట్ల బాధ్యతయుతంగా వ్యవహరిస్తూ వచ్చిన ప్రతి సమస్యకు పరిష్కారం చూపే విధంగా దర్యాప్తును చేయాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలియజేశారు. సోమవారం స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయంలో గ్రీవెన్స్ ప్రజా ఫిర్యాదుల స్వీకరించిన జిల్లా ఎస్పీ సుదూర ప్రాంతాల ప్రజలు తమ సమస్యలను జిల్లా ఎస్పీ కి నేరుగా విన్నవించుకున్నారు. సమస్యలను విన్న వెంటనే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలిచ్చి ప్రజల సమస్యలను బాధ్యతాయుతంగా తీసుకొని పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజల సమస్యలను పరిష్కరించినప్పుడు పోలీసుల పట్ల విశ్వాసం గౌరవం మరింత అభివృద్ధి చెందుతాయని తెలిపారు. సోమవారం రోజు పోలీసు ముఖ్య కార్యాలయంలో 56 ఫిర్యాదులను జిల్లా ఎస్పీ నేరుగా స్వీకరించడం జరిగింది. భూ సమస్యలలో చట్టానికి లోబడి వ్యవహరిస్తూ ఉండాలని సూచించారు. ప్రజలను మోసగించే వారి పట్ల ఉపేక్షించేది లేదని ఎంతటి వారినైనా చట్టం దృష్టిలో సమానమైన అని ప్రతి ఒక్క బాధితునికి న్యాయం జరిగే విధంగా విచారణ చేపట్టాలని సూచించారు. ఫిర్యాదుల విభాగంలో సోమవారం రోజు పలు భూ సమస్యలతో కూడిన ఫిర్యాదులు, కుటుంబ సమస్యలతో కూడిన ఫిర్యాదులు, భార్యాభర్తల సమస్యలతో ఫిర్యాదులు, వివిధ పోలీస్ స్టేషన్లో పెండింగ్లో ఉన్న కేసుల దర్యాప్తు స్థితిగతులపై నేరస్తులను పట్టుకోవడంలో చేయవలసిన విధులపై గల ఫిర్యాదులను స్వీకరించి సంబంధిత పోలీసు అధికారులకు సూచనలు ఇవ్వడం జరిగింది. జిల్లా ఎస్పీ కి నేరుగా సమాచారం అందించాలన్న ఫిర్యాదులు చేయాలన్న 8712659973 నెంబర్ కు వాట్సప్ ద్వారా సమాచారం అందించవచ్చని ఫిర్యాదులను తెలియజేయవచ్చని తెలిపారు. సుదూర ప్రాంతాల వారు మరియు ఆసాంఘిక కార్యకలాపాల సమాచారం తెలియజేయాలనే వారు ఈ సేవను వినియోగించుకోవాలని సూచించారు. ప్రజా ఫిర్యాదుల కార్యక్రమంలో సిసి కొండరాజు, ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారిని జైస్వాల్ కవిత, సిబ్బంది వామన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ నగర్లో దుర్గామాతను దర్శించుకున్న గంగాధర్ రెడ్డి

- శక్తి ఆరాధన ద్వారా భయం తొలగుతుంది.
- అమ్మవారి ఆరాధనతో ధైర్యం పెరుగుతుంది.

శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 29.





శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ ఎన్టీఆర్ నగర్ లో ఏర్పాటు చేసిన దుర్గామాత నవరాత్రి వేడుకల కార్యక్రమానికి గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం నిర్వాహకులు వారిని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.శక్తి ఆరాధన ద్వారా భయం తొలగుతుంది. అమ్మవారి ఆరాధనతో ధైర్యం పెరుగుతుందన్నారు.అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో.. ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో బతుకమ్మ, దసరా పండుగలు నిర్వహించుకోవాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం మండపం వద్ద ఏర్పాటు చేసిన అన్న ప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ గర్,తాజ్ నగర్,సోఫా కాలనీ సొసైటీ మాజీ అధ్యక్షులు విఠల్, సీనియర్ నాయకులు సుమన్,విజయ్,మధు,సాయి, త్రినాథ్, శివ, ఈశ్వర్, దినేష్, మహిపాల్ రెడ్డి, కృష్ణ, చౌదరి, సంతోష్, రాములు నాయక్, భక్తులు స్థానిక నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భూతాపం - పునరుత్పాదక శక్తిపై మూడు రోజుల జాతీయ సదస్సు

-గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో అక్టోబర్ 29-31

పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 29 తెలంగాణ పత్రిక



గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదు క్యాంపస్‌లో భూతాపం, పునరుత్పాదక శక్తిపై మూడు రోజుల ద్విభాషా జాతీయ సదస్సు అక్టోబర్ 29 నుండి 31 వరకు నిర్వహించనున్నారు. అఖిల భారత సాంకేతిక విద్యా మండలి (ఏఐసీటీఈ)లోని వానీ పథకం సౌజన్యంతో, గీతంలోని సివిల్, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాలు సంయుక్తంగా ఈ సదస్సును నిర్వహిస్తున్నాయి. 'ఫ్రాంటియర్ టెక్నాలజీల పరివర్తన ప్రభావం: పునరుత్పాదక శక్తి, శక్తి సమీకరణ, భూతాపం' ప్రధాన అంశంగా ఉండే ఈ సమావేశంలో సౌర, పవన, అలలు, బయోమాస్, నీరు, భూతాపం వంటి పునరుత్పాదక ఇంధన వనరుల పురోగతి, ప్రపంచ ఇంధన రంగంలో వాటి ప్రాముఖ్యతపై చర్చించనున్నారు. వాతావరణ మార్పులపై ఫ్రాంటియర్ సాంకేతికతల ప్రభావాన్ని విశ్లేషించనున్నారు. జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ-2020) మార్గదర్శకాలకు అనుగుణంగా, కృత్రిమ మేధస్సు, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (IoT), బిగ్ డేటా అనలిటిక్స్ వంటి ఆధునిక సాంకేతికతలపై కూడా తెలుగులో చర్చలు జరగనున్నాయి. సదస్సులో పాల్గొనదలచిన అధ్యాపకులు, పరిశోధకులు, ఎంటెక్ విద్యార్థులు, పరిశోధనా సభ్యులు, పరిశ్రమ నిపుణులు ఈనెల 30వ తేదీలోగా తమ పరిశోధనా పత్రాలను సమర్పించాలి. వాటి ఆమోదం అక్టోబర్ 15 నాటికి తెలియజేయబడుతుంది. ఆసక్తిగల వారు https://atalacademy.aicte.gov.in/ లింక్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలి. ప్రతినిధుల సౌకర్యార్థం, సదస్సు జరుగుతున్న మూడు రోజుల పాటు గీతంలో వసతి సౌకర్యం కల్పించనున్నారు. మరిన్ని వివరాల కోసం సమన్వయకర్త డా. పి. హేమరాజు ( 89788 22590, dpollayi@gitam.edu), సహ-సమన్వయకర్త డా. మల్లేశ్వరి కరణం ( 99480 63549, mkaranam2@gitam.edu)లను సంప్రదించవచ్చని నిర్వాహకులు తెలిపారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

-నెమరు వేసుకున్న చిన్ననాటి తీపి జ్ఞాపకాలు

ఆత్మకూర్ సెప్టెంబర్ 29, (తెలంగాణ పత్రిక):



ఆత్మకూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో 2005-06 పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని తమ గురువులతో ఘనంగా జరుపుకున్నారు. ఇరువది సంవత్సరాల తర్వాత కలిసిన సందర్భంగా అత్యంత సంతోషంగా పూర్వ విద్యార్థులు ,ఉపాధ్యాయులు అప్పటి జ్ఞాపకాలు నెమరు వేసుకొని ఆనందంగా గడిపారు. తొలుత కీర్తిశేషులయిన ఉపాధ్యాయులకు శ్రద్ధాంజలి ఘటించారు. గురువులు అనుభవాలను విద్యార్థులు వారి యొక్క జ్ఞాపకాలను మరోసారి తలుచుకున్నారు. నాడు మేము విద్యానందించిన విద్యార్థులు నేడు అధిక మొత్తంలో ఉన్నత స్థానాలలో ఉన్నారని ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధానోపాధ్యాయులు వెంకట్రెడ్డి, ఉపాధ్యాయులు బిక్షపతి, టి.రామస్వామి, జనార్దన్ రెడ్డి రమణాచారి, శ్రీనివాస్, అశోక్, హైమావతి, లలిత కుమారి, శోభారాణి, పూర్వ విద్యార్థులు బూర వరుణ్ గౌడ్, వినయ్ కుమార్, జ్ఞానేశ్వర్, రమేష్ ,దేవేందర్, శ్యామ్, కిరణ్, రామరాజు, కంది భవాని, అనిత రాణి, లావణ్య.. తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత మండపాన్ని దర్శించుకున్న దాసరి ఉష

పెద్దపల్లి, నియోజకవర్గం సెప్టెంబర్ 29 (తెలంగాణ పత్రిక)

పెద్దపల్లి మండలం కాసులపల్లి గ్రామంలో శ్రీ.కృష్ణ కుర్మ యువసేన వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కనకదుర్గమ్మ మాత విగ్రహాన్ని పెద్దపల్లి బి.ఆర్.ఎస్.నాయకురాలు దాసరి ఉష దర్శించుకుని శ్రీ.కృష్ణ యువసేన సభ్యులతో మాట్లాడడం జరిగింది.ఈ సందర్భంగా దాసరి ఉష మాట్లాడుతూ,ప్రజలందరూ కనకదుర్గమ్మ ఆశీస్సులతో జీవితాంతం చల్లగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు సతీష్,రాకేష్, రాజు,శరత్,హరీష్, ఆంజనేయులు,తిరుపతి,సందీప్, మనోహర్,శివ,తదితరులు పాల్గొన్నారు.



# సమాజ సేవలో అగ్రగామి ఈనాడు





**- జలగం నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నూతన భవనానికి శంకుస్థాపన**

**- రూ.2 కోట్ల అంచనా వ్యయంతో ఈనాడు సహాయనిధి ఆధ్వర్యంలో నిర్మాణం**

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 29 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఏదులాపురం మున్సిపాలిటీ :జలగం నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నూతన భవన నిర్మాణానికి సోమవారం లెక్చరర్స్ కాలనీలో శంకుస్థాపన జరిగింది. మున్నేరు వరదలతో పాడైన పాఠశాల భవనం స్థానంలో రూ.2 కోట్ల అంచనా వ్యయంతో ఈనాడు సహాయనిధి ఆధ్వర్యంలో నిర్మించనున్న ఈ కొత్త భవనానికి తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి కలిసి భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ శ్రీజ, మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస రెడ్డి, ఈనాడు యాజమాన్యం, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... ఈనాడు కేవలం పత్రిక మాత్రమే కాదని, సమాజానికి అండగా నిలిచే శక్తిగా నిలుస్తోందని అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దేశంలో ఎక్కడైనా విపత్తు సంభవించిన వెంటనే ఈనాడు సహాయనిధి ద్వారా బాధితులను ఆదుకోవడం, అవసరమైన చోట సాయం అందించడం వారి ప్రత్యేకత అని గుర్తు చేశారు. మున్నేరు వరదలతో తీవ్రంగా దెబ్బతిన్న ఈ పాఠశాల కోసం కేవలం 13 నెలల్లోపే రూ.2 కోట్ల వ్యయంతో కొత్త భవనం నిర్మించడానికి ముందుకు రావడం వారి సేవా తపనకు నిదర్శనమని కొనియాడారు. ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజల కోసం కట్టుబడి పనిచేస్తుందని, అయితే ప్రభుత్వంతో పాటు సమాజం నుండి కూడా ఇలాంటి సేవా దృక్పథం అవసరమని మంత్రి పేర్కొన్నారు. ఈనాడు యాజమాన్యం చూపుతున్న ఉదాత్తత, సిబ్బంది అంకితభావం ప్రశంసనీయమని, సమాజంలో ఇలాంటి ఆలోచన మరింత విస్తరించాలని అభిప్రాయపడ్డారు. భూకంపం, వరద, అగ్నిప్రమాదం వంటి విపత్తుల సందర్భంలో ఈనాడు సహాయనిధి ద్వారా వెంటనే ముందుకు వచ్చి బాధితులకు అండగా నిలవడం వారి సేవాతత్పరతకు నిదర్శనమని పేర్కొన్నారు. పాఠశాలల నిర్మాణం, ఆసుపత్రులకు సాయం, బాధిత కుటుంబాలకు తోడుగా నిలవడం వంటి ఎన్నో కార్యక్రమాల్లో ఈనాడు ముందంజలో ఉందని ప్రశంసించారు. ఇది కేవలం సేవ మాత్రమే కాదని, సమాజం పట్ల ఉన్న నిజమైన కట్టుబాటు అని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు.

# నవరాత్రి ఉత్సవాల్లో సేవా శోభ

**-అన్నప్రసాద వితరణలో బిజెపి నాయకులు రావుల శేషగిరి**



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 29:

సమాజ సేవా ధర్మాన్ని ముందుకు తీసుకెళ్లే క్రమంలో, నవరాత్రి ఉత్సవాల్లో భక్తులకు అన్నప్రసాదం వితరణ ఘనంగా నిర్వహించారు. శివాజీ యూత్ అసోసియేషన్, హిందూ వాహిని ఆధ్వర్యంలో సంజయ్ గాంధీ నగర్‌లో నిర్వహించిన ఈ సేవా కార్యక్రమంలో ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి నాయకులు, గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి, బిజెపి మేడ్చల్ జిల్లా కార్యదర్శి భరత సింహారెడ్డి హాజరై భక్తులతో కలసి సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాల ఆధ్యాత్మిక వాతావరణంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత ప్రత్యేకతను సంతరించుకున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ కన్వీనర్ శివానంద్, ప్రతాప్, రాజన్న, సంతోష్, షణ్ముఖ్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# ములుగు జిల్లా నూతన డిప్యూటీ కలెక్టర్గా పదవి బాధ్యతలు చేపట్టబోతున్న కొత్త పల్లి కృసిల్ కుమార్ సన్మానించిన మందాడి ఇజ్రాయిల్

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 29 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం కాకరవాయి గ్రామానికి చెందిన కొత్తపెల్లి శివకుమార్ రేణుక దంపతుల కుమారుడు కొత్తపెల్లి కృసిల్ కుమారును తిరుమలాయపాలెం మండలం కాంగ్రెస్ నాయకులు మందాడి ఇజ్రాయిల్ దంపతులు ఘనంగా శాలువా కప్పి సత్కరించినారు నూతనంగా టి జి పి ఏ ఎస్ పి ప్రకటించిన గ్రూప్ వన్ ఫలితాల్లో జనరల్ ర్యాంకింగ్లో 63వ ర్యాంకు రిజర్వేషన్ కేటగిరీలో రాష్ట్ర మూడవ ర్యాంకు సాధించినాడు. శనివారం సాయంత్రం ఏడు గంటలకు హైదరాబాదులో శిల్పకళా వేదికలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదగా మూలుగు జిల్లా డిప్యూటీ కలెక్టర్గా నియామక పత్రం అందజేశారు. సోమవారం ములుగు జిల్లా కలెక్టరేట్లో జాయినింగ్ రిపోర్ట్ ఇవ్వవలసి ఉండగా సర్టిఫికెట్ల వెరిఫికేషన్ నిమిత్తం ఖమ్మం వెళుతున్న క్రమంలో తిరుమలాయపాలెంలోని మందాడి ఇజ్రాయిల్




కుటుంబంతో ఉన్న అనుబంధంతో ఇజ్రాయిల్ కుటుంబానికి మొదటిసారిగా వచ్చినారు. ఈసందర్భంలో కృషి కుమార్ ను శాలువాతో సత్కరించి అభినందించినారు. తల్లిదండ్రుల చిన్ననాటి స్నేహంతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ మొట్టమొదటిసారిగా. ఉద్యోగ పొందిన తర్వాత మొదటిసారిగా డిప్యూటీ కలెక్టర్ హోదాలో మా ఇంటికి వచ్చినందుకు ఎంతో ఆనందంగా ఉందని మందాడి ఇజ్రాయిల్ తమ సంతోషాన్ని వ్యక్తపరిచినాడు కొత్త పెల్లి కుషీల్ కుమార్ గతంలో కూడా ఇన్కమ్ టాక్స్ అసిస్టెంట్ సెంట్రల్ పోలీస్ అసిస్టెంట్ కమాండెడ్ గా డీఎస్పీ, మిలటరీ ఆఫీసర్లుగా పలు ఉద్యోగాలు పొందినాడు. సివిల్స్ గా పేద ప్రజలకు సేవ చేయడమే తన ఆశయమని సివిల్స్ లో ఉద్యోగం సాధించానని తెలిపినాడు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఇజ్రాయిల్ అరుణ దంపతులు, ప టి యూ డబ్ల్యూ జే, ఐజేయు జిల్లా నాయకులు పప్పుల శ్రీనివాసరావు ( రిపోర్టర్) ఇది మల్ల శ్రీనివాసరావు బి ఆర్ కే న్యూస్ ఛానల్ మాజీ ఎంపీటీసీ గుగ్గిళ్ళ అంబేద్కర్, డీఎస్పీ పాలెం నియోజకవర్గం కన్వీనర్ కొమ్ము పూలే , పల్లెల రాజేందర్ ప్రసాద్ పల్లెల శరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు,

# ఎమ్మెల్యే కి సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 29:

కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిసి సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేస్తూ పలు ఆహ్వానాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....తెలంగాణ ప్రజలు శక్తి స్వరూపిణి అయిన గౌరమ్మగా తయారుచేసి ప్రకృతితో మమేకమై పూలరూపంలో అమ్మవారిని కొలిచే తెలంగాణ ప్రజల నిజమైన పండుగ సద్దుల బతుకమ్మ వేడుక అని, ఈ సందర్భంగా మహిళలందరికీ సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానన్నారు. అనంతరంనియోజకవర్గానికి పలువురు ప్రజలు పలు ఆహ్వానాలు, వినతులు అందజేశారు.

# శ్రీ.దుర్గామాతను దర్శించుకున్న మాజీ ఎంపీపీ బాలాజీ రావు



పెద్దపల్లి, నియోజకవర్గం సెప్టెంబర్ 29 (తెలంగాణ పత్రిక)

సుల్తానాబాద్ మండలం కొదురుపాక గ్రామంలో శ్రీ. దుర్గా మాత ఉత్సాహ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ.దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారము మాజీ ఎం.పీ.పీ.పొన్న0 నేనీ బాలాజీ రావు అమ్మ వారిని దర్శించుకొని, ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొనడం జరిగింది. కమిటీ సభ్యులు మాజీ ఎంపీపీ నీ సన్మానించడం జరిగిన. ఈ కార్యక్రమంలో బాలసాని నరేష్ గౌడ్,భూషణవేణి విజయ్ కుమార్ గౌడ్,కందుకూరి సురేష్ చారి,బోడ శ్రీహరి గౌడ్,బాలాజీ గౌడ్, కనకయ్య గౌడ్,దుర్గామాత కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# "ఇళ్లు కూల్చారు,,, న్యాయం మరిచారు"

**-"బడాబాబుల భూములు కాపాడి, పేదల ఇళ్లు కూల్చారా?"**

**-సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్**

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 29:



గాజులరామారం సర్వే నం.307లో పేద మధ్యతరగతి ప్రజలు తలదాచుకునే ఇళ్లను హైడ్రా అధికారులు గతవారం కూల్చివేయడంతో బాధితులకు తీవ్ర నష్టం కలిగిందని, ప్రభుత్వం తక్షణమే వారిని గుర్తించి ఇందిరమ్మ ఇల్లు లేదా డబుల్ బెడ్‌రూమ్ వంటి పథకాల ద్వారా న్యాయం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాజులరామారం సర్వే నం.307లో ప్రభుత్వ భూములపై గుడిసెలు వేసుకుని నివసిస్తున్నారని ఆరోపణలతో హైడ్రా అధికారులు గతవారం పేదల ఇండ్లను కూల్చివేయగా, దీనికి వ్యతిరేకంగా సోమవారం సిపిఐ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ వద్ద ప్రజావాణి కార్యక్రమంలో వినతిపత్రం సమర్పించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పెద్ద ఎత్తున ప్రభుత్వ భూముల కబ్జాలు జరిగాయని, అప్పటి నాయకులు, అధికారులు సహకరించడంతో ప్రజలు తక్కువ ఖర్చుతో స్థలాలు సంపాదించి కష్టార్జితంతో ఇళ్లు కట్టుకున్నారని గుర్తుచేశారు. అప్పుడు కూల్చకుండా మౌనం వహించిన అధికారులు ఇప్పుడు అక్రమ నిర్మాణాల పేరుతో పేదల గుడిసెలను కూల్చివేయడం వారిని రోడ్డున పడేలా చేసిందని ఆయన పేర్కొన్నారు. పేదలు తమ కష్టంతో సంపాదించి వేసుకున్న ఇళ్లు నాశనం కావడంతో వారికి తీవ్ర నష్టం జరిగిందని, కాబట్టి ప్రభుత్వం బాధితులను గుర్తించి ఇండ్లను కట్టుకునే అవకాశాన్ని కల్పించాలని, ఇందిరమ్మ ఇల్లు లేదా డబుల్ బెడ్‌రూమ్ పథకాల ద్వారా వారిని ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకులు ఏసురత్నం, జిల్లా కార్యవర్గ సభ్యులు వి. శ్రీనివాస్, ఇమామ్, వంశీలు పాల్గొని, ప్రజలకు జరిగిన అన్యాయాన్ని తక్షణమే సరిదిద్దాలని ప్రభుత్వాన్ని కోరారు.

# తిరుమలాయపాలెం ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం ప్రారంభించిన మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 29 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



తిరుమలాయపాలెం మండల కేంద్రం లో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యం లో దుర్గా దేవి శరన్నవరాత్రోత్సవముల భాగంగా శ్రీ దుర్గాదేవి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్ ప్రారంభించారు ఈ సందర్భంగా అమ్మవారికి ప్రతేక పూజలు నిర్వహించి గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నమ్మన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్ మద్దినేని లింగయ్య సత్యనారాయణ ఏ కృష్ణ వార నాగరాజు మోహన్ వీరన్న రాము శ్రీను సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో చేపట్టబోయే అభివృద్ధి పనుల పై మీడియా సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే జారె

తెలంగాణ పత్రిక దమ్మపేట(సెప్టెంబర్ 29):



అశ్వారావుపేట ప్రభుత్వ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సోమవారం మున్సిపాలిటీ పరిధిలో గతంలో నిర్మించబడిన 20 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు లబ్ధిదారులను డ్రా ద్వారా ఎంపిక చేసి ఇండ్లు కేటాయించారు. అనంతరం విలేకరుల సమావేశం నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వం అశ్వారావుపేట కొత్త మున్సిపాలిటీ అభివృద్ధి కోసం రూ.15 కోట్లు నిధులు మంజూరు చేసిందని ఈ నిధులతో నూతన మున్సిపాలిటీ భవనం, ఆధునిక మున్సిపల్ మార్కెట్, పబ్లిక్ టాయిలెట్లు, దొంతికుంట చెరువు ట్యాంక్ బండ్ అభివృద్ధి, సీసీ రోడ్లు డ్రైనేజీల నిర్మాణ పనులు చేపట్టబడనున్నామని తెలిపారు. అశ్వారావుపేట, దమ్మపేట, మందలపల్లి చంద్రుగొండ బస్ స్టాండ్ ల అభివృద్ధి కోసం ప్రభుత్వం కేటాయించిన నిధుల వివరాలను తెలియజేశారు. అశ్వారావుపేట నియోజకవర్గ వ్యాప్తంగా కొత్త బీటీ రోడ్లు, రైతుల కోసం పంట పొలాలకు వెళ్లేందుకు గ్రావెల్ రోడ్లు, సైడ్ డ్రైనేజీల నిర్మాణం కోసం నిధులు సమీకరించామని అన్నారు. త్వరలోనే ఈ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మా రాంబాబు, దమ్మపేట మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి, తహసీల్దార్ రామకృష్ణ, మున్సిపల్ కమిషనర్ నాగరాజు, పలు శాఖల అధికారులు, మండల నాయకులు జూపల్లి ప్రమోద్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ బైపాస్ రోడ్ సమస్యలపై సిపిఐ నేతల ఆందోళన



వేములవాడ, సెప్టెంబర్,29, తెలంగాణ పత్రిక.

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో వేములవాడ నియోజకవర్గ సిపిఐ పార్టీ ఇంచార్జ్ కదారి రాములు మాట్లాడుతూ బైపాస్ రోడ్‌లో సరైన డివైడర్లు లేకపోవడం, డ్రైనేజీలపై బిళ్ళలు లేకపోవడం వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం రోడ్ల మరమ్మత్తుల కోసం కోట్లాది రూపాయలు కేటాయించినప్పటికీ ఇప్పటికీ డివైడర్లు, మోర్లు నిర్మించలేకపోయారని విమర్శించారు. 35 ఏళ్ల క్రితం నిర్మించిన ఒకే పెద్ద మోరి తప్ప కొత్త నిర్మాణం జరగలేదని, పాత మోర్లకు పూతలు వేస్తూ లక్షలు ఖర్చు చేస్తున్నట్లు ఆరోపించారు. ప్రజల సంఖ్య పెరిగినా ప్రధాన మురుగు కాలువ నిర్మాణం చేపట్టలేదని, వాగులో, గుడి చెరువులో మురుగు నీరు చేరకుండా తక్షణమే కొత్త మోర్లు నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వేములవాడ సిపిఐ పట్టణ కార్యదర్శి ఎల్ల. దేవరాజు, కోరేపు క్రాంతి, గాజుల రమేష్, శివ, గంగన్న, మల్లేశం, గాజుల దుర్గయ్య తదితర సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి స్వగృహంలో బతుకమ్మ అలంకరణ



శివంపేట/తెలంగాణ పత్రిక 29

తెలంగాణ సాంప్రదాయాన్ని ప్రతిబింబించే బతుకమ్మ పండుగను భక్తి భావంతో జరుపుకుంటూ, మహిళల ఐక్యతను ప్రతిబింబించే ఈ వేడుకలను జరుపుకోవడం సంతోషంగా ఉంటుందని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం సద్దుల బతుకమ్మ సందర్భంగా నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి శివ్వంపేట మండలంలోని స్వగ్రామమైన గోమారంలో బతుకమ్మను అలంకరించారు. ప్రతీ సంవత్సరంలాగే బతుకమ్మ వేడుకల్లో భాగంగా ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ఈ ఏడాది కూడా తన కుటుంబ సభ్యులందరితో కలిసి తీరొక్క పువ్వులతో బతుకమ్మను అలంకరించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ సాంప్రదాయాన్ని ప్రతిబింబించే బతుకమ్మ పండుగను భక్తి భావంతో జరుపుకుంటూ, మహిళల ఐక్యతను ప్రతిబింబించే ఈ వేడుకలను జరుపుకోవడం సంతోషంగా ఉంటుందని అన్నారు. బతుకమ్మ పండుగ ద్వారా మన సంస్కృతి, సంప్రదాయాలు మరింత బలోపేతం అవుతాయని తెలిపారు.

# శరన్నవరాత్రుల ఉత్సవాల్లో పాల్గొన్న భరత్ సింహ రెడ్డి



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 29:

దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఘనంగా నిర్వహిస్తున్న అమ్మవారి మండపాలలో బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి పాల్గొన్నారు. గాజులరామారం డివిజన్ పరిధిలోని చంద్రగిరి నగర్‌లో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపంలో భక్తులతో కలిసి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో కూడా పాల్గొన్నారు. అనంతరం సూరారం డివిజన్ పరిధి సంజయ్ గాంధీ నగర్‌లో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపంలో భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గాజుల రామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి, నార్లకాంటి ప్రతాప్, సందీప్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, నాగ శ్రీనివాస్ రెడ్డి, కూన మహేష్ గౌడ్, శ్రవణ్, శివ, హేమంత్, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆఖరిశ్వాస వరకూ మీ కోసమే పని చేస్తా

-ప్రజల రుణం తీర్చుకుంటా,
-ఊరురా ప్రగతిని పరుగులు పెట్టిద్దాం.
-జడ్పిటిసి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నా ప్రతి ఒక్కరూ ఆదరించండి...
-పాల్వంచ దుర్గ మణుగూరు మాజీ జడ్పిటిసి.

మణుగూరు, సెప్టెంబర్ 29,తెలంగాణ పత్రిక



వచ్చే జడ్పి టిసి ఎన్నికలలో మణుగూరు నుండి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని,మాజీ జెడ్పిటిసి పాల్వంచ దుర్గ తెలిపారు. సోమవారం సామాజిక కార్యకర్త కర్నెరవి కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. మణుగూరు ప్రాంత అభివృద్ధి కోసం పార్టీలు, కుల మతాలకు అతీతంగా ఈ ప్రాంతం అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరికి సామాజిక న్యాయం, సమగ్ర అభివృద్ధి కోసం పని చేస్తుందని ఓటర్లకు హామీ ఇస్తూ సామాజిక కార్యకర్త, న్యాయవాది రవి బలపరిచి తనను జడ్పిటిసి ఎన్నికలలో ఆదరించాలని, ఆశీర్వదించి గెలిపించాలని, విజ్ఞప్తి చేశారు. మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ప్రజల్ని అభ్యర్థించారు. నా తల్లి నాకు జన్మ నిస్తే మణుగూరు గడ్డ రాజకీయ జన్మనిచ్చిందని, మీ ఆశీర్వాదం,భిక్షతో గతంలో జెడ్పిటిసిగా ఎక్కడా తలవంపులు లేకుం డా మీరందరూ గర్వపడేలా పని చేశానని గుర్తు చేశారు. ముఖ్యంగా జడ్పిటిసిగా తనను అలాగే మండలంలోని 11 ఎంపీటీసీ స్థానాలకు సామాజిక కార్యకర్త కర్నె రవి బలపరుస్తున్న స్వతంత్ర అభ్యర్థులకు అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. తనతో పాటు స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేస్తున్న వారికి ఓటు వేసే గెలిపిస్తే ప్రభుత్వ పాఠశాల చదివే పిల్లలకు ఫ్రీ బస్సు సౌకర్యం ఏర్పాటు చే స్తామని, ఒంటరి మహిళలు, వితంతు మహిళలకు స్వయం ఉపాధి కోసం శిక్షణ ఇచ్చి కుట్టు మిషన్లు అందించేందుకు కృషి చేస్తామని మణుగూరు అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని స్పష్టం చేశారు.వచ్చే స్థానిక ఎన్నికల్లో మీ బిడ్డలుగా మీ ముందుకు వస్తున్నా జడ్పిటిసిగా తనను ఎంపీటీసీలుగా పోటీ చేస్తున్న స్వతంత్ర అభ్యర్థులను ఆశీర్వదించి గెలిపించాలని ఆఖరిశ్వాస వరకూ మీ కోసం అన్ని విధాలా అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తామని పాల్వంచ దుర్గ పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో జీ.నాగార్జున రెడ్డి,కుంజ.రాము పాల్గొన్నారు.

# సీఎం సహాయనిది పేదలకు వరం

-కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి,మండల అధ్యక్షులు వింజమూరి రాంరెడ్డి

మంచాల సెప్టెంబర్ 29 (తెలంగాణ పత్రిక ):-



సీఎం సహాయనిధి నిరుపేదలకు వరంలాంటిదని దానిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి,మంచాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వింజమూరి రాంరెడ్డి అన్నారు.సోమవారం మంచాల మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 31మంది లబ్దిదారులకు మొత్తం 12 లక్షల 95 వేల 500 రూపాయల సీఎం సహాయనిధి చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో గ్రామాల్లో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని,సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాసంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బైరిక రమాకాంత్ రెడ్డి,చీమల జంగయ్య యాదవ్,ఎడమ నరేందర్ రెడ్డి,జెనిగ వెంకటేష్ యాదవ్,పెర్క మూర్తి,మోహన్ నాయక్,రాందాస్ నాయక్,గుడిమల్ల చంద్రయ్య,మార సురేష్,పాండాల యాదయ్య గౌడ్,చేతాళ్ళ సతీష్,యశమోని శేఖర్,మంతని శివ యాదవ్,పాండాల శ్రీనివాస్,మొగిలి మహేష్,మంతని పరమేష్,కొర్ర రాజ్ కుమార్,శ్రీను నాయక్,లక్ష్మా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఈర్ల రాజు ముదిరాజ్ మున్సిపల్ కార్మికులకు బట్టలు పంపిణీ

పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 29 తెలంగాణ పత్రిక



సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ మండలం బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు ఈర్ల రాజు ముదిరాజ్ పటేల్ గూడలో మున్సిపల్ కార్మికులకు బట్టల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన కొత్తగా నిర్మించిన ఇంటి గృహప్రవేశం కూడా జరిగింది. ఆర్ ఎస్ ఎస్ కేంద్ర కమిటీ పిలుపు మేరకు సామాజిక సమరసత అభియాన్ కూడా నిర్వహించబడింది. ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే కుర్ర సత్యనారాయణ, ఆర్ ఎస్ ఎస్ సీనియర్ నేత ప్రసాద్, బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి పాల్గొన్నారు.మాజీ ఎమ్మెల్యే కుర్ర సత్యనారాయణ మాట్లాడుతూ, ఈర్ల రాజు చేపట్టిన కార్యక్రమం ప్రశంసనీయమని, ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చోట్ల జరగాలని పిలుపునిచ్చారు. ఆయన ఆర్ ఎస్ ఎస్ 60 ఏళ్లుగా సేవలో ఉందని, దేశాభిమానంపై జరుగుతున్న కుట్రల గురించి ఆవేదన వ్యక్తం చేశారు. సామాజిక సమరసత, కులరహిత సమాజ నిర్మాణం అవసరమని, అందరికి సమాన హక్కులు ఉండాలని, కులాభిమానం రాజకీయాలకు పాడుచేసేలా ఉండకూడదని తెలిపారు. దేశాభివృద్ధిలో మోడీ ప్రభుత్వం సాధించిన చర్యలను, పేదలకు ఉచిత బియ్యం, ఆరోగ్య మరియు ప్రమాద భీమా వంటి సేవలను కింద పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు ఎడ్ల రమేష్, రుద్రారం శంకర్, మెట్టు శ్రీధర్ కుమార్ లు ఈర్ల రాజు ముదిరాజ్ ను అభినందించారు. మున్సిపల్ కార్మికులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమం తరువాత హాజరైన వారికి భోజన సౌకర్యం కూడా కల్పించబడింది.

# గ్రామ ప్రజల దాహార్తిని తీర్చిన కేకే

-కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు హమీద్

గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 29





రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని హనుమాన్ నగర్, సీతారాంబజార్, బ్రాహ్మణ వీధి తీవ్ర నీటి ఎద్దడి తోటి ఇబ్బందులు పడుతున్నటువంటి పరిస్థితిని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించి జిల్లా కలెక్టర్ జడ్పీ నిధులతో నాలుగు లక్షల 50 వేల రూపాయలు మంజూరు చేసి మూడు కొత్త బోర్లను వేసి మోటార్లను బిగించడం జరిగింది. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు హమీద్ మాట్లాడుతూ గంభీరావుపేట మండల కేంద్రాన్ని గత రెండు సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ ప్రజల అవసరాలకు అనుగుణంగా నిధులను తీసుకురావడంలో గ్రామ అభివృద్ధి విషయంలో ఎక్కడ రాజీ లేకుండా అధికారులతో నాయకులతో మమేకమై గ్రామాన్ని అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని రానున్న రోజుల్లో గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి పరచడంతో పాటు సంక్షేమ పథకాలను కూడా ప్రతి గడపకు అందే విధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పనిచేస్తున్నారని ముఖ్యంగా ఎక్కడ నీటి ఇబ్బంది ఉన్న సకాలంలో స్పందించి వాటిని పరిష్కరించేటి క్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులైన మేము ముందుంటామని తెలిపారు ఇంత మంచి కార్యక్రమాలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులను రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశం కల్పించి మరింత అభివృద్ధి కోసం తోడ్పాటును అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు ఇట్టి కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏడబోయిన ప్రభాకర్ మాజీ సర్పంచ్ అక్కపెల్లి బాలయ్య, సోషల్ మీడియా వారియర్ గౌరీ శంకర్ నాయకులు పెద్దవేని రాజమల్లయ్య బంగ్లా రాజుగౌడ్,ఎగదండి మహేష్ ,ఆశయ్యగారి రమేష్,లక్కం నాంపల్లి ,ప్రసాద్ ,చంద్రశేఖర్ గౌడ్ పిట్ల బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# లంబాడీలపై జరుగుతున్న అసత్య ప్రచారాన్ని తిప్పి కొట్టాలి

-లంబాడి ఆత్మగౌరవ సభకు హాజరైన, భద్రాద్రి జిల్లా జేఏసీ నాయకులు, లావుడియా ప్రసాద్ నాయక్

కొత్తగూడెం ఆర్ సి సెప్టెంబర్ 29 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఆదివారం లంబాడీల ఆత్మగౌరవ సభ జరిగింది. ఛలో మానుకోట సభకు లంబాడి జేఏసీ నాయకులు పిలుపునివ్వడంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లంబాడి జేఏసీ నాయకులు మద్దతుగా హాజరయ్యారు. కిలోమీటర్ దూరం నుంచి ర్యాలీగా వెళ్లి మానుకోట సభకు సంఘీభావం తెలిపారు. లంబాడీలపై తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న కుట్రను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో మరిన్ని ఉద్యమాలు చేస్తామని చెప్పారు. ఈ సభకు లంబాడి జేఏసీ నాయకులు రాజేష్ నాయక్, రమేష్ నాయక్, బోడ లాలు, జుంకీలాల్, మోహన్ నాయక్, శ్రీనివాస్ నాయక్, పూర్ణచందర్ మంగీలాల్ నాయక్, సక్రు నాయక్, నాగేశ్వరావు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా అధ్యక్ష కార్యదర్శులను ఘనంగా సన్మానించిన

**– టీజేఎంయు మండల అధ్యక్షులు, మరియు నియోజకవర్గ అధ్యక్షులు**

కొత్తగూడెం ఆర్ సి సెప్టెంబర్ 29 (తెలంగాణ పత్రిక )





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని, టీజేఎంయు జిల్లా ఆఫీసు నందు నూతన నూతనంగా నియమించబడిన, అధ్యక్ష కార్యదర్శులను ఘనంగా సన్మానించి, శాలువా తో సత్కరించిన, టీజేఎంయు మండల అధ్యక్షులు మరియు నియోజకవర్గ అధ్యక్షులు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది, ఈ యొక్క కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కొప్పుల రమేష్ ,పాల్గొని మాట్లాడుతూ, తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్ బలోపేతానికి, నా వంతు బాధ్యతగా పనిచేస్తానని, రాష్ట్ర కమిటీ నా మీద నమ్మకం ఉంచి ఈ పదవి ఇచ్చినందుకు, రాష్ట్ర అధ్యక్షులు ఐ ప్రభాకర్, కి మరియు స్టేట్ జనరల్ సెక్రెటరీ, సతీష్ కి, స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్ యాదవ్‌కి, తెలంగాణ స్టేట్ ఈసీ మెంబర్ చామల ప్రవీణ్,కి ధన్యవాదాలు తెలియజేస్తూ, రానున్న రోజుల్లో టీజేఎంయు యూనియన్ ని బలోపేతం చేయడానికి నా వంతు కృషిగా, ప్రతి మండల కేంద్రంలోని, మండల అధ్యక్షులు కార్యదర్శిలతో సంప్రదించి, ఎక్కువమందిని సభ్యులు చేర్పించడంలో నా వంతు, బాధ్యతగా పనిచేస్తానని, జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చినా, జర్నలిస్టుల సమస్యల సాధనకై, వారి సమస్యల పరిష్కారానికి, శక్తి వంచన లేకుండా పనిచేస్తానని, వారికి వచ్చే బెనిఫిట్స్, జర్నలిస్టులకు చేర్చే వరకు, అవి అక్రిడేషన్ కార్డులు, హెల్త్ కార్డులు, బస్సు పాసులు, ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇల్లులు, అదేవిధంగా జర్నలిస్టులపై దాడులపై, జర్నలిస్టులో పై అక్రమ కేసులను, ఎత్తి వేసే వరకు నా వంతు బాధ్యతగా పనిచేస్తానని, రాష్ట్ర నాయకత్వం ఏ పిలుపునిచ్చిన, వారి సూచన మేరకు పనిచేస్తానని, ఈ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తున్నాను, ఈ యొక్క కార్యక్రమంలో, ఉమ్మడి ఖమ్మం జిల్లా కార్యదర్శి, వెంకటేశ్వర్లు, కొత్తగూడెం నియోజకవర్గ అధ్యక్షులు, అపర్ణ, చుంచుపల్లి మండల అధ్యక్షులు, అరుణ్ తేజ, కొత్తగూడెం మండల అధ్యక్షులు, బానోత్ రామ్ నాయక్, చంద్రుగొండ మండల అధ్యక్షులు, లక్ష్మణ్ నాయక్, జూలూరుపాడు మండల కార్యదర్శి, మార్కు, టీజే ఎం యు కమిటీ మెంబర్, రవీందర్, తదితరులు పాల్గొని యొక్క కార్యక్రమం విజయవంతం చేసినారు

# విశ్వకర్మ చైతన్య యాత్ర

చిగురుమామిడి,సెప్టెంబర్29 (తెలంగాణ పత్రిక):



రాజకీయంగా,సామాజికంగా, వృత్తిపరంగా వెనుకబడుతున్న విశ్వకర్మలను చైతన్య పరిచి ప్రభుత్వ పలాలను అందించే దిశగా సాగుతున్న విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో జరుగుతున్న 1500 కిలోమీటర్ల విశ్వకర్మ చైతన్య యాత్ర కరీంనగర్ పట్టణం మీదుగా చిగురుమామిడి మండల కేంద్రానికి చేరుకున్న ఇట్టి కార్యక్రమ కర్తవిశ్వనాధుల పుష్పగిరినీ చిగురుమామిడి మండల అధ్యక్షుడు శ్రీరామోజు రాజ్ కుమార్ తోపాటు మండలంలోని విశ్వకర్మలంతా ఎదుర్కొని స్వాగతిస్తూ ఆయనతో పాటు కాలు కాలు కదుపుతూ మండలంలో పలు గ్రామాల్లో పర్యటిస్తూ విశ్వబ్రాహ్మణుల సాధక బాధకాలు విశ్వబ్రాహ్మణుల హక్కుల కోసం మాట్లాడుతూ కదిలారు. ఇట్టి కార్యక్రమంలో వారు మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణుల కు రాజకీయంగా సామాజికంగా వారికి వచ్చే హక్కులను కల్పించాలని తెలంగాణ ఉద్యమంలో నాటినుండి పోరాడిన మారోజు వీరన్న, ప్రొఫెసర్ జయశంకర్, కాసోజు శ్రీకాంతచారితో పాటు ఎంతో మంది విశ్వకర్మలు పోరాడారు అని గుర్తు చేస్తూ ఇంత పోరాడిన విశ్వకర్మలకు ఇప్పటివరకు ఏ ప్రభుత్వం కూడా తగు న్యాయం చేయలేదని ఇప్పుడైనా విశ్వకర్మలకు రావలసిన రిజర్వేషన్ ప్రకారం రాజకీయంగా ఉద్యోగ పరంగా సామాజికం గా వారికి ఉండే హక్కులను వారికి ఇవ్వాలని అలాగే 50 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్క విశ్వకర్మకు 5000 రూపాయల పింఛన్ ఇవ్వాలని వృత్తి చేసుకునే ప్రతి ఒక్క విశ్వకర్మకు 300 యూనిట్ల ఉచిత కరెంటును ఇవ్వాలని ప్రతి మండల కేంద్రంలో ఒక విశ్వకర్మ పారిశ్రామిక వాడను ఏర్పాటు చేయాలని ఉప్పల్ భగాయితిలో తలపెట్టిన విశ్వకర్మ భవన్ ను పూర్తి చేసి విశ్వకర్మ కార్పొరేషన్ ఏర్పాటు చేసి రెండువేల కోట్ల నిధులతో ఒక చైర్మన్ తోపాటు విశ్వకర్మ సభ్యులను నియమించాలని కోరారు. ఈ కార్యక్రమం లో విశ్వబ్రాహ్మణ సంఘం మండలాధ్యక్షుడు శ్రీరామోజు రాజ్ కుమార్ తో పాటు మండల ప్రధాన కార్యదర్శి గొల్లపెల్లి సదాచారి,గౌరవ అధ్యక్షులు కందారపు మల్లేశం,ఉపాధ్యక్షులు అనువోజు బాల కృష్ణమాచారి, కోశాధికారి గుగ్గిళ్ళ వేణుమాధవ్, విశ్వకర్మ నాయకులు రంగు రాజేందర్, సాంబయ్య, రాజమౌళి, రమేష్ , అనూవోజు చిరంజీవి,పోలోజు వెంకటరమణ, శ్రీరామోజు రాములు, బ్రహ్మచారి, మణికంఠ, రాంపల్లి వెంకటచారి,కందుకూరి లక్ష్మణ్, విశ్వపతి వెంకటేష్, చొప్పదండి సాయి ,గుగ్గిళ్ళ ఆంజనేయులు,చొప్పదండి శ్రీనివాస్,వెంకటరమణ, గొల్లపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కె.ఎస్.ఆర్.జి ఆధ్వర్యంలో ఉత్సాహంగా బతుకమ్మ సంబరాలు

సంగారెడ్డి జిల్లా ,సెప్టెంబర్29 (తెలంగాణ పత్రిక)





సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ పట్టణంలో బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. పెద్ద చెరువు సమీపంలోని సాయిబాబా గుడి ప్రాంగణంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కాటా సునీత రాజేష్ గౌడ్ (కె.ఎస్.ఆర్.జి) సారథ్యంలో జరిగిన ఈ వేడుకలు స్థానికులకు ఉత్సవ వాతావరణాన్ని తీసుకొచ్చాయి. తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించేలా రంగురంగుల పూలమాలలు, ఆకర్షణీయమైన అలంకరణలతో అమీన్పూర్ ప్రాంతం నిండిపోయింది. చిన్నారుల నుండి పెద్దల వరకు అందరూ ఉత్సాహంగా పాల్గొని పాటలు, నృత్యాలతో వేదికను కళకళలాడేలా చేశారు. హాస్యనటి కొమురక్క వినోద ప్రదర్శనతో ప్రేక్షకులు కడుపుబ్బా నవ్వగా, గాయకులు జడల రమేష్, ఖాజీపల్లి భరత్, అఖిల సమిష్టిగా పాడిన బతుకమ్మ గీతాలు, జానపద గీతాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మహిళలు శ్రద్ధగా పూలతో అల్లిన బతుకమ్మలను ప్రదర్శించగా, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. బహుమతులు అందుకున్న మహిళలు ఆనందోత్సాహాలతో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాటా సునీత రాజేష్ గౌడ్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ స్త్రీ శక్తికి ప్రతీక. సాంప్రదాయాన్ని కాపాడుకుంటూ, తరతరాలకు ఈ పండుగను పరిచయం చేయడం మనందరి బాధ్యత. ప్రపంచ వ్యాప్తంగా తెలంగాణ సంస్కృతి వైభవం ప్రతిధ్వనించేలా బతుకమ్మ గుర్తింపు తెచ్చుకుంది అని పేర్కొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్యను పెంచాలి

**– వైద్య ఆరోగ్యశాఖ పని తీరు పై సంబంధిత**
**– అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ 29 ( తెలంగాణ పత్రిక )



ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్యను పెంచాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షఅన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో వైద్య ఆరోగ్యశాఖ పని తీరు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,ఆశా కార్యకర్తల ద్వారా ప్రసవానికి దగ్గర గా ఉన్న గర్భిణీ మహిళలను ఫాలో అప్ చేస్తూ ప్రభుత్వ ఆసుపత్రులలో అధికంగా ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రెగ్నెన్సీ గుర్తింపు నుంచి ప్రసూతి వరకు అన్ని దశలలో ప్రభుత్వ వైద్య సహాయం పొందాలని, ఏ.ఎన్.సి రిజిస్ట్రేషన్, టీకాలు 100% జరిగేలా చూడాలన్నారు. ఆర్.బి.ఎస్.కే బృందాల పనితీరును పర్యవేక్షించాలని , పాఠశాలలను నిరంతరం తనిఖీ చేస్తూ పిల్లల ఆరోగ్య స్థితి గతులను రెగ్యులర్ గా చెక్ చేయాలని, అవసరమైన వారికి వైద్య చికిత్సలు అందజేయాలని ఎన్.సి.డీ స్క్రీనింగ్ ప్రతి హెల్త్ సెంటర్ పరిధిలో పక్కాగా జరగాలని అన్నారు. నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు టీవీ అనుమానితులను గుర్తించి నిర్ధారణ పరీక్షలు చేయాలని అన్నారు. సబ్ సెంటర్ నిర్మాణ మరమ్మత్తు పనులు సకాలంలో పూర్తి కావాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వాణి శ్రీ, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అగ్రహారం జోడు ఆంజనేయస్వామి ఆలయాన్ని దర్శించుకున్న వేములవాడ ఆలయ ఈవో

వేములవాడ, సెప్టెంబర్,29, తెలంగాణ పత్రిక.



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఈవో ఎల్. రమాదేవి అగ్రహారం జోడు ఆంజనేయ స్వామి ఆలయా న్ని దర్శించు కున్నారు. ఈ సందర్భంగా ఆమె ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం, ఆలయ అర్చకులు రమాదేవికి వేదోక్త ఆశీర్వచనం అందజేశారు. ఈవో వెంట దేవస్థానం పర్యవేక్షకులు శ్రీ విజయ్, అకౌంట్స్ అడ్వైజర్ శ్రీ ఆగమ రావు గారు ఉన్నారు.

## నూతనంగా గ్రూప్ 1,గ్రూప్ 2 ఉద్యోగాలు సాధించిన వారికి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 29 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించిందని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు తెలిపారు. ఖమ్మం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రూప్ 1,గ్రూప్ 2 ఉద్యోగం సాధించిన వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. గత పదేళ్ల BRS పాలనలో నిరుద్యోగుల కోసం ఒక్క నోటిఫికేషన్ విడుదల చేయలేదని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 19 నెలల్లోనే అనేక మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించిందని ఆయన చెప్పారు. కేటీఆర్ గ్రూప్ ఒన్ ఉద్యోగాలు డబ్బులు తీసుకుని ఇచ్చారని గ్రూప్ 1 ఉద్యోగులను కించపరిచే విధంగా మాట్లాడుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. కష్టపడి ఉద్యోగం సాధించిన వారి పట్ల BRS నాయకులు ఆ విధంగా మాట్లాడటం సిగ్గుచేటని ఆయన మండిపడ్డారు. గ్రూప్ 1 గ్రూప్ 2 సాధించిన ఉద్యోగుల కు వారి తల్లిదండ్రులకు కేటీఆర్ బేషరతుగా క్షమాపణ చెప్పాలని రాయల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు.నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం పై ఆయన హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మరియు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి,రాష్ట్ర మంత్రి వర్గానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## బాధితుల సమస్యలకు న్యాయం జరిగేలా చర్యలు

**– జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్.**



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబరు 29

ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 12 మంది అర్జీదారులతో ఎస్పీ అశోక్ కుమార్ స్వయంగా కలసి వారి సమస్యల ను తెలుసుకున్నారు. సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, ఫిర్యాదుల పూర్తి వివరాలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. గ్రీవెన్స్ డే లో వచ్చే ఫిర్యాదులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడంతో పాటు పెండింగులో లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

## శ్రీ విజయ కృష్ణ దీపావళి మందుల షాపు ఘన ప్రారంభం.





కోదాడ : సెప్టెంబర్ 29 (తెలంగాణ పత్రిక)

నూతనంగా ఏర్పాటు చేసినటువంటి శ్రీ విజయ కృష్ణ దీపావళి మందుల షాపు ను హుజూర్నగర్ రోడ్ ఫ్లైఓవర్ వద్ద ఏర్పాటు చేసినటువంటి షాపు ను ప్రారంభించడానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్నటువంటి డాక్టర్ జాస్తి సుబ్బా రావు, టీపీసీసీ డెలిగేట్ లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో అడ్వకేట్ కొండల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కాటంరెడ్డి ప్రసాద్ రెడ్డి, వీరారెడ్డి, నజీర్, శివ, ఇఫ్రాన్, ఉపేందర్ తదితరులు షాప్ యజమాన్యం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో దివ్యంగురాలి మృతి

- అంత్య క్రియలకు గ్రామస్తుల చందా
- రూ.5 వేల ఆర్థిక సాయం చేసిన హరీశ్
- రూ.5 వేల ఆర్థిక సాయం పంపిన వంగ రాజేశ్వర్ రెడ్డి



నంగునూరు, సెప్టెంబరు 29(తెలంగాణ పత్రిక):

సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం సిద్ధన్నపేటలో కొంకటి బాబాయి అనే యువతి అనారోగ్యంతో మృతి చెందింది. వికలాంగురాలైన బాబాయిని ఆమె తల్లిదండ్రులు కొంకటి కనకయ్య, కనకవ్వ తమ పేదరికాన్ని లెక్క చేయకుండా కంటికి రెప్పలా కాపాడుకున్నారు. అనారోగ్యానికి గురైన బాబాయిని రక్షించు కునేందుకు తల్లిదండ్రులు నిరంతరం శ్రమించారు. అయినా ఫలితం లేకపోవడంతో శనివారం బాబాయి మృతి చెందింది. కనకయ్య కుటుంబ పరిస్థితి తెలిసి గ్రామస్థులు తలా కొంత చందాలు వేసుకుని అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు ఆదివారం రూ. 5 ఆర్థిక సాయం అందించారు. ఈ డబ్బులను గ్రామ బీ ఆర్ ఎస్ నాయకులు కనకయ్య దంపతులకు అందించారు. విషయం తెలిసిన యువ పారిశ్రామికవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి సోమవారం రూ. 5 వేల ఆర్థిక సాయం పంపించారు. ఈ డబ్బులను సిద్ధన్నపేట మాజీ సర్పంచులు సంగు పురేందర్, సంగు శోభ సోమవారం బాబాయి తల్లి కొంకటి కనకవ్వ కు అందించారు. ఈ కార్యక్రమంలో అనరాజుల సంతోష్, దేవులపల్లి వెంకట్, అబ్బయ్య, గౌరబోయిన ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సాహితీ కిరీటి పురస్కారం అందుకున్న రమేశ్



నంగునూరు, సెప్టెంబరు 29(తెలంగాణ పత్రిక):

సిద్ధిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రానికి చెందిన కవి రచయిత దేవులపల్లి రమేశ్ జాతీయ సాహితీ కిరీటి పురస్కారం అందుకున్నారు. హైదరాబాద్ లోని బిర్లా ఆడిటోరియంలో సోమవారం జరిగిన శ్రీశ్రీ కళా వేదిక పట్టాభిషేక మహోత్సవం సందర్భంగా శ్రీశ్రీ కళా వేదిక, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కత్తి మండ ప్రతాప్, జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరీభూషణం, యువజన అధ్యక్షుడు గరిమెళ్ళ రాజేంద్రప్రసాద్, చేతుల మీదుగా ఈ పురస్కారం అందుకున్నారు. ఎంజేపీ బీసీ గురుకుల పాఠశాలలో తెలుగు అతిధి ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న దేవులపల్లి రమేశ్ సాహిత్య సేవలు అందిస్తున్నందుకు జాతీయ సాహితీ కిరీటి పురస్కారంతో సన్మానించారు. ఈ సందర్భంగా రచయిత దేవులపల్లి రమేశ్, మాట్లాడుతూ తెలుగు భాషను కాపాడుకోవాల్సిన బాధ్యత తెలుగు వారందరి మీద ఉందని చెప్పారు. జాతీయ స్థాయిలో సాహితీ కిరీటి పురస్కారం ఇచ్చినందుకు సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగ్య లక్ష్మి, నూక సంపత్ కుమార్, సతీశ్, విజయ్ కుమార్, కరుణాకర్, కవులు, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి ఉత్తమ ఇన్నోవేటివ్ టీచర్ అవార్డు పొందిన గిరిబాబు

నంగునూరు, సెప్టెంబరు 29(తెలంగాణ పత్రిక):




సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం సిద్ధన్నపేటకు చెందిన దేవులపల్లి గిరిబాబు ఉత్తమ ఇన్నోవేటివ్ టీచర్ అవార్డు అందుకున్నారు. గిరిబాబు సిద్ధిపేట జిల్లా కొమురవెల్లి మండలం గురువన్నపేట ప్రాథమిక పాఠశాలలో ఎస్జీటీ గా పని చేస్తున్నారు. యూట్యూబ్ వీడియోల ద్వారా గిరిబాబు బోధనను వీక్షించిన జటాధర ఎడ్యుకేషనల్ టెక్నాలజీ సంస్థ రాష్ట్ర స్థాయి ఇన్నోవేటివ్ టీచర్ అవార్డుకు ఎంపిక చేసింది. సోమవారం సికింద్రాబాద్ లోని హరిహర కళా భవన్ లో నిర్వహించిన కార్యక్రమంలో జటాధర ఎడ్యుకేషనల్ టెక్నాలజీ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీ అరుణ్ కుమార్ చేతుల మీదుగా గిరిబాబు ఈ అవార్డు అందించారు. ప్రశాంసా పత్రం, రూ. 5 వేల నగదు పురస్కారం అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా జటాధర ఎడ్యుకేషనల్ టెక్నాలజీ ప్రాజెక్టు డైరెక్టర్ అరుణ్ కుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత పేద విద్యార్థుల కోసం వినూత్న రీతిలో విద్యా బోధన చేయడమే కాక నిరంతరం విద్యార్థుల శ్రేయస్సు కోసం కృషి చేస్తున్నందుకు గిరిబాబును ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు తెలిపారు. అవార్డు అందుకున్న గిరిబాబు మాట్లాడుతూ ఈ అవార్డు తనకు మరింత బాధ్యతను పెంచిందని చెప్పారు. పేద విద్యార్థుల అభ్యసనాన్ని పెంచేందుకు మరింత కృషి చేస్తానని చెప్పారు.

## మాదిగ సామాజిక వర్గానికి రాజకీయ పార్టీలు అవకాశం కల్పించాలి

- ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి శనిగరపు నరేష్ వర్మ

గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 29



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి శనిగరపు నరేష్ వర్మ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తూ మండల కేంద్రంలో ఎంపీటీసీ వ్యవస్థ ఏర్పడిన కాలం నుండి ఇప్పటి వరకు కాంగ్రెస్,బిజెపి,టిడిపిలు ఎంపీటీసీగా మాదిగ సామాజిక వర్గానికి అవకాశం కల్పించలేక పోయాయి అన్ని రాజకీయ పార్టీలలో మాదిగలు మూడు నాలుగు దశబ్దలుగా క్రియాశీలంగా పని చేసిన మమ్మల్ని ఓటు బ్యాంకుగా వాడుకొని మోసం చేశాయి తప్ప కనీసం ఒక్క ఎంపీటీసీ బిఫామ్ కూడ ఇవ్వలేకపోయాయి, ఒకే ఒక్కసారి గత టిఆర్ యస్ ప్రస్తుత బిఆర్ఎస్ తప్ప ఈ దశబ్ద కాలం అధికారం లో ఉన్న పార్టీలు మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఎ ఒక్కరిని కూడ పార్టీ పదవులలో మండల స్థాయిలో గుర్తింపు ఇవ్వలేదు రాజకీయ పార్టీలకు స్థానికంగా ఉండే మండల జిల్లా నాయకత్వంకు ఈ విషయం తెలియదా లేక మాదిగ సామాజిక వర్గం పై వివక్షతన ఒక్కసారి మీరు ఆత్మ పరిశీలన చేసుకోండి ఎ ఒక్క పార్టీ కూడ మాదిగలకు ఇప్పటివరకు తగిన గుర్తింపు ఇచ్చి రాజకీయంగా మా వర్గాన్ని అభివృద్ధి లో నడుపలేకపోయాయి పార్టీలు, నాయకులు ఓటు బ్యాంకుగా వాడుకుని ప్రతిసారి బిఫామ్ ఇస్తామని మోసం చేస్తూ వస్తున్నాయి ఇన్నాళ్లు రాజకీయంగా లబ్దిపొందిన వారికి సమానంగా మా జనాభా ఉన్న ఎలాంటి అవకాశాన్ని పొందలేకపోయాం ఇప్పటికైనా రాజకీయ పార్టీలు చిత్తశుద్ధి తో అలోచించి మాదిగలకు అవకాశం ఇచ్చి రాజకీయంగా జాతి అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని లేనిచో రాబోయే స్థానిక సంస్థ ఎన్నికలలో మాదిగల సత్తా ఏంటో చూపిస్తామని హెచ్చరించారు పార్టీలలో ఇప్పటి వరకు కేవలం గ్రామ స్థాయి వరకు మాత్రమే గుర్తింపు పొంది పని చేసిన నామాదిగ నాయకులారా ఒక్కసారి ఆలోసించండి మీ స్థాయి ఏంటో పార్టీలో ఈ సారి మీ పార్టీలలో మీకు అవకాశం కల్పించకుంటే మరో ఇతర పార్టీ మన వర్గానికి అవకాశం కల్పిస్తే మీరు జాతి బిడ్డాగా ఆ నాయకున్ని గెలుపుకోసం కచ్చితంగా పని చెయ్యాలి జాతి ఐక్యత ను కాపాడు కోవాలని పిలుపునిచ్చారు.

## మాకు రేషన్ కార్డు ఇప్పించండి సారు

- గత మూడు నెలల నుండి చెప్పులు అరిగేలా తిరుగుతున్నామయ్యా
- జామిడి గ్రామం చిట్యాల కళ్యాణి మహేందర్

తెలంగాణ పత్రిక- బోథ్ ప్రతినిధి-సెప్టెంబర్ 29:-





అదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం లోని జామిడీ గ్రామానికి చెందిన చిట్యాల శ్రీమతి కళ్యాణి మహేందర్ అను వ్యక్తి ఈయనకు ముగ్గురు పిల్లలు అయితే ప్రజా ప్రభుత్వం ఏర్పడిన కాంగ్రెస్ పాలనలో కొత్త రేషన్ కార్డులు జారీ ప్రక్రియ కొనసాగేటప్పుడు అనగా గత మూడు నెలల క్రితం బాధితురాలు చిట్యాల కళ్యాణి మహేందర్ ఇచ్చోడ మండలంలోని స్థానిక మీసేవ సెంటర్ దరఖాస్తు చేసుకోవడం జరిగింది. కాగా చేసుకున్న తర్వాత గత నెల ఆగస్టులో ముఖ్యమంత్రి చేతుల మీదుగా విడుదలైన రేషన్ కార్డు అర్హులకు రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగింది. కాగా వీరు అప్లై చేసిన రెండు నెలల నుండి తాసిల్దార్ కార్యాలయంలో పెండింగ్లో ఉందని చూపించడం జరిగిందని కాగా దీనికి గల కారణాలు ఏమో తెలుసుకోవాలని మరి నా యొక్క తప్పిదాలు ఏమైనా ఉన్నాయా. అని పలుమార్లు ఎమ్మార్వో కార్యాలయంలో చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగిన ఎలాంటి ఫలితం కనిపించలేదని అధికారుల ను అడిగితే ఏమో మీ ఫైలు ఎక్కడుందో దాన్ని వెతికేయంత మా దగ్గర సమయం లేదని మధ్య పెడుతూ తిరస్కరిస్తూ పంపేవారు.. మరి అందులో కొందరు మీ ఫైల్ దొరకదు ఇక మీరు ఎక్కడైతే అప్లై చేశారో అక్కడినుండి ఒక సెట్ అప్లై కాపీలను తీసుకురండి పలుమార్లు పిచుకోవడం జరిగిందని బాధితురాలు కళ్యాణి యొక్క సోదరుడు బలే కార్తీక్ కుమార్ ఎమ్మార్వో కార్యాలయంలో రికార్డ్ అసిస్టెంట్లను. కంప్యూటర్. ఆపరేటర్ లకు మొర పెట్టుకున్నా గాని పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా దీనిపైన డిప్యూటీ తాసిల్దార్ జాదవ్ రమేష్ స్పందించి ఆయనకు న్యాయం కలిగేలా చూస్తానని హామీ ఇచ్చారు.. దీనిపైన బాధితురాలు సారు గత మూడు నెలల నుండి ఈ కార్యాలయంలో చుట్టూ తిరిగాము సారు జరా మమ్మల్ని సూడూరి సారు మా బాధ వినండి అంటూ ఎందరో మంది బాధితులు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. ఇందులో కొంతమంది దీనిని దళారీల వ్యవస్థగా మార్చారని స్థానికులు పేర్కొంటున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు దీని పైన ప్రత్యేక దృష్టి సారించాలని ఇచ్చోడ ప్రజలు కోరుకుంటున్నారు..

## కాంగ్రెస్ ఇచ్చిన అమలు కానీ హామీల పై పోస్ట్ కార్డ్ ఉద్యమం

- విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు,మాజీ జెడ్పి చైర్ పర్సన్ దావ వసంత.

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 29



జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో పాల్గొన్న జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్.ఈ సందర్భంగా కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మాట్లాడు తూ జిల్లా ప్రజలకు, మహిళ సోదరిమనుల కు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు. బి ఆర్ యస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఇచ్చిన అమలు కానీ హామీల పై బి ఆర్ యస్ పార్టీ ఇంటింటికి పోస్ట్ కార్డు ఉద్యమం.మహిళలకు పెద్ద పండుగ బతుకమ్మ. కేసీఆర్ హయాంలో బతుకమ్మ పండుగకు చీరలు అందించేవారని,ఇప్పుడు 800రూపాయల ఇందిరమ్మ చీరలు మహిళలకు ఇస్తామన్నారు దాని ఊసే లేదు .4000పెన్షన్ చేస్తా అని, రైతుల ను గోస పెట్టుడు.. ఢిల్లీకి సంచులు మోసుడు,తెలంగాణకు తండ్రి లాంటి కేసీఆర్ని తిట్టడం,పిచ్చి మాటలు బంద్ చెయ్. ప్రజలను మోసం చేస్తేనే ఓట్లు వస్తాయని నీవే చెప్పినవ్, అందుకే ప్రజలు ఇప్పుడు అన్ని గమనిస్తు న్నారు.దావ వసంత సురేష్ మాట్లాడుతూ నేను మాట్లాడిన మాటలు వార్తలు రాకుండ జగిత్యాల స్థానిక నాయకులు మీడియా యాజమాన్యం తో ఒత్తిడి తీసుకువచ్చి వార్తలు వేయద్దు అని చెప్పడన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను. మీడియా సమాజానికి 4వ స్తంభం అని అన్నారు.మార్పు మార్పు అని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి బతుకమ్మ పండుగకు ఇస్తామన్నా చీరలు ఏవి.మహిళ సంఘాలకు ఇవ్వలేదు.రేషన్ కార్డు ఉన్న అర్హులైన మహిళలకు బతుకమ్మ చీరలు ఇవ్వాలి. తులం బంగారం హామీ ఏమైంది.అన్ని హామీలు మోసమే. మంత్రి సీతక్క మాట్లాడుతూ నేతన్నలు చీరలు తయారు చేయలేదనడం మీ నిర్లక్ష్యనికి నిదర్శనం.స్థానిక ఎన్నికల్లో మీకు బుద్ది చెపుతాము. కేసీఆర్ హయాంలో బీసీ,యస్.సి, యస్.టి మైనారిటీ వర్గాల ప్రజలకు న్యాయం జరిగింది. పార్లమెంట్లో చట్టం తర్వాత సమ న్యాయం, చట్టభద్దత లభించి బి సి లకు న్యాయం జరుగుతుంది. ఈ కార్యక్రమం లో మాజీ కౌన్సిలర్ దేవేందర్ నాయక్, పట్టణ ప్రధాన కార్యదర్శి అల్లాల ఆనంద్ రావు, ఉపాధ్యక్షులు వొళ్లెం మల్లేశం, జగిత్యాల రూరల్, అర్బన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డివైడర్ ని ఢీకొని కంటైనర్ బోల్తా




ఏన్కూర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 29:

ఏన్కూర్ మండల పరిధిలో ప్రధాన రహదారి కొత్తగూడెం నుండి ఖమ్మం వెళ్తున్న కంటైనర్ వాహనం సోమవారం తెల్లవారుజామున డివైడర్ ఢీ కొట్టి అదుపుతప్పి బోల్తా పడింది. డివైడర్ ను ఢీకొట్టిన ప్రమాదాలు తరచు జరుగుతూనే ఉన్నాయి. ఆర్ అండ్ బి అధికారులు ప్రమాదాలు జరగకుండా హెచ్చరిక బోర్డులు గాని రేడియం స్టిక్కర్లు గాని డివైడర్ స్టార్టింగ్లో మార్చలేదు. వాహనాలు డివైడర్ ఢీకొన్న ప్రమాదాలలో వాహనదారులు గతంలో మరణించడం జరిగింది. అయినా కానీ హెచ్చరిక బోర్డులు లేకపోవడంతో ఈ ప్రమాదం జరిగింది తక్షణమే ప్రమాదం హెచ్చరిక బోర్డులు డివైడర్ సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి అధికారులను వాహనదారులు మరియు గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

## రవి స్మార్ట్ కట్స్ షాప్ ను ప్రారంభించిన సూరంపల్లి



సెప్టెంబర్ 29 కొణిజర్ల (తెలంగాణ పత్రిక)



కొణిజర్ల మండల కేంద్రంలోని బస్వా పురం రోడ్డు డిసిసి బ్యాంక్ ఎదురు గా నూతనం గా ఏర్పాటు చేసిన రవి స్మార్ట్ కట్స్ బార్బర్ షాపును కొనిజర్ల మాజీ సర్పంచ్ సూరంపల్లి రామారావు ప్రారం భించారు ఈ కార్యక్రమంలో సూరంపల్లి మాట్లాడుతూ హెయిర్ కటింగ్ తో ప్రజల కు కస్టమర్లకు అతి చేరువలో కస్టమర్లను ఆకట్టుకునే విధంగా తమ పని తనాన్ని కొనసాగించాలని సూరంపల్లి కోరారు ఈ కార్యక్రమంలో రవి స్మార్ట్ కట్స్ బార్బర్ షాప్ షాపు ప్రోప్రైటర్ వేముల ముత్తయ్య, కొల్లిపాక పుల్లారావు, గణేష్, తిరుపతిరావు, కృష్ణ, బబ్లు, లక్ష్మీనరసమ్మ, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు

# బొప్పన చెరువు కట్ట మైసమ్మ ఆలయంలో దసరా నవరాత్రి ఉత్సవాలు

**- సరస్వతీ దేవి అవతారంలో దర్శనమిచ్చిన బొప్పన చెరువు కట్ట మైసమ్మ**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ సెప్టెంబర్ 29 ( తెలంగాణ పత్రిక )

ఉప్పల్ హెచ్ యం డీఏ లేఅవుట్ లోని బగాయత్ నందు స్వయంభుగా వెలసిన బొప్పన చెరువు కట్ట మైసమ్మ ఆలయంలో ఇంచార్జ్ షామీర్పేట రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో బతుకమ్మ దసరా సందర్భంగా ఏర్పాటు చేసిన దేవి శరన్నవరాత్రులు ఘనంగా జరుగుతున్నయి సోమవారం 8వ రోజు సందర్భంగా అమ్మవారు భక్తులకు సరస్వతి దేవి అవతారంలో దర్శనమిచ్చురు అమ్మవారి పూజ అనంతరం మహిళా భక్తులు ఘనంగా లలిత పారాయణం కుంకుమార్చనలు చేశారు ఆలయ ఇంచార్జ్ రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో పిల్లలకు నోటుబుక్కులను పంపిణీ చేశారు భక్తులకు ఆలయ పూజారి శిర్వ సుమన్ శర్మ ఆశీర్వాదాలు తీర్థ ప్రసాదాలు అందజేశారు సాయిబాబా కాలనీ సంక్షేమ



సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ నియోజకవర్గం ఇన్చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి వచ్చి అమ్మవారికి పూజలు చేసి అన్న ప్రసాద్ వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు అధిక సంఖ్యలో భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారు సాయిబాబా కాలనీ సంక్షేమ సంఘం కమిటీ ముఖ్య అతిథి పరమేశ్వర్ రెడ్డి శాలువతో సన్మానించారు ఆలయ కమిటీ కంచమీది శివయ్య కమ్మ లక్ష్మణ్ శామీర్పేట వినోద్ రెడ్డి



పొట్లూరు ఉపేందర్ బొమ్మల సుధాకర్ మరిపెడగ రమాకాంత్ రెడ్డి ఈగ సంతోష్ పూజల ప్రభాకర్ రెడ్డి గారి సంజీవరెడ్డి చింతల నరసింహారెడ్డి ఏలూరు నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పాతర్లపాడులో ఘనంగా దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 29 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దేవీ నవరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు అమ్మవారిని చండికా దేవి అలంకరణలో భక్తులు దశనార్థం కనిపింది చేశారు శక్తి స్వరూపిణిగా అమ్మవారి ఎర్రని పట్టు వస్త్రాలు బంగారు ఆభరణాలతో కాంతివంతంగా అలంకరించబడి సింహ వాహనంపై ఆరాధనయంగా కూర్చుండబడ్డారు. చేతుల్లో ఖడ్గం త్రిశూలం బేతకాలను ధరించిన రూపం భక్తుల్లో భయా భక్తులను రేకెత్తించింది. దుర్గామాసూరా సంహారిణి నీ తలపించే



ఈ రూపం అడ్డంకులు నివారణ విజయ సాధనకు ప్రతి కాగా పూజారులు వివరించారు ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చండీ హోమం సహస్రనామార్చనలు నిర్వహించారు. ఎర్రని పూలతో చేసిన పూజలు విశేషంగా నిలిచాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తులకు రద్దీ నెలకొంది చండికాదేవి రూపంలో అమ్మవారిని దర్శించడం వలన శత్రు నాశనం ధైర్యం విజయాలు సిద్ధిస్తాయని పురోహితులు చండికాదేవి పూజ యొక్క విశేషాలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో నారాటి శంకర్ అంకతి వెంకన్న యాకలింగం శరత్ భరత్ యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలె సత్యశోధక్ సమాజ్ స్ఫూర్తితో కులరహిత సమాజం కోసం పోరాడుదాం

తెలంగాణ పత్రిక దమ్మపేట సెప్టెంబర్ 29

సీపీఐ(ఎం.ఎల్.) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపూడి రాము పిలుపు. సోమవారం నాడు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సీపీఐ(ఎం.ఎల్.) మాస్ లైన్ దమ్మపేట కమిటీ కమిటీ ఆధ్వర్యంలో జగ్గారం,గండుగలపల్లి గ్రామలలో జరిగిన సదస్సులో సీపీఐ(ఎం.ఎల్.) మాస్ లైన్ జిల్లా కార్య దర్శివర్గ సభ్యులు అమర్లపూడి రాము మాట్లాడుతు. సమాజం రాకెట్ యుగంలోకి వెళ్లిన ఇంకా దేశంలో కులం పీడన దాని ఆనవాళ్లు ఇంకా భారతదేశంలో కొనసాగడం సిగ్గుచేటుఅని అన్నారు. ఉన్నత కులాలుగా చెప్పుకుంటున్న వారు తమ పేర్ల వెనకాల తోకలు తగిలించుకుంటే, కుల పీడితులు సహితం కులం తోకల్ని తగిలించుకోవడం కులం పోకుండా చేయడమేనన్నారు. ప్రభుత్వాలు సహితం ఓట్ల కోసం కుల రాజకీయాలకు పూనుకుంటుదని ఆయన ఎద్దేవా చేశారు. రాజకీయ,కుల ఉచ్చులో పేదలు, శ్రమ జీవులు పడకూడదని అన్నారు. బ్రాహ్మణిజంలో



బ్రాహ్మణులు తమ పబ్బం గడపడానికి కులం ను బలోపేతం చేయడానికి మనువాదంను ఎత్తుకున్నారని అన్నారు. బిజెపి సహితం అగ్రవర్ణాల పక్షం నిలబడి మనువాదంను అమలు చేయడానికి పూనుకొంటునదని అన్నారు. కేంద్రంలో బిజెపి అనుసరిస్తున్న కుల ఉన్మాదంకు వ్యతిరేకంగా పోరాడవల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని అన్నారు. కులరక్కసిని తరిమి వేయడానికి ప్రధానంగా యువత ముందు వరసలో కంకణ బద్ధులు కావాలి అని ఆయన యువతకు పిలుపుని ఇచ్చారు కేంద్ర, రాష్ట్రాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు దేశ ప్రజలపై చేస్తున్న దోపిడిని ప్రధానంగా కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న హిందూ మతోన్మాద పాసిజానికి వ్యతిరేకంగా ఆలోచించనియకుండా కుల సంఘాల పేరుతోటి రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు పాలక ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ప్రజలందరూ ఉద్యమించినప్పుడే కుల రక్కసి కోరల నుండి దేశ ప్రజలు విముక్తి చెందాలంటే జ్యోతిరావు పూలే స్థాపించిన సత్యశోధక సమాజ్ కుల నిర్మూలనకై పోరాడాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పిలుపునిస్తోందని అన్నారు. కార్యక్రమంలో సీపీఐ (ఎం.ఎల్.) మాస్ లైన్ జిల్లా నాయకురాలు తొడం దుర్గమ్మ, మండల కార్యదర్శి కుర్సం ముత్యాలరావు, మండల నాయకులు వగ్గేల ప్రసాద్, కిసరి వెంకటేష్, బండి ఆదినారాయణ, వంక మోహన్ రావు, సోయం మురళి, కొరస ప్రభుదాస్, నేరెళ్ల లక్ష్మయ్య, ఇంటికి ఈదమ్మ, మడివి పద్మ, నాగమ్మ, ఇంటికి రాజులు, తదితరులు పాల్గొన్నారు.

# సద్దుల బతుకమ్మకు భారీ ఏర్పాట్లు కార్పొరేటర్ బన్నాల

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ సెప్టెంబర్ 29 ( తెలంగాణ పత్రిక )

చిల్కానగర్ డివిజన్లోని బ్యాంక్ కాలనీలోనీ బతుకమ్మ పార్కులో సద్దుల బతుకమ్మకు చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ జిహెచ్ఎంసి హార్టికల్చర్ డిపార్ట్మెంట్ అధికారులతో కలిసి సద్దుల బతుకమ్మ ఏర్పాట్లను పరిశీలించారు అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ బ్యాంక్ కాలనీ బతుకమ్మ పార్కులో ప్రజలకు సద్దుల బతుకమ్మకు అన్ని ఏర్పాట్లు చేశామని సంపుకు మరియు విగ్రహాలకు నూతన పెయింటింగ్ ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ ద్వారా లైట్స్ అదేవిధంగా



సంపులలో నీళ్లను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. బీరప్ప గడ్డ నుండి చుట్టుపక్కల 25 కాలనీల ప్రజలు బతుకమ్మ సంబరాలు పెద్ద ఎత్తునపార్కులో జరుగుతాయని అన్నారు కార్యక్రమంలో డి ఈ వెన్నెల గౌడ్ ఏ ఈ రాధిక వర్క్ ఇన్స్పెక్టర్



కేదార్ హార్టికల్చర్ డిపార్ట్మెంట్ సూపర్వైజర్ బాలు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఉద్యమ నాయకులు ఎదుల కొండల్ రెడ్డి, కోకొండ జగన్, మాస శేఖర్, బంటి మొదలగువారు పాల్గొన్నారు

# రెండో దశ మెట్రో రద్దు పై బిఆర్ఎస్ శ్రేణుల ధర్నా

**- కొమిరి శెట్టి సాయిబాబాను అరెస్ట్ చేసిన గచ్చిబౌలి పోలీసులు.**

శేర్లింగంపల్లి నియోజక వర్గం తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 29.

రెండో దశ మెట్రో రద్దు చేసినందుకు నిరసనగా రెండో దశ మెట్రో శిలా ఫలకం వద్ద భారీగా బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి నిరసన తెలియజేసిన శేరి లింగంపల్లి సీనియర్ నాయకులు మరియు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీ కొమిరిశెట్టి సాయి బాబా అందుకు గాను శ్రీ సాయిబాబా ని అరెస్ట్ చేసిన పోలీస్ డిపార్ట్మెంట్. అరెస్ట్ చేసి గచ్చిబౌలి పోలీస్ స్టేషన్కు తరలించడం జరిగింది. అనంతరం శ్రీ సాయిబాబా మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్ మరియు వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎన్నో ఆశలతో



ఐటీ కారిడర్ నుండి మా ప్రాంతం ద్వారా శంషాబాద్ ఎయిర్పోర్ట్కు సౌకర్యాన్ని కల్పించారు దీని ద్వారా అనేక ప్రాంతాలకు మా ప్రాంతానికి మెట్రో ద్వారా ప్రయాణం సులభంగా మారుతుంది అని ఆశ పడ్డాము. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నాలెడ్జి సిటీ నుండి ఫైనాన్సియల్ డిస్ట్రిక్ట్ మీదుగా కోకాపేట్ నీయోపోలీస్ వరకు మాత్రమే ప్రతిపాదించడం విడ్డురం. అదే ఎయిర్పోర్ట్కు సౌకర్యం కల్పించాలని నిరసన తెలియజేస్తున్నాము. మళ్ళీ వచ్చేది మా బిఆర్ఎస్ ప్రభుత్వమే మా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పాత రూట్ లోనే మెట్రో రైలు సౌకర్యాన్ని కల్పించేలా చేస్తాం. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తొగుట నూతన తహశీల్దార్ గా సమీర్ అహ్మద్ ఖాన్



దుబ్బాక, సెప్టెంబర్29 (తెలంగాణ పత్రిక):

తొగుట మండల తహశీల్దార్గా విధులు నిర్వహించిన శ్రీకాంత్ బదిలీపై బెజ్జంకి వెళ్ళారు. కొహెడ మండల తహశీల్దార్గా విధులు నిర్వహించిన సమీర్ అహ్మద్ ఖాన్ బదిలీ పై తొగుట మండల నూతన తహశీల్దార్ గా సోమవారం బాధ్యతలు చేపట్టారు. కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికి, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ఎల్లప్పుడూ మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ, ఎలాంటి సమస్యలు ఉన్నా పరిష్కారం చేసి రైతులు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి డిటి అశోక్ రాజు, ఎఎస్ఓ శంకర్, జూనియర్ సహాయకులు భానుచందర్, రికార్డు అసిస్టెంట్ సందీప్, రమేష్, గ్రామ పాలన అధికారులు కమలాకర్, బాలయ్య, సుజాత, వెంకటేశం, నవీన్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరిపై దుర్గామాత ఆశీస్సులు ఉండాలి : డాక్టర్ సత్యంశ్రీరంగం



కూకట్పల్లి సెప్టెంబర్ 29 (తెలంగాణ పత్రిక)

దేవి శరన్నవరాత్రులు సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గంలోని పలు ఉత్సవ కమిటీ ఆహ్వానాల మేరకు భువనేశ్వరి సమేత ద్వాదశ జోతిర్లింగాల దేవాలయం, పలు మండపాలలో ఏర్పాటు చేసిన దుర్గమాత అమ్మవారిని టీపీసీసీ అధికార ప్రతినిధి డాక్టర్ సత్యంశ్రీరంగం దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమంలో సత్యంశ్రీరంగం చేతులమీదుగా భక్తులకు అన్నప్రసాదాలు వడ్డించారు. ఈ కార్యక్రమంలో బిబ్లాక్ అధ్యక్షులు తూము వేణు, డివిజన్ అధ్యక్షులు మధుగౌడ్, చౌదరి కృష్ణరాజ్ పుత్, మహేష్, సప్పిడి భాస్కర్, ఆలయ కమిటీ సభ్యులు శ్రీకాంత్ ముదిరాజ్, ఈవో సతీష్, సుంకన్న, మస్తాన్ రెడ్డి, తిరుపతయ్య, రవి ముదిరాజ్, అంజిరెడ్డి, యుగేందర్, సత్యంయాదవ్, పవన్, జిబిన్, స్థానిక నాయకులు, కాలనీవాసులు, పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా కాశిమళ్ళ వెంకటేశ్వర్లు (మున్నాభాయ్) ప్రమాణ స్వీకారం

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 29 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కొనిజర్ల వాస్తవ్యులు కాశీమల్ల వెంకటేశ్వర్లు (మున్నాభాయ్) వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్గా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో కాశిమళ్ళ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నాకు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా అవకాశాన్ని కల్పించిన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కకు, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్కు డిసిసి అధ్యక్షులు వాళ్ల దుర్గ ప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు కి, కొనిజర్ల మాజీ సర్పంచ్ ఎల్డిఎం కన్వీనర్ సూరంపల్లి రామారావులకు కృత జ్ఞతలు ధన్యవాదములు తెలియజేశారు. వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్గా బోల్ల గంగారావు చైర్మన్గా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో బొర్రా రాజశేఖర్, సూతకాని జైపాల్, కొనకంచి మోషే, మాల మహానాడు రాష్ట్ర ప్రధాన అధికార ప్రతినిధి ముడుసుజాకబ్ జిల్లా అధ్యక్షుడు అధ్యక్షుడు కొర్లపాటి చిరంజీవి కొర్లపాటి చిరంజీవి జిల్లా ప్రధాన కార్యదర్శిపేరం మల్లయ్య జిల్లా ఉపాధ్యక్షుడు కరాటే వేణుతదితరులు పాల్గొన్నారు.

## నంగునూరు తాహశీల్దార్గా మాధవి

నంగునూరు, సెప్టెంబర్ 29(తెలంగాణ పత్రిక):



నంగునూరు మండలం తహశీల్దారుగా టి.మాధవి ఆదివారం విధుల్లో చేరారు. నంగునూరు తహశీల్దారుగా పనిచేస్తున్న సరిత మర్కుక్ మండలానికి బదిలీ అయ్యారు. నారాయణరావు పేటలో డిప్యూటీ తహశీల్దార్ పని చేస్తున్న మాధవికి నంగునూరు తహశీల్దార్ గా పూర్తి బాధ్యతలు అప్పగిస్తూ సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో నంగునూరు తహ శీల్దార్ కార్యాలయంలో ఆదివారం తహశీల్దార్గా మాధవి బాధ్యతలు స్వీకరించారు. నూతన తహశీల్దార్ కు ఆర్ఐ లు పయ్యావుల లింగం, జయ సూర్య,కార్యాలయ సిబ్బంది, కంప్యూటర్ ఆపరేటర్లు నూతన తహశీల్దార్ కు శుభాకాంక్షలు తెలిపారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం

## ఎల్లమ్మ పోచమ్మ ఆలయంలో కాంక్రీట్ వర్క్ చేయించిన వైయస్సార్ ట్రస్ట్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ సెప్టెంబర్ 29 ( తెలంగాణ పత్రిక )

వైయస్సార్ ట్రస్టు వారి సౌజన్యంతో పోచారం అన్నా నగర్ కాలనిలో మాజి ఎంపీపి, బిజెపి కాంటెస్టడ్ ఎమ్మెల్యే ఏనుగు సుదర్శన్ రెడ్డి ఎల్లమ్మ పోచమ్మ అమ్మవార్ల దేవాలయ ప్రాంగణం చుట్టు కాంక్రిటు ఫ్లోరింగ్ చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పోచారం మాజి వార్డు సభ్యులు సామల కోండల్ రెడ్డి, మరియు జనార్ధన్ రెడ్డి, రుద్రాల శ్రీనివాస్ గౌడ్, సోమయ్య, వెంకట్ రెడ్డి, తదితరులు కాలని వాసులు పాల్గొన్నారు.

## మాచర్ల నారాయణరావు దశదిన కార్యక్రమంలో పాల్గొన్న సూరంపల్లి



సెప్టెంబర్ 29 కొనిజర్ల (తెలంగాణ పత్రిక)

కొణిజర్ల గ్రామం వాస్తవ్యులు మాచర్ల నారాయణరావు దశ దిన కర్మకు హాజరై నివాళులు అర్పించిన కొణిజర్ల మాజీ సర్పంచ్ సూరంపల్లి రామారావు, ఈ కార్యక్రమంలో కొణిజర్ల రజక సంఘం అధ్యక్షులు మాచర్ల వెంకట్, రంగ, కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.

## కేకెసి జిల్లా అధ్యక్షులు గా సిహెచ్ విప్లవ కుమార్ పటేల్ నియామకం



(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 29 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

కాంగ్రెస్ పార్టీ అనుబంధ అఖిల భారత అసంఘటిత కార్మికుల ఉద్యోగుల కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులుగా సిహెచ్ విప్లవ కుమార్ పటేల్ ని ఆ సంఘం రాష్ట్ర చైర్మన్ కౌశల్ సమీర్ నియమించడం జరిగింది. అట్టి నియామక పత్రాన్ని రాష్ట్ర కమిటీ కార్యాలయంలో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా విప్లవ కుమార్ పటేల్ మాట్లాడుతూ జిల్లాలో అసంఘటిత కార్మికులు అయిన హమాలీ, ఆటో మోటర్, భవన నిర్మాణ, కాంట్రాక్టు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క జిల్లా మంత్రివర్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తుమ్మల నాగేశ్వరరావు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువాళ్ళ దుర్గాప్రసాద్ దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

## నూతన కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ఎమ్.హరిత, ఐ.ఏ.ఎస్.ని మర్యాద పూర్వకంగా కలిసిన రాజన్న ఆలయ ఈవో



వేములవాడ, సెప్టెంబర్,29, తెలంగాణ పత్రిక.

రాజన్న సిరిసిల్ల జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన హరిత, ఐ.ఏ. ఎస్. ని వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఈ.వో శ్రీమతి ఎల్. రమాదేవి గారు కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఈవో గారు పూల మొక్కతో శుభాకాంక్షలు తెలిపి, ఆలయం తరపున శాలువాతో సత్కరించారు.ఆలయ అర్చకులు వారికి వేద ఆశీర్వచనం అందజేశారు. చివరగా, ఈవో ఎల్. రమాదేవి స్వామివారి ప్రసాదాన్ని కలెక్టర్ కి అందించారు. అనంతరం ఆలయ అభివృద్ధి పనుల పై, ప్రస్తుత పనుల పురోగతి పై ఆరా తీశారు.

## హనుమకొండ జిల్లా రాష్ట్ర కాంగ్రెస్ యువజన నాయకుడు విష్ణువర్ధన్ నాయిని అల్లుడు

తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 29

రాష్ట్రా కాంగ్రెస్ యువజన నాయకుడు విష్ణు వర్ధన్ నియొజకవర్గంలొ పలు కార్యక్రమాలకు హజరైయ్యరు. మొదటగ కాకతీయ యూనివర్సిటి వద్దగల హనుమాన్ నగర్లొ NGOs అద్వర్యంలో నిర్వహించిన వెల్ నెస్ మరియు ఎంపవర్మెంట్ సెంటర్‌ని ప్రారంబించారు, ఈ సందర్భంగా అయన మాట్లాడు తు మానసిక ఉల్లాసానికి విద్యార్దుల మెధాశక్తిని పెంపొందించడానికి ఎంతగానో ఉపయొ గపడుతుం దని అన్నారు, నిర్వహకులను అభినందించారు. తదనంతరం నియొజకవర్గంలోని బుద్ద భవన్ వద్ద ఎర్పాటు చేసిన దుర్గమాతను దర్శించుకున్నారు మండపాల



నిర్వాహకులు విష్ణు వర్ధన్‌కి స్వాగతం పలికి శాలు వాలతో ఘనంగ సత్కరించారు తర్వాత అక్కడ ఎర్పాటు చేసిన అన్నదాన వితరణ కార్యక్రమంలో పాల్గోన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువజన



నాయకుడు విష్ణు వర్దన్‌తో పాటు బ్లాక్ కాంగ్రేస్ అద్యక్షులు, కాంగ్రెస్ సినియర్ నాయకులు, యూత్ నాయకులు, మహిళలు కాలని వాసులు తదితరులు ఉన్నారు.

## సంగారెడ్డి జిల్లాలోని మక్తగూడెం నేరడగుంట బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు

సంగారెడ్డి సెప్టెంబర్ 29 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.....

సంగారెడ్డి జిల్లాలోని అందోల్ మండలం మక్తగూడెం, మరియు నేరేడు గుంటపెద్ద ఊర్లైనటు వంటి నేలగుంటలో అమ్రాన్ లాంటినా బతుకమ్మ సంబరాలు. ఒగ్గు సాయి కిరణ్ ఆధ్వర్యంలో పూల బతుకమ్మను పేర్చి తమ బతుకమ్మను బాగు చేయు గౌరమ్మ అని నొక్కుకు గంగమ్మ దగ్గరికి తీసుకుని వెళ్లారు. పిల్ల పాపలతో వేడుకుంటూ స్థానికులకు ఉత్సవ వాతావరణాన్ని తీసుకొచ్చాయి. తెలంగాణ సాంస్కృతి వైభవాన్ని ప్రతిబింబించేలా రంగురంగుల పూలమాలలు ఆకర్షణీయమైన అలంకరణతో ప్రాంతం నిండిపోయింది. చిన్నారుల నుండి పెద్దల వరకు అందరూ ఉత్సవంగా పాల్గొని పాటలు,



ముత్యాలు బతుకమ్మ గీతాలు జానపద గీతాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మహిళలు శ్రద్ధగా పూలతో అల్లిన బతుకమ్మలను ప్రదర్శించగా ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు తెలంగాణ శ్రీ శక్తి ప్రతీక సాంప్రదాయాన్ని కాపాడుకుంటూ తరతరాలకు ఈ



పండుగను పరిచయం చేయడం మనందరి బాధ్యత ప్రపంచవ్యాప్తంగా తెలంగాణ సంస్కృతి వైభవం ప్రతిధ్వనించేలా బతుకమ్మ గుర్తింపు తెచ్చుకుంది అని పేర్కొన్నారు.

## 'బాకీ కార్డు'తో రేవంత్ సర్కార్‌ను భరతం పడతాం

- కాంగ్రెస్ అభయహస్తం ఆ పార్టీ పాలిట భస్మాసుర హస్తం
- రోమ్ తగలబడుతుంటే నీరోలా రేవంత్ రెడ్డి తీరు
- గల్లీ నుంచి ఢిల్లీ దాకా గులాబీదే హవా
- ఎన్నికలు ఎప్పుడొచ్చినా బీఆర్ఎస్ దే విజయం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ సెప్టెంబర్ 29 ( తెలంగాణ పత్రిక )

తెలంగాణ భవన్ లో కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన టీడీపీ సీనియర్ నేత ప్రదీప్ చౌదరి కాంగ్రెస్ మోసాలను ఎండగట్టేందుకు ప్రారంభించిన 'బాకీ కార్డు' ఉద్యమమే రేవంత్ సర్కార్ ను భరతం పట్టే బ్రహ్మాస్త్రమన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. గల్లీ ఎన్నికలైనా, ఢిల్లీ ఎన్నికలైనా గెలిచేది బీఆర్ఎస్ పార్టీయేనని, తెలంగాణలోని సబ్బండ వర్ణాలు తిరిగి కేసీఆర్‌నే ముఖ్యమంత్రిగా కోరుకుంటున్నాయన్నారు. సోమవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ప్రదీప్ చౌదరి, కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాట్లాడిన కేటీఆర్, తాము ఇచ్చిన హామీలను ప్రజలు మరిచిపోయారన్న భ్రమల్లో కాంగ్రెస్ నేతలు ఉన్నారని కానీ ప్రజలకు అన్నీ గుర్తున్నాయన్నారు కాంగ్రెస్ అబద్ధపు హామీలను గుర్తుచేయడానికే 'కాంగ్రెస్ బాకీ కార్డు' ఉద్యమాన్ని ప్రారంభించామన్నారు. కాంగ్రెస్ అభయహస్తం ఆ పార్టీ పాలిట భస్మాసుర హస్తంగా మారిందని విమర్శించారు. ఈ బాకీ కార్డే కాంగ్రెస్ పతనాన్ని శాసిస్తుందన్నారు. రోమ్ నగరం తగలబడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేల్ వాయించుకున్నట్టుగా, హైదరాబాద్ నగరం సమస్యలతో ఆగమాగం



అవుతుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొత్త నగరం కడతానంటూ ఊదరగొట్టే ఉపన్యాసాలు ఇస్తున్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. రేవంత్ ప్రభుత్వ అసమర్థతతో హైదరాబాద్‌లో చెత్త తీసేవారు కరువయ్యారని, డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయని, వీధి దీపాలు వెలగడం లేదని మండిపడ్డారు. ఉన్న నగరాన్ని ఉద్ధరించలేని వారు కొత్త నగరం కడతామని ఫోజులు కొట్టడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్‌లో 42 ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు నిర్మిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ఇటుక కూడా పేర్చలేదని, కనీసం ఉన్న రోడ్లను కూడా సరిగా నిర్వహించడం లేదని విమర్శించారు. రాష్ట్రంలో రైతులు, మహిళలు, వృద్ధులు, నిరుద్యోగులు, విద్యార్థులు సహా అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలనపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని కేటీఆర్ అన్నారు. గతంలో కాంగ్రెస్ హయాంలో ఎరువుల కోసం రైతులు యుద్ధాలు చేసే దుస్థితి ఉండేదని, నేడు మళ్లీ అవే రోజులు దాపురించాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎరువుల కోసం క్యూలైన్లలో చెప్పులు పెట్టే, ప్రాణాలు కోల్పోయే దారుణ పరిస్థితులు నెలకొన్నాయని విమర్శించారు. తెలంగాణ ప్రజలంతా మార్పు కోరుకుంటున్నారని, తిరిగి కేసీఆర్ నాయకత్వాన్ని ఆకాంక్షిస్తున్నారని





చెప్పారు. 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడిగా ఉన్న మాగంటి గోపినాథ్ నాయకత్వంలో హైదరాబాద్‌లో కాంగ్రెస్‌కు ఒక్క సీటు కూడా దక్కలేదని గుర్తుచేశారు. ఇప్పుడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఆయన సతీమణి మాగంటి సునీతను ప్రజలు బంపర్ మెజారిటీతో గెలిపించడం ఖాయమని కేటీఆర్ విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రదీప్ చౌదరి వంటి ప్రజాబలం ఉన్న నాయకుల చేరికతో బీఆర్ఎస్ మరింత బలోపేతం అవుతుందని అన్నారు. తెలుగువారి ఖ్యాతిని యావత్ భారతదేశానికి చాటిచెప్పింది ఎన్టీఆర్ అయితే, తెలంగాణ అస్తిత్వ పతాకాన్ని, సత్తాను హిమాలయాల స్థాయిలో ఎగరేసింది కేసీఆర్ అని కేటీఆర్ కొనియాడారు. 14 ఏళ్లు అలుపెరగని పోరాటం చేసి సాధించుకున్న రాష్ట్రాన్ని, పదేళ్ల పాలనలో దేశంలోనే అగ్రస్థానంలో నిలిపిన ఘనత కేసీఆర్‌దేనని స్పష్టం చేశారు.

## కుల వివక్షకు పాల్పడిన వారి పై కఠిన చర్యలు

- కుల వివక్ష, బహిష్కరణ ఘటనల పై జిల్లా ఎస్సీ ,ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ అండ్ విజిలెన్స్ కమిటీ సభ్యులు

వాంకిడి, సెప్టెంబర్ 29 (తెలంగాణ పత్రిక):-

వాంకిడి మండలంలోని బెండర గ్రామంలో అంగన్వాడీ టీచర్ పై, ఆసిఫాబాద్ మండలంలోని కొమ్ము గూడ గ్రామంలో జరిగిన కుల వివక్ష, బహిష్కరణ ఘటనల పై జిల్లా ఎస్సీ ,ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ అండ్ విజిలెన్స్ కమిటీ సభ్యులు సోమవారం జిల్లా కేంద్రంలోని పాలనాధికారి కార్యాల యంలో ఏవోకి వినతి పత్రం సమర్పించారు. వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు రేగుంట కేశవ రావు భారతీయ బౌద్ధ మహాసభ ఆసిఫాబాద్ జిల్లా



అధ్యక్షుడు అశోక్ మహుల్కర్, బంజారా హక్కుల పోరాట సమితి అధ్యక్షులు గోపాల్ నాయక్‌లు మాట్లాడుతూ ఈ ఘటనలు జరిగి రెండు నెలలు గడుస్తున్నా సంబంధిత జిల్లా అధికారులు స్పందించ లేదని, వారు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లో ఎస్సీ ఎస్టీ చట్టం పై అవగాహన సదస్సులు, సహపంక్తి భోజనాలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు.



స్థానిక ఎన్నికల వేళ అలాంటి వివక్షను సులువుగా తీసుకుంటే మరిన్ని సంఘర్షణలు తలెత్తే అవకాశం ఉందన్నారు. బాధితులకు ధైర్యం చెప్పి, దుర్మార్గులను శిక్షించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా ఆర్పిఐ మాజీ అధ్యక్షులు శ్యామ్ రావు దొండుజి దుర్గే, వాంకిడి మండల అంబేద్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి విజయ్ ఉప్రే, కోశాధికారి నాగ సేన్ ఉప్రే తదితరులు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# స్థానిక సంస్థల 2025 ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన ప్రకటన

వాంకిడి సెప్టెంబర్,29 (తెలంగాణ పత్రిక):-

తెలంగాణ రాష్ట్ర స్థానిక సంస్థలకు జెడ్పీటీసీ ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఎన్నికల షెడ్యూల్‌ను సోమవారం విడుదల చేసింది. జెడ్పీటీసీ ఎంపీటీసీ ఎన్నికలు 2 విడతల్లో, గ్రామ పంచాయితీ సర్పంచ్ ఎన్నికలు 3 విడతల్లో నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్రంలో మొదటగాఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించి, తరువాత సర్పంచ్ ఎన్నికలు నిర్వహిస్తారు. జెడ్పీటీసీ ఎంపీటీసీ, ఎన్నికల నామినేషన్ ప్రక్రియ, పోలింగ్ తేదీ వివరాలు ఈ కింది విధంగా ఉన్నాయి మొదటి



విడత :- అక్టోబర్ 9న నామినేషన్లు, 23న పోలింగ్. రెండో విడత అక్టోబర్ 13 న నామినేషన్లు,అక్టోబర్ 27న పోలింగ్ నిర్వహిస్తారు. గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికలు తేదీల వివరాలు ఈ క్రింద విధంగా ఉన్నాయి మొదటి విడత 1: అక్టోబర్ 17 న నామినేషన్లు, అక్టోబర్ 31న కూడా పోలింగ్, ఫలితాలు.రెండో విడత :-అక్టోబర్ 21వ తేదీకి నామినేషన్లు, నవంబర్ 4న పోలింగ్, ఫలితాలు. మూడో విడత 25న నామినేషన్లు. 8న పోలింగ్, ఫలితాలు. నవంబర్ 11న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఓట్ల లెక్కింపు జరుగుతుందని ఎన్నికల కమిషన్ స్పష్టం చేసింది.

# నవరాత్రి మహెూత్సవాల్లో పాల్గొన్న బీజేపీ సీనియర్ నాయకుడు కంచర్ల కృష్ణమూర్తి

పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 29 తెలంగాణ పత్రిక

సంగారెడ్డి జిల్లా భారతి నగర్ డివిజన్ పరిధిలో జరుగుతున్న దసరా శరన్నవరాత్రి మహెూత్సవాలు భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ నాయకుడు కంచర్ల కృష్ణమూర్తి వివిధ కాలనీల్లో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపాలను సందర్శించారు. అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆయన, స్థానిక భక్తులతో కలిసి ప్రార్థనలు చేశారు. అవసరమైన చోట సహకారం అందిస్తూ ప్రతి ఇంటికి



ఆనందం, శాంతి, ఐక్యత నెలవాలని కృష్ణమూర్తి ఆకాంక్షించారు. నవరాత్రి ఉత్సవాలు సమాజంలో పరస్పర స్నేహభావం, ఐక్యతను పెంపొందించడంలో ముఖ్యపాత్ర పోషిస్తాయని ఆయన పేర్కొన్నారు. కాలనీల్లోని భక్తులు ఆయనకు స్వాగతం పలికి, పూజల్లో పాల్గొనడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. అమ్మవారి దివ్యదర్శనంతో ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖశాంతులు నెలకొని, గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి సాధించాలని ఆయన ప్రార్థించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, భక్తులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పని చేయాలి

**- రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే మంచి రెడ్డి కిషన్ రెడ్డి**

ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 29 (తెలంగాణ పత్రిక ):-

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలందరూ పని చేయాలని రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మంచి రెడ్డి కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం ఇబ్రహీం పట్నం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సమన్వయ కమిటీ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంచి రెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ





నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో పూర్తిస్థాయిలో అన్ని స్థానాలను గెలిపించుకోవాలనే ఉద్దేశంతో ప్రతి ఒక్క కార్యకర్త ఐక్యమత్యంతో కలిసికట్టుగా పనిచేసి బీఆర్ఎస్ జెండా ఎగరవేయాలని పిలుపునిచ్చారు. అనంతరం బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పనిచేసేలా నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్, యువ నేత మంచి రెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సత్తు వెంకట రమణా రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఆకుల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ విశ్వవిద్యాలయం సౌత్ క్యాంపస్ విద్యార్థినీ గ్రూప్-2 లో ఎక్సైజ ఎస్సైగా ఎంపిక

కామారెడ్డి, సెప్టెంబర్ 29,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

తెలంగాణ విశ్వవిద్యాలయం, సౌత్ క్యాంపస్ డిపార్ట్మెంట్ ఆఫ్ జియో ఇన్ఫర్మేటిక్స్ విభాగానికి చెందిన ద్వితీయ సంవత్సరం పూర్తి చేసుకున్న కరీంనగర్ జిల్లాకు చెందిన తల్లిదండ్రులు రాధిక - జైపాల్ రెడ్డి కుమార్తె కంకణాల శ్రీజా రెడ్డి కీ తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించిన గ్రూప్- 2 ఫలితాలలో ఎక్సైజ్ ఎసై గా ఎంపిక కావడం జరిగింది. మొన్న గ్రూప్ -1 ఫలితాలలో సైతం ఎం.పీ.డీ.ఓగా ఎన్నిక కావడం జరిగింది, ఒకేసారి రెండు ఉద్యోగాలు రావడంతో శ్రీజ రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. క్యాంపస్ లోని ప్రశాంత మైన వాతావరణం మరియు అధ్యాపకుల యొక్క సూచనలు, ప్రోత్సాహం తనకు బాగా కలిసొచ్చా యన్నారు. ఈ సందర్భంగా సౌత్ క్యాంపస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్ సుధాకర్ గౌడ్, మరియు డిపార్ట్మెంట్ అధ్యాపకులు ప్రత్యేకంగా అభినందించారు. మొదటి ప్రయత్నంలోనే రెండు ఉద్యోగాలు సాధించడం క్యాంపస్కు గర్వకారణం అన్నారు. విద్యార్థులు ఒక ఉన్నత లక్ష్యంతో ముందుకు వెళితే, ఫలితాలు సాధించవచ్చు అని, విజయం సాధించవచ్చని, రానున్న రోజులలో సౌత్ క్యాంపస్ లోని విద్యార్థులు ప్రభుత్వ రంగాలలో మరింత స్థిరపడాలని కోరారు ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాల న్నారు, పోటీ పరీక్షల కోసంమరిన్ని సౌకర్యాలను విశ్వ విద్యాలయ వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రర్ సహకారంతో



విద్యార్థులకు అందిస్తామన్నారు. సౌత్ క్యాంపస్ అధ్యాపక బృందం , మరియు విద్యార్థులు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు

# సంగారెడ్డి బాలాజీ హాస్పిటల్ హార్ట్ కు సంబంధించిన డాక్టర్లందరూ ఘనంగా సైకిల్ ర్యాలీ నిర్వహించారు

సంగారెడ్డి సెప్టెంబర్ 29 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....

సంగారెడ్డిలో అతిపెద్ద హాస్పిటల్ అయినటువంటి ఆర్టు సంబంధించిన హాస్పిటల్ బాలాజీ యాజమాన్యం మరియు డాక్టర్స్ అందరు కలిసి సైకిల్ ర్యాలీ నిర్వహించారు. హాస్పిటల్ వద్ద నుంచి ఐబి వరకు ర్యాలీ నిర్వహించి. అక్కడి నుంచి పిసిసి అధ్యక్షులు అనంత కిషన్ తూపాజి, ఆధ్వర్యంలో ఐబి లో జెండా ఊపి ప్రారంభించిన సైకిల్ ర్యాలీ ఓల్డ్ బస్టాండ్ వరకు వెళ్ళింది దీనికి ముఖ్య అతిథులుగా అనంతకృష్ణ తుపాజీ జండా ఊపి ప్రారంభించారు సైకిల్ ర్యాలీ ఓల్డ్ బస్టాండ్ అంబేద్కర్ స్టాచ్ వరకు నిర్వహించడం జరిగినది. ర్యాలీలో హాస్పిటల్ యాజమాన్యం మొత్తం పాల్గొని పాటలు పాడుతూ అటు




ఎలా వస్తుంది అనే విషయంపై ప్రచారం చేశారు. రోజు ఎక్సైజ్ చేస్తూ వాకింగ్ చేస్తూ ఆటకు సంబంధించిన ఏదైనా మాంసారాలు గాని ఆటకు సంబంధించినవి పడనివి వస్తువులు తినరాదని డాక్టర్లు తెలిపారు. ఇలాంటప్పుడు ప్రతివారు ఈ మధ్యల చిన్నతనంలోని ఆటో వస్తుంది కాబట్టి తిని



ఆహారాన్ని హార్ట్ వచ్చే అవకాశం ఉంటుంది కావున అందరూ డాక్టర్లు చెప్పిన సూచనలు విని రోగం ముదరక మొదలై కొన్ని పద్ధతులు పాటిస్తే హార్ట్‌ను రాకుండా నియంత్రించుకోవచ్చని తెలపడం జరిగినది.

# దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఈరోజు ఉదయం 10 గంటలకు ఆచన్ పలి ఒకటో వార్డ్ మాజీ సర్పంచ్ దంపతులు బంటు సాయిలు సతీమణి వారి కుటుంబమంతా అమ్మవారి సన్నిధిలో పూజ చేయించుకున్నారు

తెలంగాణ పత్రిక బోధన్. సెప్టెంబర్. 29.

నిజాంబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని 8వ.రోజు ఆచన్పల్లి ఒకటవ వార్డు మాజీ సర్పంచ్ బంటు సాయిలు సతీమణి కుటుంబ సమేతంగా దుర్గామాత దేవి దగ్గర పూజ చేయించుకోవడం జరిగింది మరియు అలాగే అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించడం జరిగింది ప్రతి సంవత్సరం అమ్మవారిని కూర్చోబెట్టడం మరియు పూజ చేయించడం అమ్మవారి దయవల్ల అందరిని చల్లంగా ఉంచాలని దుర్గమాత ఆశీస్సులు మా కుటుంబ సభ్యులపై ఎప్పుడూ ఉండాలని ఆయుషు ఆరోగ్యంతో అమ్మారు చల్లంగా చూడాలని మా కుటుంబ సభ్యులందరం కలిసి అమ్మవారి దగ్గర పూజ చేయించుకోవడం జరిగింది.



# పోయిరా గౌరమ్మా పోయిరావమ్మా

**- ఆటపాటలతో ఆడిపాడిన మహిళలు, యువతులు,చిన్నారులు**




నార్సింగి సెప్టెంబర్ 29 తెలంగాణ పత్రిక

మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ సోమవారం తెలంగాణ సంప్రదాయమైన బతుకమ్మ పండుగను (సద్దుల బతుకమ్మ) మహిళలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఆయా గ్రామాల్లో మహిళలు వివిధ రకాలపూలతో రంగురంగుల పూలను తీసుకువచ్చి పెద్ద సైజుల్లో ఆకట్టుకునే విధంగా బతుకమ్మలను తయారు చేశారు. గునుగు, తంగేడి, బంతి, చామంతి పువ్వులతో బతుకమ్మలను పేర్చారు.అందంగా పేర్చిన బతుకమ్మలను ముందు తమ ఇంటి ఎదుట వేసిన ముగ్గులో బతుకమ్మలను ఉంచి పాటలు పాడారు.అనంతరం ప్రధాన కూడళ్ల వద్ద బతుకమ్మలను ఉంచి ఒక్కేసి పువ్వేసి చందమామ.. చిత్తు చిత్తుల బొమ్మ అంటూ మహిళలు పాటలు పాడుతూ బతుకమ్మ ఆడారు. సాయంత్రం గ్రామాల్లోని చెరువులు, కుంటల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.మహిళలు వాయినాలను ఇచ్చికుంటూ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.మండల వ్యాప్తంగా గ్రామాలలో పంచాయతీ కార్యదర్శిల ఆధ్వర్యంలో మహిళలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన ఏర్పాట్లు చేశారు.

# ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

మంగపేట,సెప్టెంబర్29(తెలంగాణ పత్రిక )

తిమ్మంపేట గ్రామంలో సోమవారం రోజు రామాలయం బోద్రాయి వద్ద సద్దుల బతుకమ్మ వేడుకలు గ్రామస్థులు ఘనంగా జరుపుకున్నారు. బంతి, తెల్ల మాందార,రుద్రాక్ష పువ్వులతో పాటు వివిధ రకాల పూలతో బతుకమ్మను పేర్చి గౌరమ్మను తయారు చేశారు.వర్షత,రిషిత అనే చిన్నారులు భద్రాచలంలో గత రెండు నెలల నుండి కూచిపూడి నాట్యం నేర్చుకోని గ్రామంలో మహాలక్ష్మి అమ్మ వారి వద్ద ఏర్పాటు చేసిన దుర్గామాత తల్లి



వద్ద విచ్చేసిన భక్తుల ముందు ఒక గంట పాటు చిన్నారులు నాట్యం చేయడం జరిగింది. చిన్నారుల నాట్యం చూసిన భక్తులు పరవశం చెందినారు రామాలయం కమిటీ వారిని అభినందించారు.బతుకమ్మ ఆడిన అనంతరం మహిళలు నెత్తిపై బతుకమ్మను పెట్టు కోని మోసుకుంటూ రామాలయం వెనక ఉన్న పెద్ద చెరువు లో నిమజ్జనం చేశారు.ములుగు జిల్లా మంగపేట మండల కేంద్రంలో వివిధ గ్రామాల్లో చిన్న పెద్ద అనే తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరూ సద్దుల బతకమ్మ వేడుకల్లో పాల్గొని బతుకమ్మ ఆడడం ప్రాధాన ఆకర్షణగా నిలిచింది బతుకమ్మ ఆడిన అనంతరం ఆ ఆ గ్రామాల్లో చెరువు కుంటల వద్ద నిమజ్జనం సేశారు..

# పాల్వంచ లో ఎంపీ రఘురాం రెడ్డి కి ఘన స్వాగతం పలికిన

**-రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**



కొత్తగూడెం ఆర్ సి సెప్టెంబర్ 29 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ పర్యటనకు వచ్చిన ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, కి పాల్వంచలో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డీసీఎంస్,మాజీ ఛైర్మెన్ కొత్వాల శ్రీనివాస రావు, నాయకత్వంలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. స్థానిక అంబేద్కర్ సెంటర్, లో వందలాది మంది కాంగ్రెస్ శ్రేణులు ఆయనకు ఎదురేగి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా,కొత్వాల,ఎంపీ, ని శాలువా బొకేలతో సత్కరించారు.,ఎంపీ ,పాల్వంచ లో పలు ప్రైవేట్ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ,సభ్యులు ఎర్రంశెట్టి ముత్తయ్య, కొండం వెంకన్న, జాలె జానకి రెడ్డి,బద్ది కిషోర్, వై వెంకటేశ్వర రావు, పైడిపల్లి మహేష్, కాపర్తి వెంకటాచారి, ఉండేటి శాంతి వర్ధన్, ఎస్ కె చాంద్ పాషా, డిష్ నాగేశ్వర రావు, ఎర్రంశెట్టి మధు, వాసుమల్ల సుందర్ రావు, పాకలపాటి రోశయ్య చౌదరి, షేక్ భాషా, ధర్మసోత్ ఉపేందర్ నాయక్, కటుకూరి శేఖర్ కొత్తపల్లి రవి, శ్రీలతా రెడ్డి, బండి నాగరాజు, బోగిని సందీప్, వాసుమల్ల సోమయ్య, బొందిలి రాంబాబు, కాపా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ ఎం హరిత

–శుభాకాంక్షలు తెలిపిన అదనపు కలెక్టర్, జిల్లా అధికారులు



రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 29

జిల్లా కలెక్టర్ గా ఎం హరిత సోమవారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా సమీకృత కార్యాలయానికి రాగా, అధికారులు స్వాగతం పలికారు.ఈ సందర్భంగా తన ఛాంబర్ లో కలెక్టర్ ఎం హరిత బాధ్యతలు స్వీకరించారు. అనంతరం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు పుష్పగుచ్చం అందజేసి, శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, అధికారులు, సిబ్బంది కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ కార్యక్రమంలో ఏఓ రాంరెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మాంగ్ సమాజ్ బంధువులందరికి శరణాత్



తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 28 జగిత్యాల జిల్లా ప్రతినిధి

మాంగ్ సమాజ్ తెలంగాణ రాష్ట్ర సంఘం ఆదేశాల మేరకు మాంగ్ సమాజ్ జగిత్యాల జిల్లా కమిటీ అధ్యక్షులు గాడేకర్ చంద్రభాన్ మాంగ్ ఈరోజు జగిత్యాల జిల్లా కలెక్టర్ గారి కార్యాలయంలో జిల్లా పరిపాలన అధికారిని కలిసి మాంగ్ కులం వారికీ కుల ధ్రువీకరణ పత్రం తహశీల్దార్ కార్యాలయం ద్వారా జారీచేయాలని కోరుతూ వినతిపత్రం ఇవ్వడం జరిగింది. జిల్లా పరిపాలనాధికారి గారు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో మాంగ్ సమాజ్ కరీంనగర్ జిల్లా కమిటీ అధ్యక్షులు గాడేకర్ రామేశ్వర్ మాంగ్, ప్రధాన కార్యదర్శి కోటంబే సందీప్ మాంగ్, రాజ్ పంగే చాందు మాంగ్ హాజరైనారు. మీ మాంగ్ సమాజ్ బంధువు గాడేకర్ చంద్రభాన్ మాంగ్ జిల్లా అధ్యక్షులు, మాంగ్ సమాజ్ జగిత్యాల జిల్లా కమిటీ జై జై మాంగ్ సమాజ్

## ఎస్సీ కార్పొరేషన్ ఈ డీ సజీవన్ ను సన్మానించిన వాంకిడి దళిత నాయకులు



వాంకిడి సెప్టెంబర్ 29 (తెలంగాణ పత్రిక):-

కొమురం భీం జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ, సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ పదవీ విరమణ పొందనున్న సజీవన్ ను వాంకిడి మండల భారతీయ బౌద్ధ మహాసభ అంబేద్కర్ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు.

సజీవన్ ఓపిక, సౌమ్యత తో ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసిన వారని తెలిపారు. జిల్లా స్థాయిలో అంబేద్కర్ జయంతి కార్యక్రమాలను సమర్థంగా నిర్వహించారని గుర్తుచేశారు. వాంకిడి బౌద్ధ విహార్ నిర్మాణానికి అవసరమైన ప్రభుత్వ నిధుల మంజూరుకు అవసరమైన పత్రాలు సమకూర్చడంలో కీలక పాత్ర పోషించారని జిల్లా భారతీయ భౌద్ధ మహా సభ అధ్యక్షులు నాయకులు అశోక్ మహుల్కర్ తెలిపారు. విజయ్ ఉప్రే, దుర్గం శ్యామ్ రావు, నాగ షేన్ ఉప్రే తదితరులు ఆయన సేవలను కొనియాడారు.

## సద్దుల బతుకమ్మను ప్రశాంతంగా జరుపుకోవాలి

జన్నారం మండల ప్రతినిధి సెప్టెంబర్29(తెలంగాణ పత్రిక)




సద్దుల బతుకమ్మ పండుగను ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని జన్నారం మండల ఎస్సై గొల్లపల్లి అనూష సూచించారు. సోమవారం ఆమె మాట్లాడుతూ జన్నారం మండలంలోని పలు గ్రామాలలో సద్దుల బతుకమ్మ పండుగను ప్రజలు మూడు రోజులు జరుపుకుంటారన్నారు. స్థానిక ప్రాధాన్యతను బట్టి ప్రజలు సోమ, మంగళ,బుధవారాలలో సద్దుల బతుకమ్మ నిర్వహించుకునే అవకాశం ఉందన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని సద్దుల బతుకమ్మ జరిగే గ్రామాలలో ప్రత్యేక బందోబస్తును ఏర్పాటు చేస్తున్నామన్నారు. నిమజ్జన ఘాట్ల వద్ద పోలీసులను నియమిస్తున్నామని తెలిపారు. నిమజ్జనం చేసే సమయంలో చిన్నారులను పెద్దలు తీసుకువెళ్ల వద్దని ఆమె సూచించారు. ప్రమాదాలు జరగకుండా అందరూ జాగ్రత్తలు పాటించాలని ఎస్సై అనూష సూచించారు.

# ఎస్టీపీ ప్రారంభోత్సవానికి హాజరైన సీఎం రేవంత్ రెడ్డి

–పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో తరలిన ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ సెప్టెంబర్ 29 ( తెలంగాణ పత్రిక )

నగరంలో రూ.539 కోట్లతో వివిధ ప్రాంతాల్లో నిర్మించిన సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్స్(ఎస్టీపీ) ను సీఎం రేవంత్ రెడ్డి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ముఖ్యమంత్రి సలహాదారు వేమ్ నరేందర్ రెడ్డి మేయర్ విజయ లక్ష్మి ఆదివారం ప్రారంభించారు. రామంతాపూర్– అంబర్ పేట ప్రాంతంలో నిర్మించిన ఎస్టీపీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. నగరంలో రూ. 3849.10 కోట్లతో కొత్తగా నిర్మించనున్న 39 ఎస్టీపీలకు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి



శంకుస్థాపన చేశారు.రూ. 1878.55 కోట్లతో ప్యాకేజీ–1 లో 16 ఎస్టీపీల నిర్మాణంరూ.1906.44 కోట్లతో ప్యాకేజీ–2 లో 22 ఎస్టీపీల నిర్మాణం రూ. 64.11 కోట్లతో పీపీపీ మోడల్ లో ఒక ఎస్టీపీ నిర్మాణం కార్యక్రమంలో జలమండలి ఎండీ అశోక్ రెడ్డి జిహెచ్ఎంసి కమిషనర్ కర్ణన్ మేడ్చల్ జిల్లా



కలెక్టర్ మను చౌదరి ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి ఉప్పల్, చర్లపల్లి కార్పొరేటర్లు మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి బొంతు శ్రీదేవి మేడ్చల్ ఇంచార్జి వజ్రేష్ యాదవ్ ఉప్పల్ నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ హెడ్క్వార్టర్స్ నందు ఘనంగా ఆయుధపూజ

–దేవీ నవరాత్రులలో భాగంగా ఏర్పాటు చేసిన ఆయుధ పూజలో పాల్గొన్న

–జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

కొత్తగూడెం ఆర్ సి సెప్టెంబర్ 29 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, లక్ష్మీదేవి పల్లి మండల కేంద్రంలోనిహేమచంద్రాపురం నందు గల జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు దసరా నవరాత్రుల సందర్భంగా ఆయుధ పూజను ఘనంగా ఏర్పాటు చేయడం జరిగింది.ఈ పూజా కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్, పాల్గొన్నారు.ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్,కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్యస్వామి,ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ,సైబర్ క్రైమ్స్ డిఎస్పీ అశోక్



మరియు సీఐలు,ఆర్ఐలు ఇతర పోలీసు అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.ఆయుధ పూజ అనంతరం వాహన పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవడంలో భాగంగా ఈరోజు ఆయుధ పూజా కార్యక్రమంలో పాల్గొనడం



చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు,పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం జిల్లా పోలీసు అధికారులు మరియు సిబ్బందికి ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మొదటి విడతలోనే పాలేరు నియోజకవర్గంలో ఎన్నికలు

– కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 42శాతం బీసీ రిజర్వేషన్లతోనే ఎన్నికలు

– అభ్యర్థుల ఎంపికలో పారదర్శకతకు మండలాల వారీగా కమిటీలు

– గ్రామాలన్నింటికి చేరిన సంక్షేమ పథకాలు... అభ్యర్థులకు బలమవుతాయి

(తెలంగాణ పత్రిక ప్రతినిధి సెప్టెంబర్ 29 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

కూసుమంచి: మొదటి విడతలోనే పాలేరు నియోజకవర్గంలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ఆయా గ్రామాల్లోని ప్రతీ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, కార్యకర్త కృషి చేయాలని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పిలుపునిచ్చారు. కూసుమంచిలోని పాలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మండలాల వారీగా సోమవారం ఆయన పార్టీ పరిస్థితులను సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ....ఏ ప్రభుత్వం చేయని విధంగా కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల జీఓ జారీ చేసి ఎన్నికలకు సిద్ధమైంది. ఆ



జాబితా ప్రకారమే ఎన్నికలు జరుగుతాయి. ఇప్పటికే ఏ గ్రామంలో ఏ రిజర్వేషన్ అనే జాబితా వెలువడింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన జీఓను కొందరు హైకోర్టులో సవాలు చేశారు. అక్టోబర్ 8న హైకోర్టు తీర్పు వెలువడనుంది. ఆ తీర్పును స్వాగతిస్తూ... కోర్టు తీర్పుకు అనుగుణంగా ఎన్నికలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. గడిచిన 21 నెలల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందించిందని మంత్రి గుర్తు చేశారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్, బీటీ రోడ్లు, సీసీ రోడ్లు, మౌలిక వసతులు ఇలా గ్రామాలన్నింటికీ చేరాయని వివరించారు. "ఈ



పథకాలు అభ్యర్థుల విజయానికి ప్రధాన బలం అవుతాయి" అని అన్నారు. గ్రామాల్లో విభేదాలు ఉన్నా వాటిని చర్చల ద్వారా పరిష్కరించి ఐక్యతతో ముందుకు సాగాలని ఆయన సూచించారు. అభ్యర్థుల ఎంపికలో పారదర్శకత కోసం ప్రతి మండలానికి తొమ్మిది మంది సభ్యులతో కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఒకే గ్రామం నుండి అనేక మంది ఆశావహులు ఉన్నప్పుడు గెలుపు అవకాశాలు, పార్టీపై విధేయతను పరిగణనలోకి తీసుకొని అభ్యర్థులను ఖరారు చేస్తామని తెలిపారు. రిజర్వేషన్ల కారణంగా పోటీకి దూరమైన వారికి వేరే అవకాశాలు కల్పిస్తాం అని హామీ ఇచ్చారు. పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరించే వారిపై క్రమశిక్షణ చర్యలు తప్పవు" అని మంత్రి పొంగులేటి హెచ్చరించారు.

# వృత్తివిద్యను అభ్యసించే విద్యార్థులు నైపుణ్యాన్ని పెంచుకోవాలి

–ఏటిసీలు విద్యార్థుల సామర్థ్యాలు పెంచేందుకు దోహదం

–ఏటీసీల రూపకల్పనకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

–కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు

–రుద్రంపూర్లో ఏటీసీని ప్రారంభించిన ఎమ్మెల్యే

కొత్తగూడెం ఆర్ సి సెప్టెంబర్ 29 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.దకొత్తగూడెం : వృత్తివిద్యా కోర్సులు అభ్యసించే విద్యార్థులు సర్టిఫికెట్లకోసం కాకుండా వృత్తి నైపుణ్యాన్ని పెంచుకునే దిశగా శ్రమించాలని, అప్పుడే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. చుంచుపల్లి మండలం రుద్రంపూర్ ఏరియా, 4 ఇంక్లైన్లో అధునాతన సాంకేంతిక కేంద్రం (ఏటీసీ)ని సోమవారం అయన




ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ వృత్తివిద్యను అభ్యసించే విద్యార్థుల సామర్థ్యాలు పెంచేందుకు ఏటీసీల్లో దోహదపడతాయని, గ్రామీణ ప్రాంతాల యువతకు, విద్యార్థులకు ఏటీసీలు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని అన్నారు. ఐటిఐలను ఏటిసీలుగా మారుస్తూ విద్యార్థులను టెక్నాలజీ రంగంలో ప్రోత్సహించేందుకు ప్రతుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని, ఇది నైపుణ్య శిక్షణ విస్తరణలో ఒక కీలక అడుగున అభినందించారు. ఏటిసీల ద్వారా యువతకు పారదర్శకమైన శిక్షణ అయిందించడం ద్వారా రాష్ట్రము టెనాలజీ హబ్ గా అభివృద్ధి సాధిస్తుందన్నారు. కేంద్రాన్ని యువకులు సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్, కంచర్ల జమలయ్య, జిల్లా సమితి సభ్యులు వంగ వెంకట్, వట్టికొండ మల్లికార్జునరావు, నాయకులూ తోట రాజు, ప్రిన్సిపాల్ గొనెల రమేష్, సిబ్బంది, అధికారులు శోభన్ బాబు, బి రాము, నర్మద తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నుండి పెద్ది సమక్షంలో బిఆర్ఎస్ లో చేరికలు

**-గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**

నర్సంపేట సెప్టెంబర్ 29 తెలంగాణ పత్రిక

దుగ్గొండి మండలంలోని చంద్రయ్యపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఆ పార్టీని వీడి నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు. ఈ నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది వారికి పార్టీ కండువాలు కప్పి స్వాగతించారు. కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ లో చేరిన వారిలో సుద్ధపెల్లి సాయి కిరణ్ రెడ్డి, కంది సునీల్ రెడ్డి, కంది మహేందర్ రెడ్డి, ఆవాల మహేంద్ర రెడ్డి, ముస్కే రాజేష్, నిమ్మల సుమన్, కక్కర్లే శశిధర్ గౌడ్ ఉన్నారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ అధికార పార్టీ కాంగ్రెస్ గ్రామాన్ని అభివృద్ధి చేయడం లేదని అన్నారు.గతంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి చేసిన అభివృద్ధి మాత్రమే కనిపిస్తున్నదని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, మాజీ సర్పంచులు పల్లాటి కేశవరెడ్డి, ఆరెల్లి వీరేశం గౌడ్, పిఏసిఎస్ డైరెక్టర్ సుద్దపెల్లి జయపాల్ రెడ్డి, గ్రామ



పార్టీ అధ్యక్షుడు కొమ్ముక బాబు, బొమ్మినేని సుధాకర్ రెడ్డి, నూనె రాములు, గైని రాములు గౌడ్, పల్లాటి చిన్న సంజీవరెడ్డి, మాజీ వార్డ్ మెంబర్లు కక్కర్ల సదానందం గౌడ్, కామెడీ మల్లారెడ్డి, ఆవాల రవీందర్ రెడ్డి, గోపగాని శ్రీనివాస్ గౌడ్,ఈర్ల రాజు, కక్కర్ల కుమారస్వామి గౌడ్ నాయకులు పాల్గొన్నారు.

# రెండో దశ మెట్రో ను రద్దు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

**-బీఆర్ఎస్ కార్యకర్తలు శ్రేణులతో కలిసి నిరసన చేస్తున్న శేరిలింగంపల్లి బీఆర్ఎస్ సీనియర్ నేత గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా, ను అరెస్ట్ చేసిన పోలీసులు..**

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, సెప్టెంబర్ 29,(తెలంగాణ పత్రిక)

రెండో దశ మెట్రో రద్దు చేసినందుకు నిరసనగా రెండో దశ మెట్రో శిలా ఫలకం వద్ద భారీగా బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి నిరసన తెలియజేసిన శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా, ను అరెస్ట్ చేసిన పోలీసులు గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ కు తరలించగ సాయిబాబా, మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం లో భాగ్యనగర అభివృద్ధి ప్రజల సౌకర్యార్థం భాగ్యనగరా న్ని విశ్వనగరం గా మార్చే దిశగా రెండో దశ మెట్రో రైలు పనుల కై ప్రారంభం కోసం శంకుస్థాపన శిలాఫలకానీ నిర్మించి పనుల ప్రారంభానికి శ్రీకారం చుట్టింది గత బీఆర్ఎస్ ప్రభుత్వం,



కేసీఆర్ అభివృద్ధియే దేయంగా ప్రజా సౌకర్యంమే తన లక్ష్యంగా పనిచేశారు, ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అధికారదుర్వియోగానికి పాల్పడుతోందని, మా ముఖ్యమంత్రి కేసిఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎన్నో ఆశలతో ఐటీ కారిడర్ నుండి శంషాబాద్ ఎయిర్పోర్ట్ కు ప్రయాణం సులభతరం అయిప విధంగా రూపకల్పన చేశారు దీని ద్వారా అనేక ప్రాంతాలకు మెట్రో రైలు ద్వారా ఐటీ ఉద్యోగులకు ప్రయాణం సులభంగా మారుతుంది అని ఆశ పడ్డాము, కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నాలెడ్జి సిటీ నుండి ఫైనాన్సియల్ డిస్ట్రిక్ట్ మీదుగా కోకాపేట్ నీయోపోలీస్ వరకు మాత్రమే ప్రత్తిపాదించడం విడ్డురం, అదే ఎయిర్పోర్ట్ వరకు సౌకర్యం కల్పించాలని నిరసన తెలిపేందుకు వెళ్లిన బీఆర్ఎస్ కార్యకర్తలను నాయకులను పోలీసుల తో అరెస్టు చేయించి అధికారదుర్వినియోగనికి పాల్పడుతోంది, అని శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా తీవ్రస్థాయిలో ధ్వజంఎత్తారు మలివచ్చేది మా బిఆర్ఎస్ ప్రభుత్వమే, మా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పాత రూట్ లోనే మెట్రో రైలు సౌకర్యాన్ని కల్పించేలా చేస్తాం, అన్నారు, ఈ కార్యక్రమం లో శేరిలింగంపల్లి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## ప్రకృతితో మానవ అనుబంధాన్ని గుర్తుచేసే ప్రత్యేకమైన పండుగ బతుకమ్మ: గోదావరి అంజిరెడ్డి

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, సెప్టెంబర్ 29, (తెలంగాణ పత్రిక)

ప్రపంచంలోనే ఎక్కడా లేని విధంగా ప్రకృతిని ఆరాధించే అతిపెద్ద పండుగ బతుకమ్మ అని భారతీయ జనతా పార్టీ సంగారెడ్డి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని సురభి కాలనీలో బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భీమని విజయలక్ష్మి ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న గోదావరి అంజిరెడ్డి మాట్లాడుతూ.. పూలు బాగా వికసించే కాలంలో, జలవనరులు సమృద్ధిగా పొంగి పొరలే సమయంలో భూమితో, జలంతో, మానవ అనుబంధాన్ని గుర్తుచేసే వినూత్నమైన పండుగ బతుకమ్మ అని అన్నారు. మహిళలు తమ కష్ట సుఖాలు, ప్రేమ, స్నేహం, బంధుత్వం, ఆప్యాయతలు, భక్తి, భయం మొదలైన అంశాలన్నింటినీ పాట రూపంలో ఆలపించే అద్భుత



ఘట్టం బతుకమ్మ సొంతమని అన్నారు. ఈ పండుగ ఎలా మొదలైందో చెప్పడానికి అనేక కథలు ప్రాచుర్యంలో ఉన్నప్పటికీ బతుకమ్మ అంటే తెలంగాణ అస్తిత్వం అనడంలో మాత్రం అతిశయోక్తి లేదని అన్నారు. అనంతరం బతుకమ్మ వేడుకలో పాల్గొన్న మహిళలకు నిర్వాహకురాలు భీమని విజయలక్ష్మి పసుపు కుంకుమలతో పాటు చీరలను వాయినంగా అందజేశారు. తన ఆహ్వానాన్ని మన్నించి పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని



విజయవంతం చేసిన మహిళలకు ఆమె ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చ నాయకురాళ్లు రాధ మూర్తి, పద్మ, రేణుక, గాయత్రి, మహేశ్వరి, కాంచన కృష్ణ, వినీత సింగ్, స్నిగ్ధ తో పాటు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# స్థానిక ఎన్నికలలో సత్తా చాటాలి

**-ప్రతి కార్యకర్త సైనికుడిలా చేయాలి**

**-నాఫ్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 29

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోనీ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నఫ్కాబ్ చైర్మన్ రవీందర్ రావు హాజరయ్యారు జెడ్పిటిసి ఎంపీటీసీ పంచాయతీ వార్డు మెంబర్లు ఎన్నికలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ స్థానిక ఎన్నికలలో బిఆర్ఎస్



పార్టీ అభ్యర్థులు వార్డు మెంబర్ మొదలుకొని అన్నింటిలో గెలవాలని దానికి ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాపగారి వెంకట స్వామి గౌడ్,సెస్ డైరెక్టర్ గౌరీనేని నారాయణరావు, నాయకులు కొమిరిశెట్టి లక్ష్మణ్, రాజారాం, దయాకర్ రావు, ఎగదండి స్వామి, చిట్టంపల్లి రాజు, గోగు లింగం యాదవ్, కొలనూరి వేణు, వహీద్, హనుమంత రెడ్డి, చెవుల మల్లేశం, శేఖర్ గౌడ్, ధ్యానబోయిన రాజేందర్, పిట్ల శ్రీమతి, దండబోయిన మీను, గ్యార దేవరాజ్, పాపగారి శ్రీనివాస్ గౌడ్, బండ రమేష్, కుతుబ్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రమంత్రిని కలిసిన బీ జే పీ నాయకులు

నంగునూరు సెప్టెంబరు 29(తెలంగాణ పత్రిక):

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీ జే పీని గెలిపించేందుకు కార్యకర్తలు కృషి చేయాలి అని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సూచించారు. భారతీయ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు పరకాల తిరుపతిరెడ్డి కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లాకు సంబంధించిన సమస్యలను బండి సంజయ్ కుమార్ దృష్టికి



తీసుకెళ్లారు. దీనికి స్పందించిన కేంద్ర మంత్రి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేయడమే కాక కార్యకర్తలకు నిరంతరం అందుబాటులో ఉంటానని తెలిపారు. బీ జే పీ అనుబంధ సంస్థల నాయకులు,బీ జే పీ కార్యకర్తలు సమన్వయంతో పని చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీ జే పీ గెలుపుకు చేయాలని సూచించారు. పార్టీ కోసం పని చేసే కార్యకర్తలకు పార్టీలో తగిన గుర్తింపు లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీ జే పీ నాయకుడు గంధం పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

# బతుకమ్మ ఘాట్ల వద్ద మరమ్మతులు

**-బతుకమ్మప్రాంగణాలవద్దమరమ్మతులు**



మందమర్రి టౌన్ సెప్టెంబర్ 29 (తెలంగాణ పత్రిక)

మంత్రి వివేక్ వెంకటస్వామి,ఆదేశాల మేరకు. మున్సిపల్ కమిషనర్,తుంగ పిండి రాయలింగు, పర్యవేక్షణలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పైడిమల్ల నర్సింగ్, ఆధ్వర్యంలో, మందమర్రి పట్టణం రైల్వే స్టేషన్ చెరువు వద్ద, బతుకమ్మ నిమజ్జనంలోఎటువంటి అసౌకర్యాలు కలగకుండా బతుకమ్మ ఘాట్ వద్ద జెసిబి తో రోడ్డు నుండి చెరువు లోపలి వరకు రోడ్డు పోయించి లైటింగ్ ఏర్పాటు చేయించడం జరిగింది.ం

# విద్యార్థుల అడ్మిషన్ల ప్రక్రియ పూర్తి ప్రిన్సిపాల్ బండి రాములు

జన్నారం మండల ప్రతినిధి సెప్టెంబర్29(తెలంగాణ పత్రిక)



జన్నారం మండలంలోని ప్రభుత్వ ఐటిఐ,అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో ఉన్న వివిధ కోర్సులలో ప్రవేశానికి విద్యార్థుల అడ్మిషన్ల ప్రక్రియ పూర్తయిందని కళాశాల ప్రిన్సిపాల్ బండి రాములు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ మూడు ఐటిఐ ట్రేడు లలో 88 మంది, 6 ఏటీసీ కోర్సులలో 172 మంది విద్యార్థులు ప్రవేశం పొందారన్నారు. అయితే జిల్లాలోని వివిధ ఐటిఐలలో ఇంకా ఖాళీలు ఉన్నాయని ఆసక్తి కలిగిన విద్యార్థులు ఐటిఐ వెబ్సైట్ ఆన్లైన్లో దరఖాస్తు సమర్పించాలని ఆయన సూచించారు. ఈ అవకాశాన్ని ఆసక్తి గల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**-కోలాటాలు, నృత్యాలతో ఆడిపాడిన మహిళామణులు**



ఆత్మకూరు సెప్టెంబర్ 29 (తెలంగాణ పత్రిక):

సద్దుల బతుకమ్మ వేడుకలను పురస్కరించుకొని ఆత్మకూరు మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లో మహిళలు ఆనందంగా జరుపుకున్నారు. ఒకరోజు ముందునుండే మహిళలు వివిధ రకాల పూలను సమకూర్చుకొని సోమవారం ఉదయం నుండే మహిళలు తమతమ ఇళ్లల్లో బతుకమ్మలను పేర్చుకొని సాయంత్రం వేళలో బతుకమ్మను చేతబూని చెరువు దగ్గరికి వెళ్లారు. అనంతరం డీజే ఆటపాటలతో, నృత్యాలతో, కోలాటాలతో బతుకమ్మలు పాటలు పాడి బతుకమ్మలను చెరువుల్లో నిమజ్జనం చేశారు, సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. అత్తగారింటికి వెళ్లి పండుగకు వచ్చిన ఆడపడుచులందరూ బతుకమ్మ ప్రదేశాల్లో కలుసుకొని ముచ్చటించుకోవడం కోస మెరుపు.

# వైభవంగా బతుకమ్మ సంబరాలు



ఇల్లంతకుంట సెప్టెంబర్ 29 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండలంలో సోమవారం బతుకమ్మ వేడుకలను వైభవంగా నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు గాలిపెల్లి, కందికట్కూర్, వంతడుపుల, రహీంఖాన్ పేట, వేల్జిపూర్ పెద్ద లింగాపూర్ అనంతారం, తదితర గ్రామాల్లో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లో మహిళలు వివిధ రకాల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలను తమ ఇంటి ఎదుట వేసిన ముగ్గులో ఉంచి పాటలు పాడారు. అనంతరం ప్రధాన కూడళ్ల వద్ద బతుకమ్మలను ఉంచి ఒక్కొక్క పువ్వు వేసి "చందమామ.. చిత్తు చిత్తుల బొమ్మ " అంటూ పాటలు పాడుతూ బతుకమ్మ ఆడారు. తర్వాత గ్రామాల చెరువులు, కుంటల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. మహిళలు వాయినాలను ఇచ్చిపుచ్చుకున్నారు.

# పోయి రా బతుకమ్మా.. పోయి రావమ్మా...





**-ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు**

**నంగునూరు, సెప్టెంబరు 29(తెలంగాణ పత్రిక):**

సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలంలోని వివిధ గ్రామాలలో సోమవారం సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. తొమ్మిదవ రోజైన ఆశ్వీయుజ అష్టమి(దుర్గాష్టమి)వేళ సోమవారం నాడు గుమ్మడి ఆకులను తంబాలంలో పరిచి తంగేడు, గునుగు, గడ్డి, కట్లపూలు, బంతి చామంతి, మందార, తదితర పూలతో తొమ్మిది ఎత్తుల్లో(దొంతరల్లో) బతుకమ్మను పేర్చారు. పెద్ద బతుకమ్మకు తోడు చిన్న బతుకమ్మ పేర్చి చిన్న బతుకమ్మపై గుమ్మడి పువ్వులోని అండాశయాన్ని గౌరమ్మగా పెట్టారు. దీని పక్కనే తమలపాకులలో పసుపుతో చేసిన గౌరమ్మను ఉంచి పూజలు చేశారు. మలీద ముద్దలు(లడ్డూలు), ఐదు రకాల సద్దులను బతుకమ్మకు నివేదించారు. అనంతరం బతుకమ్మలను ఆయా గ్రామాల కూడళ్లలో పెట్టి చుట్టూ తిరుగుతూ చప్పట్లు లయబద్ధంగా కొడుతూ ఆది సందడి చేశారు. అనంతరం బతుకమ్మలను గ్రామాలలోని చెరువు వద్దకు తీసుకెళ్లి అక్కడ ఆడిన అనంతరం చెరువుల్లో నిమజ్జనం చేశారు. నిమజ్జనం చేసే ముందు బతుకమ్మలపై పసుపు గౌరమ్మను తీసుకుని మహిళలు ఒకరికి ఒక్కరు వాయినం అందించుకున్నారు. తమ వెంట తెచ్చుకున్న మలీద ముద్దలతో పాటు పెరుగన్నం సద్ది, చింతపండు పులిహోర సద్ది, నిమ్మకాయల పులిహోర సద్ది, కొబ్బరి తురుము సద్ది, నువ్వుల పొడి కలిపిన సద్ది అయిదు రకాల సద్దులను పంచుకుని ఆరగించారు. తిరిగి పాటలు పాడుతూ ఇళ్లకు చేరుకున్నారు.

# మూడు నెలలుగా గ్రామపంచాయతీ కార్మికులకు జీతాలు లేవు

**సదాశివపేట, సెప్టెంబర్ 29,(తెలంగాణ పత్రిక)**




సదాశివపేట మండలంలోని నిజాంపూర్ గ్రామపంచాయతీ కార్మికులకు గత మూడు నెలలుగా వేతనాలు లేని సందర్భంగా దృష్టిలో ఉంచుకొని నిజాంపూర్ మాజీ ఎంపిటిసి సొంత డబ్బుతో పదిమంది పంచాయతీ కార్మికులకు బట్టలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎంపిటిసి సూర మాధవరెడ్డి మాట్లాడుతూ పంచాయతీ కార్మికులకు గత మూడు నెలలుగా జీతాలు రాకపోవడం చాలా బాధాకరమని, అందువల్ల తన సొంత డబ్బుతో పంచాయతీ కార్మికులకు బట్టలు పంపిణీ చేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కరుణాకర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రమేష్, రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గోపి రెడ్డి నగర్ బంగారు బతుకమ్మ కమిటీ ఆధ్వర్యం లో ఘనంగా వేడుకలు.



**కోదాడ : సెప్టెంబర్ 29 (తెలంగాణ పత్రిక )**

బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం అని కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు కుసుమ అన్నారు. కోదాడ పట్టణంలోని గోపిరెడ్డి నగర్ లో బతుకమ్మ సంబరాల్లో ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూలనే దేవతలుగా భావించి పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణ ప్రజలదన్నారు. మహిళలకు అత్యంత ఇష్టమైన పండుగ బతుకమ్మ పండుగ అని గోపిరెడ్డి నగర్ బంగారు బతుకమ్మ కమిటీ అంబరాన్ని అంటే సంబరాలతో బతుకమ్మ పండుగ నిర్వహించడం అభినందనీయం అన్నారు అనంతరం కమిటీ ఆధ్వర్యంలో అతిథులను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో నాయకులు ముత్తవరపు పాండురంగారావు, ముత్తినేని సైదేశ్వరరావు, నూనె సులోచన , కారింగుల అంజన్ గౌడ్, ఉప్పుగల్ల శ్రీను,వెంకటాచారి గంధం పాండు సాతులూరి గురవయ్య, బంగారు బతుకమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గౌడ సంఘం ఆధ్వర్యంలో పెద్దికి ఆహ్వానం

**-మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ని కలిసిన నర్సంపేట పట్టణ గౌడ సంఘం పెద్దలు కమిటీ బాధ్యులు...**



**నర్సంపేట సెప్టెంబర్ తెలంగాణ పత్రిక**



నర్సంపేట పట్టణంలోని గౌడ సంఘం వారి ఆధ్వర్యంలో అక్టోబర్ 4, 5, 6 తేదీలలో నిర్వహించనున్న కంఠమహేశ్వర స్వామి, సురమాంబ దేవి, రేణుక ఎల్లమ్మ జమదాగ్ని పండుగ కార్యక్రమానికి మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ని ఆహ్వానించిన నర్సంపేట పట్టణ గౌడ సంఘ పెద్దలు కమిటీ బాధ్యులు..ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్ రాయిడి రవీందర్ రెడ్డి, బిఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షులు మాజీ మున్సిపల్ చైర్మన్ నాగెల్లి వెంకటనారాయణ గౌడ్ , గౌడ సంఘం అధ్యక్షులు కోల వెంకటేశ్వర్లు గౌడ్, ప్రధాన కార్యదర్శి మద్దెల శ్రీనివాస్ గౌడ్, సంఘం పెద్దలు సారయ్య గౌడ్, గిరగాని సాంబయ్య గౌడ్ గిరగాని కిరణ్ ,తాళ్లపల్లి చంద్రమౌళి, తాళ్లపల్లి శ్రీను, గాధగోని సాంబయ్య, బొమ్మ గాని కుమారస్వామి, గిరగని చంద్రమౌళి, గండు లింగయ్య, ఇతర పెద్దలు పాల్గొన్నారు....

# ఘనంగా ముగిసిన సద్దుల బతుకమ్మ సంబరాలు

**చిట్యాల, తెలంగాణ పత్రిక:**



కైలాపూర్ గ్రామంలోని చిన్నారులు, ఆడపడుచులు బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ పూల పండుగ పాటలు గ్రామ గ్రామానా మారుమ్రోగాయి. ఎంగిలిపూల బతుకమ్మతో మొదలై తొమ్మిది రోజుల సద్దుల బతుకమ్మ వరకూ ఆడపడుచులు ఆడి పాడి ఘనంగా చేసుకునే బతుకమ్మ సంబరాలు తెలంగాణ సంస్కృతికి ప్రతీక ఉట్టిపడేలా బతుకమ్మ ఉత్సవాలలో ఆడపడుచులు తీరక్క పువ్వుతో బతుకమ్మ, అలంకరించి తమ కోరికలను తీర్చాలని పోయిరా గౌరమ్మ అంటూ చెరువులో నిమర్జనం చేస్తారు.

# ఎన్నికల కోడ్ కూసింది ఎన్నికల నియమాలు పాటించాలి

**నల్లబెల్లి సెప్టెంబర్ 29 తెలంగాణ పత్రిక**



నల్లబెల్లి మండలం కేంద్రంలో ఎన్నికల కోడ్ ఉల్లంఘన పై రాష్ట్ర ఎన్నికల సంఘం సోమవారం నుండి ఎన్నికల కోడ్ ను ప్రారంభించింది. దీంతో ఎన్నికల కోడి కూసిందని నినాదంతో మండల ప్రజలు స్థానిక ఎన్నికల విషయాన్ని చర్చించుకుంటున్నారు. స్థానిక తాసిల్దార్.ముప్పు కృష్ణ, ఎంపీడీవో. పి.రవి స్థానిక ఎస్సై వి గోవర్ధన్ లు విడివిడిగా మాట్లాడుతూ... రెండవ సాధారణ స్థానిక ఎన్నికలు 2025 సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూలు ప్రకటించడం జరిగిందని వారు తెలిపారు.బతుకమ్మ దసరా పండగలకు సంబంధించిన ఫ్లెక్సీలతో పాటు, రాజకీయపరమైన పార్టీల ఫ్లెక్సీలు ఆయా గ్రామాలకు కూడలిలో ఏర్పాటు చేయకూడదు అన్నారు,. ఇలాంటి ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం ఎన్నికల కొడుకు విరుద్ధమన్నారు.ఎన్నికల కోడ్ ప్రారంభమైనందున ఎన్నికల పరివర్తన నియమాలను ఉల్లంఘించకూడదని వారు మండల ప్రజలను కోరారు. అదేవిధంగా సామాజిక మాధ్యమాలలో ఒక పార్టీపై ఇంకో పార్టీ వారు విమర్శలు చేయడం లాంటి విషయాలు అనవసరమైన వ్యంగంగా ఉండే ఫోటోలు పంపించినట్లయితే వారిపై ఎన్నికల అధికారులు సూచించిన విధంగా చర్యలు తీసుకోబడతాయని పేర్కొన్నారు. దసరా ఉత్సవాల్లో రాజకీయాలకు సంబంధించిన అలజడిగా సృష్టిస్తే వారిపై సైతం కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందన్నారు. మండల ప్రజలు రెవెన్యూ,పంచాయతీ రాజ్,పోలీస్ శాఖలకు సహకరించి ప్రశాంత వాతావరణంలో పర్వదినాలు జరుపుకోవడంతో పాటు స్థానిక ఎన్నికల పూర్తిగా జరిగే వరకు ఏలాంటి అలజడులకు తావివ్వకుండా నల్లబెల్లి మండలాలో శాంతియుతంగా ఎన్నికలు జరుపుకోవాలని మన మండలాన్ని మిగతా మండలాలు ఆదర్శంగా తీసుకునే విధంగా ఉండాలని వారు మండల ప్రజలను కోరారు..

# ప్రైడ్ హార్ట్ ఇనిస్ట్యూట్ఆధ్వర్యంలో 3k రన్

**సంగారెడ్డి సెప్టెంబర్ 29 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి**







సంగారెడ్డి పట్టణంలో హార్ట్ఇన్స్టిట్యూట్ అని గుండెకు సంబంధించినటువంటి హాస్పిటల్ ఈరోజు ఇంటర్నేషనల్ గుండెకు సంబంధించిన, ప్రపంచ ఉదయ దినోత్సవం సందర్భంగా ప్రైడ్ హార్ట్ హాస్పిటల్ యాజమాన్యం శ్రీ కిరణ్ నిర్వహించారు. అలాగే ప్రతిరోజు మన యొక్క గుండె గాని హృదయం గాని అదుపులో లేకుంటే చిన్నపాటి వ్యాయమాలు చేసుకోవాలని డాక్టర్ అనిల్ కుమార్ తెలిపారు. ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా సంగారెడ్డి జిల్లాలో నిర్వహించిన శ్రీ కిరణ్ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ, చిన్న పెద్ద తేడా లేకుండా ఉండి ఆపరేషన్లు అవుతున్నాయి కాబట్టి గుండెను కాపాడుకునే బాధ్యత మన ఆధీనంలోనే ఉందని వారు తెలిపారు. ప్రతి చిన్న విషయానికి టెన్షన్ పడకుండా ప్రతిరోజు నడక గాని, చిన్నపాటి యోగ ఆసనాలు ఆరోగ్యంగా ఉండేటటువంటి వ్యాయమాలు చేసుకోవడం వల్ల హృదయం గట్టిపడుతుందని ఆయన తెలిపారు. హాస్పిటల చుట్టూ తిరుగుతూ లక్షల్లో ఖర్చు అవుతుంది కాబట్టి అలాంటి రాకుండా చిన్నచిన్న చిట్కాలు నేర్చుకొని గుండె సమస్యల నుండి దూరం కావాలని డాక్టర్ తెలపడం జరిగినది. ఈ సందర్భంగా హాస్పిటల్ యాజమాన్యం కొందరుతో డాన్సింగ్ చేపించడం జరిగినది కాబట్టి, మనుషులు హెల్త్ గా ఉంటేనే అన్ని చేయగలరని నిరూపించారు.

# ఈ సారి కూడా మహిళలకు బతుకమ్మా పండగ కు చీరలు లేనట్టేనా?

**-సద్దుల బతుకమ్మ వస్తున్న ఇంకా పంపిణీ కాని చీరలు**

**వాంకిడి, సెప్టెంబర్ 29 (తెలంగాణ పత్రిక):-**




కాంగ్రెస్ ప్రభుత్వం బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలకు చీరలు ఇవ్వడంలో విఫలమైంది.ప్రతి మహిళకు రెండు చీరలు ఉచితంగా ఇవ్వాలని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ, ఆ హామీని అమలు చేయలేక పోయిందని మండల ప్రతిపక్ష నాయకులు తీవ్రంగా మండి పడుతున్నారు. ఇది ఇప్పటికే ప్రభుత్వంలో రెండోసారి పండగ వచ్చినా, చీరల పంపిణీ జరగక పోవడంపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. బీ.ఆర్.ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బతుకమ్మ పండుగకు వారం రోజుల ముందే చీరలు పంపిణీ చేసేవారు. కాగా, కాంగ్రెస్ ప్రభుత్వంలో 'ఇందిరమ్మ చీరలు' పేరిట పథకం ప్రకటించినప్పటికీ, అమలు లేకుండా పోయింది. బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతిగా ఉండటంతో, దీనికి సంబంధించి ప్రభుత్వం నిర్లక్ష్యం చూపిందన్న అభిప్రాయం వెల్లివిరుస్తోంది. ప్రజల నమ్మకాన్ని వంచించినట్లు మహిళలు ఆరోపిస్తున్నారు. చీరల తయారీ, సరఫరా, పంపిణీ ప్రక్రియలో తడబాటు కారణాలు ఉన్నా, హామీ నిలబెట్టు కోలేక పోయింది కాంగ్రెస్ ప్రభుత్వం. ఇది ఆ పార్టీ పాలనపట్ల ప్రజల్లో అనుమానాలు పెంచే అంశంగా మారింది. ఇలాంటి సంకేతాలు ఎన్నికల హామీలపై నమ్మకాన్ని దెబ్బతీసేలా చేస్తాయి. మొత్తానికి, కేసీఆర్ మాదిరిగా ముందుగానే చీరలు ఇచ్చే దృష్టితో కాకుండా, కాంగ్రెస్ ప్రభుత్వం వాగ్దానాలు మాత్రమే చేయడం గమనార్హం.

# పూర్వ విద్యార్థుల అత్మీయ సమ్మేళనం

**లక్షెట్టిపేట, సెప్టెంబర్ 29, తెలంగాణ పత్రిక :**



పట్టణంలోని విశ్వశాంతి విద్యాలయంలో 2012-13 విద్యాసంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలలో ఆదివారము పూర్వ విద్యార్థుల అత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాడు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను విద్యార్థులు గౌరవంగా సన్మానించారు. అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. పిల్లలు ఎదిగినపుడు తల్లితండ్రులకు పుత్రోత్సాహం ఎలాగో, అలాగే విద్యార్థులు ఉద్యోగులుగా, వ్యాపారవేత్తలుగా, రాజకీయ నాయకులుగా ఎదిగినప్పుడే ఉపాధ్యాయులుగా మేము సంతోషపడతామని హితవు పలికారు. ఇన్నాళ్ళైన చదువు నేర్పిన గురువులను గుర్తుంచుకుని ఇలాంటి కార్యక్రమాన్ని ఏర్పరిచి నందుకు విద్యార్థులను అభినందించారు. అలనాటి తీపి జ్ఞాపకాలను నేమరు వేసుకుంటూ సాయంత్రం వరకు ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు. ఈ కార్యక్రమములో పాఠశాల ప్రిన్సిపాల్ రాజన్న ,రత్నాకర్, ఉపాధ్యాయులు ,పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా శివంపేట మండలంలో బతుకమ్మ వేడుకలు

**శివంపేట/తెలంగాణ పత్రిక 29**

శివంపేట మండలంలో వివిధ గ్రామాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు జరిగాయి. అందులో భాగంగా శివంపేట గ్రామంలో సాంప్రదాయాన్ని ప్రతిబింబించే బతుకమ్మ పండుగను భక్తి భావంతో జరుపుకుంటూ, మహిళల ఐక్యతను ప్రతిబింబించే ఈ వేడుకలను జరుపుకోవడం సంతోషంగా ఉందని ఆడపడుచులు అన్నారు.సోమవారం సద్దుల బతుకమ్మ సందర్భంగా నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి శివ్వంపేట మండలంలోని స్వగ్రామమైన గోమారంలో బతుకమ్మను అలంకరించారు. ప్రతీ సంవత్సరంలాగే



బతుకమ్మ వేడుకల్లో భాగంగా ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ఈ ఏడాది కూడా తన కుటుంబ సభ్యులందరితో కలిసి తీరొక్క పువ్వులతో బతుకమ్మను అలంకరించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ సాంప్రదాయాన్ని ప్రతిబింబించే బతుకమ్మ పండుగను భక్తి భావంతో జరుపుకుంటూ, మహిళల ఐక్యతను ప్రతిబింబించే ఈ వేడుకలను జరుపుకోవడం సంతోషంగా ఉంటుందని అన్నారు. బతుకమ్మ పండుగ ద్వారా మన సంస్కృతి, సంప్రదాయాలు మరింత బలోపేతం అవుతాయని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో శివంపేట మండలంలోని వివిధ గ్రామాల ఆడపడుచులు బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు.

# కార్తీక్ రెడ్డి అరెస్ట్ ను ఖండించిన బీఆర్ఎస్ జుకల్ అధ్యక్షుడు జంగారెడ్డి

**రాజేంద్రనగర్ ప్రతినిధి సెప్టెంబర్ 29 తెలంగాణ పత్రిక.**

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పరిధిలోని జుకల్ గ్రామ బీ ఆర్ ఎస్ అధ్యక్షుడు జంగారెడ్డి,కార్తీక్ రెడ్డి అరెస్ట్ కండించారు కాంగ్రెస్ ప్రభుత్వం మెట్రో రెండో దశ నిర్లక్ష్యం చేస్తున్న నేపథ్యంలో ధ్వంసమైన శిలా ఫలకం వద్ద బీఆర్ఎస్ నిరసన వ్యక్తం చేస్తుంటే,రాజేంద్రనగర్ నియోజకవర్గ బీ ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జి కార్తీక్ రెడ్డిని నార్సింగ్ పోలీస్ స్టేషన్ కు తరలించారు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులు చేస్తారా అని జంగారెడ్డి అన్నారు హైటెక్



సిటీ నుండి శంషాబాద్ వరకు మెట్రో రైల్ వస్తే శంషాబాద్ ఎంతో అభివృద్ధి చెందుతుంది అని భావించిన ముఖ్యమంత్రి కేసీఆర్ మెట్రో అనే ఒక గొప్ప ప్రణాళికకు శంకుస్థాపన చేస్తే,కాంగ్రెస్ ప్రభుత్వం పెట్రోల్ ను ఆపడం ఎంతవరకు సమంజసం అని అన్నారు, ప్రభుత్వం అంటే ప్రజల శ్రేయస్సు కోరుకోవాలి కానీ కక్ష సాధింపు దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుంది రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గట్టిగా బుద్ధి చెప్తామని అన్నారు.

# ఇస్లావత్ తండా,ఎంపీటీసీ రేసులో ఇస్లావత్ రవి

**(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 29 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)**

తిరుమలాయపాలెం మండల పరిధిలోని ఇస్లావ తండా ఎంపీటీసీ రిజర్వేషన్ కావడంతో ఇస్లావత్ తండా కు చెందిన ఇస్లావత్ రవి తన సొంత తండా ప్రజలందరికీ ప్రజాసేవ కార్యక్రమంలో గ్రామ సమస్యలపై అనునిత్యం ప్రజలతో మమేకమై సమస్యలను తెలుసుకుంటూ అధికార ప్రభుత్వానికి తన వంతుగా కార్యకర్తల బాధ్యతగా చేపట్టి తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ గృహ నిర్మాణ పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రధాన అనుచరుడిగా రాజకీయ ప్రస్థానంలో కొనసాగుతూ సేవా కార్యక్రమాలు చేపడుతూ గ్రామంలో ఉన్న కుటుంబాలకు మనోధర్యం కల్పిస్తూ



ముందుకు కొనసాగుతున్న తను ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటుకు పాలేరు నియోజకవర్గం లో తను శక్తి వంచన లేకుండా కృషి చేశానని మంత్రి పొంగులేటి విజయానికి మరియు ఖమ్మం ఎంపీ రామసాయం నరేష్ రెడ్డి విజయానికి ఎన్నికల్లో కీలక పాత్ర పోషిస్తూ వారి గెలుపు కోసం హర్నిశలు మంత్రి పొంగులేటి ప్రధాన అనుచరుడిగా రాబోయే ఎంపీటీసీ ఎన్నికల్లో ఇస్లావత్ తండా నుండి ఎన్నికల్లో ప్రజల మద్దతు భారీగా ఉందని గ్రామ ప్రజల మద్దతు ఇచ్చి రాబోయే ఎన్నికల్లో నాకు ఎంపీటీసీ అభ్యర్థిగా ఇస్లావత్ రవి అను నన్ను గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నాను.

## బి ఆర్ ఎస్ నాయకులు బకాయిల పత్రం విడుదల చేయడాన్ని తీవ్రంగా ఖండించిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు

**( తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 29 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)**

బి.ఆర్.ఎస్ నాయకులు బకాయిల పత్రం విడుదల చేయడాన్ని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు తీవ్రంగా ఖండించారు..KTR గతం మరిచి మాట్లాడుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు.పది సంవత్సరాల BRS పాలనలో చేసిన వాగ్దానాలు ఎన్ని నెరవేర్చారని ఆయన ప్రశ్నించారు.BRS మ్యానిఫెస్టోలో పెట్టిన అంశాలను ఎన్ని పరిష్కరించారో ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు..దళితులకు మూడెకరాల భూమి,డబుల్ బెడ్ రూం ఇళ్ళు,ప్రతి ఇంటికి ఉద్యోగం, నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పిన BRS నాయకులు అన్ని వర్గాల వారిని మోసం చేసిన వారికి



21 వేల కోట్ల రైతు రుణమాఫీ,సన్న ధాన్యానికి 500 రూపాయల బోనస్,ఉచిత విద్యుత్,మహిళలకు ఉచిత ప్రయాణం,సన్నబియ్యం,రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళ్ళు,నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇలా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంని విమర్శించే నైతిక హక్కు BRS నాయకుల కు లేదన్నారు.ఇందిరమ్మ పాలనలో రేవంత్ రెడ్డి,భట్టి విక్రమార్క గారి నాయకత్వం లో చేస్తున్న అభివృద్ధి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. గత పదేళ్ల BRS పాలనలో ప్రజలకు లక్షల కోట్ల రూపాయలు బకాయిలు పడ్డారని ఆయన ఆరోపించారు.ఇలాంటి చౌక బారు విమర్శలు ప్రజల్లోకి తీసుకుపోయిన ప్రజలు నమ్మే పరిస్థితి లో లేరని ఆయన అన్నారు.రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి ని,సంక్షేమం గమనిస్తున్నారని BRS నాయకులు చేసే అసత్య ప్రచారాలు ప్రజలు నమ్మే పరిస్థితి లేదని రాయల నాగేశ్వరరావు తెలిపారు.

# గంభీరావుపేటలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 29**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో సోమవారం బతుకమ్మ వేడుకలను ఘనంగా జరిగాయి మండల కేంద్రంతో వివిధ గ్రామాల్లో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు కోడళ్ళు పుట్టింటి ఆడబిడ్డలు పండగ జరుపుకుంటూ ఆనందోత్సవాల మధ్య బతుకమ్మను ఆరాధించారు ప్రకృతి ఆరాధనకు మహిళల ఆత్మ గౌరవానికి ప్రతికగా నిలిచే ఈ బతుకమ్మ పండుగలో ప్రజలు బతకమ్మ పాటలతో కష్టసుఖాలను ప్రేమా



ఆప్యాయతలు పంచుకున్నారు ఆయా గ్రామాల్లో మహిళలు వివిధ రకాల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలను తమ ఇంటి ఎదుట వేసిన ముగ్గులో ఉంచి పాటలు పాడారు. అనంతరం ప్రధాన కూడళ్ల వద్ద బతుకమ్మలను ఉంచి ఒక్కొక్క పువ్వు వేసి "చందమామ.. చిత్తు చిత్తుల బొమ్మ" అంటూ పాటలు పాడుతూ బతుకమ్మ ఆడారు. తర్వాత గ్రామాల చెరువులు, కుంటల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. మహిళలు వాయినాలను ఇచ్చిపుచ్చుకున్నారు బతుకమ్మ సందర్భంగా బతుకమ్మ ఘాట్ ల వద్ద అధికారులు అన్ని ఏర్పాటు చేశారు.

# దుర్గామాత అనుగ్రహంతో.. ప్రజలందరికీ మంచి జరగాలి

**-ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి**

**- రైటర్ బస్తీ పెద్దమ్మ గుడి, పాల్వంచ పెద్దమ్మ తల్లి ఆలయాల్లో ప్రత్యేక పూజలు**

**(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 29 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)**

కొత్తగూడెం/పాల్వంచలి దుర్గామాత అనుగ్రహంతో ప్రజలందరికీ ఆటంకాలు తొలిగి మంచి జరగాలని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. కొత్తగూడెం పట్టణంలోని రైటర్ బస్తీ పెద్దమ్మతల్లి, పాల్వంచ జగన్నాథపురం ఆలయాల్లో దుర్గామాతకు నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ



కార్యక్రమాల్లో మాజీ జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఆళ్ల మురళి, జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, తూము చౌదరి, పెద్ద బాబు,



యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్, పెద్దమ్మ తల్లి గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరావు, రైల్వే బోర్డు సభ్యులు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ పండుగ ఉత్సవాలు



**వెల్దుర్తిమండలప్రతిని సెప్టెంబర్,29(తెలంగాణ పత్రిక):**

వెల్దుర్తి మాసాయిపేట మండలాల్లో సోమవారం సద్దుల బతుకమ్మ పండుగ ఉత్సవాలు మహిళలు ఘనంగా జరుపుకున్నారు. వెల్దుర్తి మాసాయిపేట మండలంలోని వెల్దుర్తి చర్లపల్లి కుకునూరు ఉప్పు లింగాపూర్ కొప్పులపల్లి బొమ్మారంపల్లి గ్రామాలతో పాటు పలు గ్రామాల్లో మహిళలు తిరక్క పువ్వులను తెచ్చి బతుకమ్మలను పిలిచి గౌరమ్మలగా పూజించి పలు గ్రామాల వద్ద బతుకమ్మ ఉత్సవాలు జరుపుకున్నారు అనంతరం స్థానిక చెరువులో నిమజ్జనం చేశారు వెల్దుర్తి చర్లపల్లి ఉత్సవాలలో తాజా మాజీ సర్పంచ్ భాగ్యమ్మ మండల సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షుడు అశోక్ రెడ్డిలు పాల్గొన్నారు.

## తెలంగాణలో బతుకమ్మ పండుగకుకు ఎంతో గుర్తింపు

**-మండల బిజెపి పార్టీ ఉపాధ్యక్షుడు నరేష్**

**వెల్దుర్తిమండలప్రతిని సెప్టెంబర్,29(తెలంగాణ పత్రిక):**



తెలంగాణలో బతుకమ్మ పండుగకు ఎంతో గుర్తింపు ఉంటుందని వెల్దుర్తి మండల బిజెపి పార్టీ ఉపాధ్యక్షుడు నరేష్ అన్నారు.తెలంగాణలో అతి పెద్ద పండగ బతుకమ్మని తొమ్మిది రోజుల పాటు నిర్వహించే ఈ ఉత్సవాల్లో ప్రధానమైనది సద్దుల బతుకమ్మ తెలిపారు.. ఈ సద్దుల బతుకమ్మ సోమవారం దసరా గురువారం వేడుకలు. వెల్దుర్తి మండలం శేరిల్లా గ్రామం మహిళలు ఘనంగా జరుపుకున్న కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు తంగేడు, గునుగు, చామంతి, బంతి వంటి రకరకాల పూలతో తయారుచేసిన బతుకమ్మలను ప్రధాన కూడళ్ళు, దేవాలయాలు, పాఠశాల ప్రాంగణాలు వంటి చోట్ల ఉంచి వాటిచుట్టూ లయబద్ధంగా చప్పట్లు కొడుతూ మహిళలు ఆడిపాడారు. అనంతరం ఊరేగింపుగా తీసుకెళ్ళి ఆయా గ్రామాల్లో చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేసినట్లు తెలిపారు.

## వైభవంగా బతుకమ్మ సంబరాలు



**ఇల్లంతకుంట సెప్టెంబర్ 29 తెలంగాణ పత్రిక**

ఇల్లంతకుంట మండలంలో సోమవారం బతుకమ్మ వేడుకలను వైభవంగా నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు గాలిపెల్లి, కందికట్కూర్, వంతడుపుల, రహీంఖాన్ పేట, వేల్జిపూర్ పెద్ద లింగాపూర్ అనంతారం, తదితర గ్రామాల్లో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లో మహిళలు వివిధ రకాల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలను తమ ఇంటి ఎదుట వేసిన ముగ్గులో ఉంచి పాటలు పాడారు. అనంతరం ప్రధాన కూడళ్ల వద్ద బతుకమ్మలను ఉంచి ఒక్కొక్క పువ్వు వేసి "చందమామ.. చిత్తు చిత్తుల బొమ్మ" అంటూ పాటలు పాడుతూ బతుకమ్మ ఆడారు. తర్వాత గ్రామాల చెరువులు, కుంటల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. మహిళలు వాయినాలను ఇచ్చిపుచ్చుకున్నారు.

## స్వయంసేవక్ సంఘ్ ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విజయదశమి ఉత్సవాలు



**ఎలిగేడు, సెప్టెంబర్29, (తెలంగాణ పత్రిక) -**

ఎలిగేడు మండలం రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (RSS) వందేళ్ల స్థాపన ఉత్సవాలలో భాగంగా ఆర్ఎస్ఎస్ దూలికట్ట శాఖ ఆధ్వర్యంలో స్థానిక స్కూల్ ఆవరణ లో విజయదశమి ఉత్సవం ఆర్ఎస్ఎస్ నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో ప్రధాన వక్త దామెర సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ హిందువులలో ఐక్యతను పెంచేందుకు పంచ పరివర్తన పేరుతో ఆర్ఎస్ఎస్ కృషి చేస్తుందని తెలిపారు. 1925 సంవత్సరం దసరా రోజున ప్రారంభమైన ఆర్ఎస్ఎస్ నేడు దేశవ్యాప్తంగా విస్తృత శాఖలతో దేశభక్తి పూరిత హిందుత్వ సంస్థలతో ప్రపంచవ్యాప్తంగా పనిచేస్తుంది అని తెలిపారు. కార్యక్రమంలో ఉప మండల ప్రముఖ చీమల భూమేష్ ,భూసారపు విజయ్ కుమార్ ,మిట్ట శ్రీధర్ బాబు ,పులి తిరుపతి గౌడ్ ,ఉమేష్, బత్తిని శ్రీనివాస్, మెండా సాగర్ యాదవ్ ఎల్లయ్య గౌడ్ తిలక్ గౌడ్ మరియు ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ దేవాలయంలో నవరాత్రి ఉత్సవాలు

-శ్రీ సరస్వతి దేవి రూపంలో దర్శనం

కొడిమ్యాల, సెప్టెంబర్ 29. తెలంగాణ పత్రిక.



కొడిమ్యాల మండల కేంద్రంలో పోచమ్మ గుడి దగ్గర గల మన హనుమాన్ దేవాలయంలో నెలకొల్చిన అమ్మవారు 27వ తేదీ దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీ సరస్వతి దేవి రూపంలో భక్తులకు దర్శనం అర్చకులు దెందుకూరి భాస్కర్ ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు దర్శనం చేయించారు. అనంతరం భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా హనుమాన్ దేవాలయం భక్తులతో కలకలలాడింది. ఈ సందర్భంగా హనుమాన్ దేవాలయం నిర్వాహకులు గ్రామ ప్రముఖులు యువకుల దీక్షాపరులు భక్తులు గ్రామస్తులు మహిళలు భారీగా హాజరయ్యారు. ఈ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో సాగింది.

## జెడ్పిటిసి అభ్యర్థిగా అవకాశం కల్పించండి

-పార్టీ సహకారంతో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరేద్దాం గుజ్జుల మహేష్...

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి)



తలకొండపల్లి మండలంలో గత బిఆర్ఎస్ 10 సంవత్సరాల పాలనలో కాంగ్రెస్ పార్టీ కనుమరుగవుతున్న సమయంలో గుజ్జుల మహేష్ మండల అధ్యక్షుల బాధ్యతలు చేపట్టి కాంగ్రెస్ జెండాను భుజాన మోసి,ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉండి. తన సొంత నిధులతో అనేక కార్యక్రమాలను చేపట్టి పార్టీకి పూర్వ వైభవాన్ని తీసుకువచ్చారు.ఈ సందర్భంగా ఎంపీ మల్లురవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి కి వినతి పత్రం అందజేయడం జరిగింది. కష్టకాలంలో పార్టీకి అండగా ఉండి.కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేసిన గుజ్జుల మహేష్ కి కాంగ్రెస్ పార్టీ జెడ్పిటిసి అభ్యర్థిగా అవకాశం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.గుజ్జుల మహేష్ కు జడ్పిటిసిగా అవకాశం కల్పిస్తే తలకొండపల్లి గడ్డపై కాంగ్రెస్ జెండా రెపరెపలాడుతుందని,యువకుడిగా అందరికీ అందుబాటులో ఉండి పనిచేసే అవకాశాన్ని కల్పించాలని అధిష్టానాన్ని కోరారు.

## దసరా ఏర్పాట్ల కు ముస్తాబవుతున్న సాయిబాబా ఆలయం

ఆత్మకూర్ సెప్టెంబర్ 29, (తెలంగాణ పత్రిక):



ఆత్మకూరు మండల కేంద్రంలోని షిరిడి సాయిబాబా ఆలయంలో బాబా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దసరా ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లను పూర్తి చేసినట్లు ఆలయట్రస్ట్ చైర్మన్ కోమండ్ల చంద్రారెడ్డి తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 1వ తేదీ బుధవారం రోజున బాబా ఆలయంలో మధ్యాహ్నం మహా అన్నదాన కార్యక్రమం ప్రత్యేక పూజలు నిర్వహించబడు తాయి అన్నారు (. దసరా) విజయదశమి రోజున 5:30 కి ఉదయం కాగడ హారతి ,8:30 పురవీధుల్లో బాబా పలక సేవ 12:30 కు మధ్యాహ్న హారతి అనంతరం ఉద్వాసన మధ్యాహ్నం 3గంటలకి శమీ పూజ సమాధి ఉత్సవాలు నిర్వహించబడతాయని భక్తులు అధిక సంఖ్యలో సాయి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొని సాయిబాబా కృప పొందాలని తెలిపారు.

## గ్రామ అభివృద్ధికి విద్యుత్ లైట్లు అందజేత

-కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్...



తెలంగాణ పత్రిక (కల్వకుర్తి)

వెల్దండ మండల కేంద్రంలో దసరా పండుగను పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ నాయకులు, సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ గ్రామ పంచాయతీకి తన సొంత డబ్బుతో 1లక్ష రూపాయలతో 100 ఎల్ఈడి విద్యుత్ బల్బులను కోట మైసమ్మ గుడి వద్ద గ్రామ ప్రజలకు అందజేయడం జరిగింది. అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు తది తరులు పాల్గొన్నారు.

## నూతన పాఠశాల భవనం మంజూరు చేయాలని కలెక్టర్ కి వినతి

-ఎస్జిటి ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పులిజ్వాల సందీప్..

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి)



శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాల స్థానంలో నూతన భవనం మంజూరు చేయాలని ఎస్జిటి ఫోరం ఉపాధ్యక్షుడు పులిజ్వాల సందీప్ ప్రజావాణి కార్యక్రమంలో నాగర్ కర్నూల్ కలెక్టర్ బదావత్ సంతోష్ కి ఎస్జిటి ఫోరం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేయడం జరిగింది. ఊరుకొండ మండలంలో గుడిగానిపల్లి గ్రామంలో ఉన్న ప్రాథమికోన్నత పాఠశాల శిథిలావస్థలో ఉన్నందున, నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసి నూతన భవన నిర్మాణం చేయాలని కోరారు.

## లింగంపల్లి నగర రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ ఎస్ ఎస్) విజయదశమి ఉత్సవం చందానగర్ హుడా కాలనీ లోని లక్ష్మీ గణపతి ఆలయ ప్రాంగణంలో ఘనంగా జరిగింది

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, సెప్టెంబర్ 29,(తెలంగాణ పత్రిక)






రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ ఎస్ ఎస్) విజయదశమి ఉత్సవం లింగంపల్లి నగర లోని చందానగర్ హుడా కాలనీ లోని లక్ష్మీ గణపతి ఆలయ ప్రాంగణంలో ఘనంగా జరిగింది,ఈ కార్యక్రమంనికి ముఖ్య అతిథిగా, పీ సత్యనారాయణ రాజు, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ పాల్గొన్నారు, వక్తగా వింజనంపాటి రాఘవరావు, పాల్గొన్నారు, అనేక మంది రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ స్వయం సేవకులు పూర్ణ గణవేష్ (ఫుల్ యూనిఫారం) ధరించి పాల్గొన్నారు. కార్యక్రమంలో శక్తిని ఆరాధిస్తూ ఆయుధ పూజ చేయటం జరిగింది. మహిళలు శ్రీ లలితా సహస్ర పారాయణం, కోలాటం లో ఉత్సాహంగా పాల్గొనటం జరిగింది. భరతమాతను ఆరాధిస్తూ ఏకాత్మతా స్తోత్రం అందరూ కలిసి పఠించటం జరిగింది. ప్రేరణాదాయకమైన అమృతవచనం, శత వసంతాలు జరుపుకున్న సంఘ గీతాన్ని ఆలపించటం జరిగింది. వక్త మాట్లాడుతూ "అధర్మంపై ధర్మం యొక్క విజయం విజయదశమి. 1925 వ సంవత్సరం విజయదశమి రోజు ప్రారంభించబడ్డ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ అనేక అవరోధాలను అధిగమించి, ఎన్నో విజయాలను సాధించి ఈ 2025 వ సంవత్సరం విజయదశమికి 100 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. దేశ విభజన సమయంలో పాకిస్తాన్ లోని హిందువులు భారతదేశానికి చేరుకోవటంలో సహాయం చెయ్యటం, దేశ సంస్కృతికి చిహ్నమైన రామజన్మభూమి ఆలయ నిర్మాణం, కన్యాకుమారిలో వివేకానంద స్మారక నిర్మాణం, ప్రకృతి విపత్తులైన దివిసీమ ఉప్పెన, కరోనా సమయాలలో ప్రజలకు అండగా ఉండటం, వ్యక్తి నిర్మాణం ద్వారా ప్రజలలో దేశభక్తిని పెంచటం వంటివి ఆర్ ఎస్ ఎస్ విజయాలలో కొన్ని. ప్రజలు విలువలతో కూడిన జీవనాన్ని సాగించాలని పంచపరివర్తన్ పేరుతో పౌర విధులు, కుటుంబ ప్రబోధన, సామాజిక సమరసత, స్వదేశీ మరియు పర్యావరణ పరిరక్షణ అనే అంశాలను పాటించాలని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ నిర్దేశించింది అన్నారు..

## అంకిత భావం సేవలకు చిరస్థాయి గుర్తింపు

-కెఎన్ఆర్ సేవాదళం వ్యవస్థాపక అధ్యక్షులు మెకానిక్ బాబా...

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి)



విధి నిర్వహణలో ప్రదర్శించే అంకితభావం. సమాజంలో చిరస్థాయిలో కీర్తింప బడుతాయని.కెఎన్ఆర్ సేవాదళం వ్యవస్థాపక అధ్యక్షులు మెకానిక్ బాబా అన్నారు ఉద్యోగ విరమణ అనంతరం లభించే విశ్రాంత సమయం తమ అనుభవాన్ని సమాజ శ్రేయస్సు కోసం పాటుపడాలని వారు అన్నారు రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు గత కొన్ని సంవత్సరాలు. డి ఎం ఎచ్ ఓ గా విధులు నిర్వర్తించిన డాక్టర్ వెంకటేశ్వరరావు సోమవారం పదవి విరమణ చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పలువురు అధికారులు కందుకూర్ డిప్యూటీ డి ఎం హెచ్ డాక్టర్ గీత. ఆమనగల్ డ్రాయింగ్ ఆఫీసర్ డాక్టర్ మైమున. సన్మాన కార్యక్రమానికి హాజరై డి ఎం ఎచ్ ఓ వెంకటేశ్వరరావుని శాలువాతో సత్కరించారు అనంతరం ఎం హెచ్ ఓ వెంకటేశ్వరరావు. అధికారి చేసిన సేవలను ప్రశంసించారు ఈ కార్యక్రమంలో, జిల్లా డెమో అధికారి శ్రీనివాస్.ఎ ఓ షఫీ. ప్రోగ్రాం అధికారి అక్రమ్.డాక్టర్ రచన.జిల్లా అధికారి వినోద్. అన్నపూర్ణ.తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలకు పగడ్బందీగా ఏర్పాట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

నర్సాపూర్ ప్రతినిధి సెప్టెంబర్ :29(తెలంగాణ దిన పత్రిక)





మెదక్ జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలు అయిన ఎంపీటీసీ, జెడ్పిటిసి, గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలకు పగడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. సోమవారం కౌడిపల్లి మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలలో ఏర్పాటు చేయనున్న స్ట్రాంగ్ రూమ్ ,కౌంటింగ్ హాళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలో స్థానిక సంస్థలైన ఎంపీటీసీ ,జడ్పిటిసి, గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యులఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ఇచ్చిందని, నేటి నుంచి జిల్లాలో పకడ్బందీగా ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందన్నారు. ఏలాంటి సంఘటనలు జరగకుండా స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించాలన్నారు. స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ హాల్ లో సరైన వసతులు కల్పించాలన్నారు. అధికారులను మహాత్మ జ్యోతిబా పాఠశాలలో ఉన్న గదులు, సెక్యూరిటీ, మౌలిక వసతుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేటలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

నర్సంపేట సెప్టెంబర్ 29 తెలంగాణ పత్రిక





నర్సంపేటలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు సద్దుల బతుకమ్మ వేడుకల్లో అక్క చెల్లెళ్లు ఆటపాటలతో గౌరమ్మ ను గంగవడికి సాగనంపారు,బతుకమ్మ వేడుకల్లో చివరి రోజున 'సద్దుల బతుకమ్మ' లేదా 'పెద్ద బతుకమ్మ'గా గౌరమ్మను ఆరాధిస్తారు. ఈ ఏడాది ఆశ్వయుజ శుద్ధ అష్టమి (దుర్గాష్టమి) తిథి సోమ, మంగళవారాల్లో ఉండడడంతో... కొన్ని ప్రాంతాల్లో సోమవారం, మరికొన్ని చోట్ల మంగళవారం సద్దుల బతుకమ్మను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పెద్ద పళ్ళెంలో గుమ్మడి ఆకులు, రంగులు అద్దిన గునుగు పూలు, తంగేడు, ఇతర రంగురంగుల పూలతో బతుకమ్మను పేరుస్తారు. సద్దులను నైవేద్యం పెట్టి, పూజలు చేస్తారు. అనంతరం రాత్రి వరకూ ఆటపాటలతో అమ్మవారిని కొలిచి, బతుకమ్మలను నిమజ్జనం చేసారు.తొమ్మిది రోజుల బతుకమ్మ పేర్లు ఇవి: ఎంగిలిపూల బతుకమ్మ (మొదటి రోజు), అటుకుల బతుకమ్మ (రెండో రోజు), ముద్దపప్పు బతుకమ్మ (మూడో రోజు), నానేబియ్యం బతుకమ్మ (నాలుగో రోజు), అట్ల బతుకమ్మ (ఐదో రోజు), అలిగిన బతుకమ్మ (ఆరో రోజు), వేపకాయల బతుకమ్మ (ఏడో రోజు), వెన్నముద్దల బతుకమ్మ (ఎనిమిదో రోజు), మరియు సద్దుల బతుకమ్మ (తొమ్మిదో రోజు). ఈ పండుగ తెలంగాణ రాష్ట్ర సంస్కృతిలో భాగం, పూలను దైవంగా ఆరాధించి తొమ్మిది రోజుల పాటు ఘనంగా జరుపుకుంటారు. బతుకమ్మ పండుగ తొమ్మిది రోజులు మరియు వాటి పేర్లు ఎంగిలిపూల బతుకమ్మ: బతుకమ్మ పండుగ మొదటి రోజు, ఇది మహాలయ అమావాస్యతో ప్రారంభమవుతుంది. అటుకుల బతుకమ్మ: రెండవ రోజు అటుకులతో నైవేద్యం సమర్పిస్తారు.ముద్దపప్పు బతుకమ్మ: ఈ రోజు ముద్దపప్పు, పాలు, బెల్లంతో నైవేద్యం చేస్తారు. నానేబియ్యం బతుకమ్మ: నానేసిన బియ్యం, పాలు, బెల్లం కలిపి నైవేద్యం చేస్తారు. అట్ల బతుకమ్మ: ఐదవ రోజున అట్ల బతుకమ్మను జరుపుకుంటారు. అలిగిన బతుకమ్మ: ఆరవ రోజున "అలిగిన బతుకమ్మ" పేరుతో వేడుక జరుగుతుంది. వేపకాయల బతుకమ్మ: ఈ రోజు వేప చెట్టు పండ్ల ఆకారంలో రైస్ ఫ్లోర్‌ను డీప్‌ఫ్రై చేసి నైవేద్యంగా సమర్పిస్తారు. వెన్నముద్దల బతుకమ్మ: ఎనిమిదో రోజు వెన్నముద్దల బతుకమ్మ పేరుతో జరుపుకుంటారు. సద్దుల బతుకమ్మ: తొమ్మిదో రోజున "సద్దుల బతుకమ్మ" లేదా "పెద్ద బతుకమ్మ" అనే పేరుతో పండుగ ముగుస్తుంది.

## పోతంశెట్టిపల్లి దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో దుర్గామాతకు బోనాలు

తెలంగాణ పత్రిక/ కొల్చారం)



మండల పరిధిలోని పోతంశెట్టిపల్లి గ్రామంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల ను పుర స్కరించుకొని దుర్గమ్మ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం గ్రామంలోని బోనాల కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిం చారు.మహిళలు బోనాలను అందంగా అలంకరించి బోనాలను గ్రామంలోని పురవీధుల గూడా డప్పు చప్పుళ్ళు శివసత్తుల నృత్యాలు, పోత రాజుల విన్యాసాలు గావు కేకలు, యువకుల కేరింతల మధ్య బోనాలను ఊరేగింపు గ్రామంలోని దుర్గామాత ఆలయం వరకు ఊరేగింపుగా తీసుకువచ్చి దుర్గ భవాని ఆలయం చుట్టూ మహిళలు బోనాలతో ప్రదక్షిణాలు చేసి దుర్గ భవాని మాతకు ప్రత్యేక పూజలు చేసి బోనాలను, నైవేద్యాలు సమర్పించి ముక్కులు చెల్లించుకున్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పోతంశెట్టిపల్లి మాజీ సర్పంచ్ నాగరాణి నర్సింలు మాజీ ఎంపీటీసీ సిద్ధి రాములు భాగ్యలక్ష్మ ,నర్సింలు యాదగిరి అశోక్ రమేష్ దుర్గ ప్రసాద్ సత్తి రాకేష్ ప్రదీప్ నరేష్ మల్లేష్ నరేందర్ రాకేష్ వినయ్ శీను వెంకటేష్ గ్రామ ప్రజలు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.ఐ. గా పదోన్నతి పొందిన పోతు లక్ష్మారెడ్డి

**ఆత్మకూరు సెప్టెంబర్ 29, (తెలంగాణ పత్రిక):**

ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన పోతు లక్ష్మారెడ్డి ఎస్సైగా పదోన్నతి పొందినందుకు గ్రామ ప్రజలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఏ ఎస్ ఐ స్థాయి నుండి కృషి, పట్టుదల, నిజాయితీ, క్రమశిక్షణతో ఎస్ ఐ పదవికి పదోన్నతి పొందడం మాకు గర్వకారణం.అని గ్రామ ప్రజలు తెలిపారు. లక్ష్మారెడ్డి చిన్ననాటి నుండే , వ్యవసాయ దారుని స్థాయి నుండి అంచెలంచెలుగా పైకి ఎదగడం



ఆయన అచంచలమైన మనోబలానికి నిదర్శనం. స్వయంకృషి, నిజాయితీ, కష్టపడి పనిచేయడం, సమాజసేవ పట్ల అంకితభావం వలన ఆయన ఈ స్థాయికి చేరుకున్నారు. ఈ విజయంతో ఆగిపోకుండా, భవిష్యత్తులో మరింత ఉన్నతమైన పదవులు అధిరోహించి, ప్రజలకు ఆదర్శప్రాయంగా నిలవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని గ్రామ ప్రజలు అభినందనలు తెలియజేశారు.

# బతుకమ్మ ఉత్సవానికి ఘనమైన ముగింపు సద్దుల బతుకమ్మ

**తెలంగాణ,చిట్యాల:**

దుర్మార్గుడైన దుర్గముడు అనే రాక్షసుణ్ని సంహరించి, సకల లోకాలను కాపాడిన ఆదిశక్తి.. దుర్గామాతగా కొలువుదీరిన మహోన్నతమైన రోజును దుర్గాష్టమిగా జరుపుకొంటారు. అలసిన అమ్మవారికి ఘనమైన పాకాలు నివేదన చేస్తారు భక్తులు. 'పాయసాన్నప్రియా, దధ్యాన్నాసక్త హృదయా, ముద్గౌదనాసక్త చిత్తా, హరిద్రాన్నైక రసికా, గుడాన్న ప్రీతి మానసా' అంటూ అమ్మకు



రకరకాలైన నైవేద్యాలు సమర్పిస్తారు. గ్రామీణులు సద్దుల పేరుతో పులగం, పులిహోర, చిత్రాన్నం, నువ్వులసద్ది, కొబ్బరిసద్ది, పెరుగన్నం ఇలా వివిధ రకాలైన సద్దులు చేస్తారు. అందుకే చివరి రోజు వేడుకకు సద్దుల బతుకమ్మ అనే పేరు వచ్చింది. మిగతా రోజులకన్నా భిన్నంగా, పెద్ద పెద్ద బతుకమ్మలు పేరుస్తారు. సాయంత్రం కాగానే పిల్లాజెల్లా అందరూ బతుకమ్మ ఆడటానికి అందంగా ముస్తాబై కదలివస్తారు. మగవాళ్లు సైతం ఈ ముచ్చటను చూసేందుకు ఉత్సాహం కనబరుస్తారు. ఊరంతా చెరువు కట్టకు ఊరేగింపుగా తరలివెళ్తారు.

# హైదరాబాద్ పటాన్ చెరు ఇక్రిసాట్(అంతర్జాతీయ మెట్ట పంటల పరిశోధన కేంద్రం) ను సందర్శించిన కామారెడ్డి ఎమ్మెల్యే







**కామారెడ్డి ,సెప్టెంబర్ 29,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

హైదరాబాద్ పరిధిలోని పటాన్చెరువులో గల అంతర్జాతీయ మెట్ట పంటల పరిశోధన కేంద్రం ను కామారెడ్డి శాసనసభ్యులు కాటేపల్లి వెంకటరమణారెడ్డి సోమవారం సందర్శించారు ఇక్రిసాట్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ హిమాన్షు పాఠక్, ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ హరి కిషన్ రెడ్డి ఇతర శాస్త్రవేత్తలు ఇక్రిసాట్ లో జరుగుతున్న వ్యవసాయ పరిశోధనల గురించి శాసనసభ్యులకు వివరించడం జరిగింది. డాక్టర్ హిమాన్షు పాఠక్, డైరెక్టర్ జనరల్ ఇక్రిసాట్ శాసనసభ్యులు తో ప్రత్యేకంగా సమావేశమై హైదరాబాదులో అంతర్జాతీయ మెట్ట ప్రాంత పంటల పరిశోధన కేంద్రం స్థాపించినప్పటి నుండి ఇప్పటివరకు జరిపిన ప్రముఖ పరిశోధనల గురించి ఇక్రిశాట్ ప్రాధాన్యత గురించి ,ఆఫ్రికా , ఇతర ప్రపంచ దేశాల రైతులకు చేస్తున్న సేవల గురించి తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా శాసన సభ్యులు డైరెక్టర్ జనరల్ తో ప్రస్తుత వ్యవసాయ సవాళ్లు మరియు వారి అనుభవాలను పంచుకోవడం జరిగింది.కందులు, వేరుశనగ, జొన్నలు, సజ్జలు, శనగ, రాగులు మరియు తృణ ధాన్యాల నూతన వంగడాల అభివృద్ధి మరియు ఆయా పంటల సాగు మెలకువల గురించి ప్రదర్శనల్ని తిలకించి ఆయా పంటల శాస్త్రవేత్తలతో చర్చించడం జరిగింది. ఇటీవల అభివృద్ధి పరచిన 90 రోజుల పంటకాల పరిధి గల కంది వంగడాన్ని చూడడం జరిగింది. రైతుల అభ్యున్నతికై ఇక్రిసాట్ ఏ విధంగా ఉపయోగపడగలదో తెలుసుకునేందుకు వ్యవసాయ శాస్త్రవేత్తలతో ముఖాముఖి చర్చించడానికి ఈ పర్యటన చేపట్టినట్లు శాసనసభ్యులు తెలియజేశారు. సమాజంలో ఇతర వినియోగదారుల మాదిరిగా రైతుల ముంగిట్లోకి అన్ని రకాల సర్వీసుల్ని అందించడం రైతులు పండించిన పంట ఉత్పత్తులని మంచి గిట్టుబాటు ధరకి అమ్ముకునే అవకాశం కల్పించే వీలును శాస్త్రవేత్తల్ని అడిగి తెలుసుకోవడం జరిగింది. మన తెలంగాణలో ఉన్న ఏకైక అంతర్జాతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రాన్ని మన రాష్ట్ర రైతాంగ అభివృద్ధికై ఎంతగానో వినియోగించుకోవచ్చని అభిప్రాయపడ్డారు. శాసనసభ్యులు ఇక్రిశాట్ నందు కలియతిరిగి అక్కడ జరిపే పంటల ప్రదర్శనల్ని, ప్రయోగశాలల్ని, ఎగ్జిబిషన్ ని మరియు జీన్ బ్యాంక్ ని సందర్శించడం జరిగింది. ఇక్రిసాట్ నందు ఇటీవల కాలంలో చిరుధాన్యాలపై నిర్వహించిన పరిశోధనలు రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని శాసనసభ్యులు అభిప్రాయపడ్డారు. కామారెడ్డి ప్రాంతం వ్యవసాయ పరిస్థితులకు చిరుధాన్యాల సాగుకు ఎంతగానో అనుకూలంగా ఉంటుందని శాస్త్రవేత్తలు తెలియజేశారు. ఈ ప్రాంత రైతులు ముందుకు వచ్చి ఆసక్తి చూపినట్లయితే ఎంపిక చేసిన గ్రామాలలో చిరుధాన్యాల సాగును పెద్ద ఎత్తున చేపట్టవచ్చని దానికి ఇక్రిశాట్ సహకారం ఉంటుందని తెలియజేశారు.అలాగే శాసన సభ్యులు కూడా కామారెడ్డి నియోజకవర్గం లో చిరుధాన్యాల సాగుకు రైతులు ఆసక్తి కనపరుస్తున్నారు అని తెలియచేయడం తో శాస్త్రవేత్తలు తమ వంతు సహకారం అందిస్తాం అని తెలియచేయడం జరిగింది.మరియు సమ భావన సంఘాలకు ఇక్రిశాట్ వారి సహకారంతో అమలు చేస్తున్న పథకాన్ని కామారెడ్డి నియోజకవర్గం లో శాసన సభ్యుల సహకారం తో విజయవంతం గా అమలు పరుస్తామని శాస్త్రవేత్తలు తెలియచేశారు. ఈ కార్యక్రమం లో శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

# " ఘనంగా సద్దుల సంబరం...ఆడి పడిన మహిళలు!

**-పల్లెల్లో అంబరానంటిన బతుకమ్మ సంబరాలు.**

**సదాశివ్ నగర్ ,సెప్టెంబర్ 29,( తెలంగాణ పత్రిక)**

సదాశివనగర్ మండలంలో బతుకమ్మ సంబురాలు వైభవంగా జరిగింది.పూల వేడుకలో ఆడపడుచులు ఉత్సాహంగా పాల్గొన్నారు.యువతులు,చిన్నారుల ఆటపాటలతో సందడి చేస్తున్నారు. ప్రపంచమంతా పూలతో దేవుడిని పూజిస్తే.. ఆ పూలనే దేవుడిగా పూజించే బతుకమ్మ పండగ మండల వ్యాప్తంగా గ్రామాల్లో ఘనంగా జరిగింది.ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమైన బతుకమ్మ సంబరాలు.. చివరి రోజు (నేడు)సద్దుల బతుకమ్మతో ముగుస్తుంది. ప్రతి గ్రామాల్లో సద్దుల బతుకమ్మ శోభ



సంతరించుకుంది.తెలంగాణసంస్కృతి,సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా జరుగాయి.8 రోజులపాటు తీరొక్క పూలతో బతుకమ్మను ఆడి పాడిన మహిళలు..ఈ రోజు సద్దుల బతుకమ్మను అత్యంత వైభవంగా జరుపుకున్నారు. పూలనే పూజించే పండుగలో రాష్ట్రంలోని ఆడపడుచులు.. చిన్నా పెద్ద తేడా లేకుండా పాల్గొన్నారు.గునుగు,తంగేడు,తీరొక్క పువ్వులతో పేర్చిన బతుకమ్మలను సాయంత్రం గ్రామ,వార్డు కూడళ్లలోకి తీసుకొచ్చి ఉయ్యాల పాటలు పాడారు. బతుకమ్మలను చెరువులు,కాలువలతో పాటు బతుకమ్మ ఘాట్లలో నిమజ్జనం చేసి వెళ్లిరా గౌరమ్మను సాగనంపారు.ఆ తర్వాత మహిళలు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు.

# ప్రైవేట్ ఫైనాన్స్ వేధింపులు భరించలేక యువకుడు ఆత్మహత్య

**కామారెడ్డి, సెప్టెంబర్ 29,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

ప్రైవేట్ ఫైనాన్స్ వేధింపులు తాళలేక ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలంలో చోటుచేసుకుంది. బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారంమాచారెడ్డి మండలంలోని చుక్కాపూర్ గ్రామానికి చెందిన రమేష్ భవన నిర్మాణ రంగంలో లేబర్?గా పనిచేస్తున్నాడు. 2024 జూలైలో కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫైనాన్స్?లో రమేష్ తన ఇంటిపై రూ.6 లక్షల లోన్ తీసుకున్నాడు. ఈఎంఐ రెగ్యులర్?గా చెల్లించిన రమేష్ గత జులై, ఆగస్టు, సెప్టెంబర్ నెలలకు సంబంధించిన ఈఎంఐలు ఆర్థిక పరిస్థితులు సహకరించకపోవడంతో చెల్లించలేదు. దాంతో కొద్ది రోజులుగా ఫైనాన్స్ కంపెని ప్రతినిధులు ఫోన్లు చేస్తూ తరచుగా వేధింపులకు గురి చేస్తున్నారు. పైగా రమేష్ ఇంటికి 'ఈ ప్రాపర్టీ లీగల్ ప్రాసెస్ లో ఉన్నది. దీనిపై ఎలాంటి లావాదేవీలు జరపరాదు' అని ఫైనాన్స్ కంపెనీ పేరుతో నోట్? రాశారు. దీంతో మనస్తాపానికి గురై ఇంట్లో దులానికి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సందర్భంగా రమేష్ భార్య సంధ్య మాట్లాడుతూ.. తన భర్త రమేష్ ఫైనాన్స్ వేధింపులకు ఆత్మహత్య చేసుకున్నాడని, ఇలాంటి వేధింపులతో మరొక ప్రాణం పోకుండా పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. మృతుడు రమేష్?కు కొడుకు అశ్విత్ కూతురు ఆద్య ఉన్నారు.



# తలకొండపల్లి జడ్పీటిసి బరిలో ఉంటా

**-యువ నాయకుడు ఉప్పనమోని తిరుపతి...**

**తెలంగాణ పత్రిక కల్వకుర్తి ప్రతినిధి**



కల్వకుర్తి నియోజకవర్గం లోని తలకొండపల్లి జెడ్పిటిసి స్థానం బీసీ జొన్నలు రావడంతో తలకొండపల్లి గ్రామానికి చెందిన ఉప్పెనమోని తిరుపతి బరిలో ఉంటున్నట్లు తెలిపారు. గతంలో కాంగ్రెస్ పార్టీలో యువజన కాంగ్రెస్ విభాగంలో చురుకైన పాత్ర పోషించి తలకొండపల్లి మండలానికి పలు సేవా కార్యక్రమాలు అందించిన నాకు ప్రజలు తప్పకుండా విజయం సాధించే దిశలో నడుపుతారని తిరుపతి అన్నారు. ప్రస్తుతం బిఆర్ఎస్ పార్టీలో ఉంటూ కార్యకర్తలకు ధైర్యం చెప్పే నాయకుడని పేరుగాంచిన తనను ప్రజల మంచి కోరే వ్యక్తిత్వం చిన్ననాటి నుండి రాజకీయం పైన మక్కువతో ప్రజలకు సేవ చేయాలను ఉద్దేశంతో తలకొండపల్లి జెడ్పిటిసి బరిలో ఉంటానని తిరుపతి తెలిపారు.

# వినతి పత్రం అందజేత




**గుండాల తెలంగాణ పత్రిక :( యాదాద్రి)**

యాదాద్రి భువనగిరి జిల్లా లోని 17 మండలాల్లో జనాభా దమాషా 2011 జనాభా ప్రకారం ఎరుకల కులానికి స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా ఎంపీపీ,జడ్పీటిసి స్థానాలకు అవకాశం కల్పించాలని కోరుతూ సోమవారం కలెక్టర్, ఆర్డీవో కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అంగిడికిష్టయ్య, డి.వెంకన్న,డి రాములు, స్వామి, యాదగిరి, నవీన్, సాయమ్మ పవిత్ర తదితరులు పాల్గొన్నారు.

# పల్లె పల్లెనా సంబరంగా సాగిన సద్దుల బతుకమ్మ వేడుకలు..

**వీణవంక ప్రతినిధి,సెప్టెంబర్ 29(తెలంగాణ పత్రిక ).**



వీణవంక మండల పరిధిలో గల 26 గ్రామాలలో సోమవారం సద్దుల బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. అక్క చెల్లెలు ఉదయం వేళ స్నానమాచరించి, భక్తిశ్రద్ధలతో రకరకాల పువ్వులతో, బతుకమ్మను పేర్చి, నైవేద్యాన్ని సమర్పించారు.సాయంత్రసమయానఅక్క చెల్లెలు నూతన వస్త్రాలు ధరించి, పేర్చిన బతుకమ్మలను గ్రామాలలోని బతుకమ్మ ప్రాంగణాల వద్దకు తీసుకువెళ్లి, బతుకమ్మ పాటలు పడుతూ, సత్తులు పంచుతూ, బతుకమ్మను దగ్గర్లోని చెరువులలో, చెక్ డ్యాములలో వదిలారు. అనంతరం వెంట తీసుకువెళ్లన సత్తులను వాయనం ఇచ్చిపుచ్చుకుంటూ, మహిళలు సరదాగా గడిపారు.పల్లెలలో బతుకమ్మ సంబరాలను కుటుంబ సమేతంగా సంతోషంగా జరుపుకున్నారు.

# సద్దుల బతుకమ్మ సంబరాలలో ఆచారం కార్పొరేటర్ శాంతి సాయి చంద్ర శేఖర్



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ సెప్టెంబర్ 29 తెలంగాణ పత్రిక**



సద్దుల బతుకమ్మ ను నాచారం డివిజన్లో మహిళలు ఘనంగా జరుపుకున్నారు
డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి శాంతి సాయిజెన్ శేఖర్ వారి నివాసం వద్ద ఏర్పాటుచేసిన బతుకమ్మ సంబరాలలో పాల్గొనడం జరిగింది. అలాగే అన్నపూర్ణ కాలనీలో ఏర్పాటు చేసిన బతుకమ్మ సంబరాలలో కలిసి ఆడటం జరిగింది.

# మండలంలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**-సంతోషంగా ఆడి పాడిన మహిళలు..**

**చిగురుమామిడి,సెప్టెంబర్ 29(తెలంగాణ పత్రిక):**



పూలను పూజించి,పకృతిని ఆరాధించే తెలంగాణ ఆడబిడ్డల పూల పండుగ,తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టే బతుకమ్మ పండుగ వేడుకలను కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని 17గ్రామాల్లో సంబరాలు అంబరాన్ని అంటాయి.సోమవారం ఉదయం నుంచే ఆడబిడ్డల సందడి మొదలైంది.తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలను సాయంత్రం ప్రముఖ కూడళ్ల వద్దకు చేర్చి ఆడిపాడగా,ఊరారా జాతర సాగింది.ఊర చెరువుల వద్ద విద్యుత్ బల్బులను ఏర్పాటుచేసి,పలు గ్రామాల్లో డీజే లను ఆయా గ్రామ పంచాయతీల స్పెషల్ ఆఫీసర్లు,కార్యదర్శిలు మహిళలకు,ప్రజలకు ఇబ్బందులు పడకుండా తగు ఏర్పాట్లను చేశారు.

## ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలోని తూచా తప్పకుండా పాటించాలి

-రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని
-స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించిన ఎన్నికల సంఘం కమిషనర్




పెద్దపల్లి,ప్రతినిధి సెప్టెంబర్ 29 ( తెలంగాణ పత్రిక )



ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలోని తూచా తప్పకుండా పాటించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని అన్నారు .సోమవారం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు . సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, డిసిపి కరుణాకర్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్రంలో ఎంపిటిసి, జడ్పిటిసి , గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికల నిర్వహణ రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిందని అన్నారు. 2 విడతలలో స్థానిక సంస్థల,2 విడుతలలో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగుతాయన్నారు.ఎన్నికల షెడ్యూల్ విడుదల జరిగిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి వెంటనే ఎన్నికలు జరిగే గ్రామీణ ప్రాంతాలలో అమలు లోకి రావడం జరుగుతుందని అన్నారు. ఎం.సి.సి నిబంధనల ప్రకారం 24 గంటలు, 48 గంటలు, 72 గంటల లోపు తీసుకోవాల్సిన చర్యలను చేపట్టే రిపోర్ట్ అందించాలన్నారు.బ్యాలెట్ బాక్స్ పోలింగ్ పర్సనల్ ట్రైనింగ్స్ సరిపోయేంత మెటీరియల్ అన్ని సరిగా చూసుకోవాలని తెలిపి ఉన్నారు.ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ నరేందర్,డి.పి.ఓ.వీర బుచ్చయ్య, ఆర్డీవో పెద్దపల్లి గంగయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పిడిఎస్ బియ్యం అక్రమంగా తరలిస్తున్న వాహనాన్ని పట్టుకున్న

-మెదక్ ట్రాస్క్ ఫోర్స్ అధికారులు
-చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని
-మెదక్ జిల్లా ఎస్పీ డి శ్రీనివాసరావు హెచ్చరించారు

వెల్దుర్తిమండలప్రతిని సెప్టెంబర్,29(తెలంగాణ పత్రిక):





ఈ రోజు మెదక్ టాస్క్ ఫోర్స్ అధికారులు శంకరంపేట్-ఎ మాండలం, ఉతులూర్ గ్రామ పరిధిలో 40 పీడీఎస్ బియ్యం సంచులను అక్రమంగా తరలిస్తున్న మహీంద్రా బొలెరో వాహనాన్ని అదుపులోకి తీసుకున్నారు. వాహనం మరియు స్వాధీనం చేసుకున్న బియ్యం సంచులను శంకరంపేట్-ఎ పోలీస్ స్టేషన్‌కు తరలించి, కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, మాట్లాడుతూ జిల్లాలో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు కూడా ఇలాంటి సమాచారాన్ని పోలీసులకు అందించి సహకరించాలి అని తెలిపారు.

## సంబురాల సద్దుల బతుకమ్మ.... మంత్రి పొంగులేటి



(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 29 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

సద్దుల బతుకమ్మ సంబరాలలో భాగంగా అక్కచెల్లెళ్లతో కలిసిఆడి పాడిన తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి సోమవారం పాలేరు నియోజకవర్గంలో పర్యటించారు. పర్యటనలో భాగంగా కూసుమంచి మండలం నాయకన్ గూడెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన సద్దుల బతుకమ్మ వేడుకలో పాల్గొన్నారు. మహిళలతో కలిసి బతుకమ్మ ఆడిన మంత్రి శ్రీనివాస రెడ్డి పండుగ సందర్భంగా ప్రజలకు సద్దుల బతుకమ్మ, విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు.

# "స్థానిక" సమరానికి బీజేపీ సై....

-ఢిల్లీలోనే కాదు....ఈసారి గల్లీ గల్లీలోనూ కాషాయ జెండా ఎగరేయబోతున్నాం
-కరీంనగర్, సిరిసిల్ల జడ్పీ పీఠాలను కైవసం చేసుకుని కొత్త చరిత్రను లిఖిస్తాం
-ఐపీఎల్, ఆసియా కప్ భారత్ దే....
-రేపు జరగబోయే కేపీఎల్, ఎస్పీఎల్ కప్ కాషాయానిదే
-స్థానిక నగారా నేపథ్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యలు...

కరీంనగర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 29:

స్థానిక సంస్థల ఎన్నికల సమరానికి బీజేపీ సిద్ధంగా ఉందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రకటించారు. "నాకు రాజకీయ జన్మనిచ్చిన కరీంనగర్ పార్లమెంట్ ప్రజల కోసం, కాషాయ జెండాను నమ్ముకున్న నా కార్యకర్తలను గెలిపించడం కోసం ఢిల్లీ ఎన్నికల్లోనే కాదు... గల్లీ ఎన్నికల్లోనూ కొట్లాడేందుకు నేను సిద్ధం. స్థానిక సమరంలో ఈసారి బీజేపీ కొత్త చరిత్రను లిఖించబోతోంది. కరీంనగర్, సిరిసిల్ల జిల్లా పరిషత్ పీఠాలపై కాషాయ జెండా ఎగరేసి తీరుతాం" అని స్పష్టం చేశారు. ఆసియా కప్, ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ లలో ఇండియా ఘన విజయం సాధించినట్లుగానే రేపు జరగబోయే కరీంనగర్ పల్లె లీగ్ (కేపీఎల్ లీగ్), సిరిసిల్ల పల్లె లీగ్ (ఎస్పీఎల్) స్థానిక పోటీల్లోనూ బీజేపీ అభ్యర్థుల గెలుపు తథ్యమన్నారు. పార్టీని నమ్ముకుని ఏళ్ల తరబడి పనిచేస్తున్న నిఖార్సైన బీజేపీ కార్యకర్తలకే ఈసారి ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్ ఎన్నికల్లో టిక్కెట్లు ఇస్తామని ప్రకటించారు. టిక్కెట్లు ఇవ్వడంతోపాటు గెలిపించుకుని కాషాయ కార్యకర్తల నుదుటిన విజయ తిలకం దిద్దుతామని తెలిపారు.స్థానిక ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయడాన్ని భారతీయ జనతా పార్టీ పక్షాన స్వాగతిస్తున్నాం. నాటి బీఆర్ఎస్, నేటి కాంగ్రెస్ ప్రభుత్వాల పాలనా వైఫల్యాలవల్ల స్థానిక సంస్థలు పూర్తిగా నిర్వీర్యమైనయ్. గత బీఆర్ఎస్ పాలనలో పంచాయతీలకు నిధులివ్వకపోవడమే కాక అభివృద్ధి పేరుతో నాటి సర్పంచులు చేసిన పనులకు కూడా బిల్లులివ్వకుండా వేధించింది. కేంద్రం నుండి వచ్చిన నిధులను సైతం దారి మళ్లించింది. కాంగ్రెస్ పార్టీకి అధికారం అప్పగిస్తే రాష్ట్ర ప్రభుత్వం వద్ద పైసల్లేవంటూ స్థానిక సంస్థలకు నిధులివ్వకుండా ఈ పార్టీ చేతులెత్తేసింది. దేశ చరిత్రలో 22 నెలలుగా పంచాయతీలకు నయాపైసా విడుదల చేయని రాష్ట్ర ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది తెలంగాణ మాత్రమే. పంచాయతీ సిబ్బంది జీతాలివ్వడం లేదు. ట్రాక్టర్లకు డీజిల్ పైసలు కూడా ఇయ్యడం లేదు. పంచాయతీల్లో అంతో ఇంతో అభివృద్ధి చెందుతోందంటే ప్రియతమ ప్రధాని నరేంద్రమోదీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వమే కారణం. ఏటా క్రమం తప్పకుండా పంచాయతీలకు ఠంచన్ గా నిధులను ఇస్తోంది కేంద్ర ప్రభుత్వమే. జాతీయ ఉపాధి హామీ పథకం మొదలు సెంట్రల్ రోడ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్(సీఆర్ఐఎఫ్), ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన దాకా ఈరోజు గ్రామాల్లో జరిగే అభివృద్ధి పనులన్నీ కేంద్ర నిధులతో చేస్తున్నవే. స్థానిక సంస్థల పాలక మండళ్ల గడువు ముగిసి రెండేళ్లు కావొస్తున్నా కాంగ్రెస్ పాలకులు ఎన్నికలను నిర్వహించకపోవడంవల్ల రాజ్యాంగం ప్రకారం కేంద్రం నుండి వచ్చే నిధులు కూడా ఆగిపోయాయి. దీనికి ప్రస్తుత కాంగ్రెస్ పాలకులే కారణం. కేంద్రం నుండి నిధులు ఆగిపోవడంతో మళ్లీ ఎన్నికలు నిర్వహించి ఆ నిధులు తెచ్చుకోవాలనుకుంటున్నారే తప్ప స్థానిక ఎన్నికలు నిర్వహించి గ్రామాలను, మండలాలను అభివృద్ధి చేసుకుందామనే ఆసక్తి కాంగ్రెస్ పాలకులకు లేనే లేదు. ఈ నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలకు కాంగ్రెస్ చేసిన మోసాలను ఇంటింటికీ తీసుకెళ్లి ఎండగడతాం. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన 6 గ్యారంటీలు, 420 హామీలను అమలు చేయకుండా ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ద్రోహాన్ని పల్లెపల్లెకూ వివరిస్తాం. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ చేసిన పాపాలను సైతం వివరించి ప్రజల ముందు దోషులుగా నిలబెడతాం. పొరపాటున కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల మాయ మాటలు నమ్మి గెలిపిస్తే ఈసారి ఊరు వల్లకాడు అవుతుందనే వాస్తవాన్ని ప్రజల ముందుంచుతాం. అదే సమయంలో గ్రామ పంచాయతీలకు మోదీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులతోపాటు ఆ నిధులవల్ల జరిగిన అభివృద్ధిని సైతం ఇంటింటికీ వివరిస్తాం. ఢిల్లీలోనే కాదు....ఈసారి జరగబోయే ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని గల్లీ గల్లీలోనూ కాషాయ జెండా ఎగరేస్తాం. అత్యధిక మండల పరిషత్ పీఠాలతోపాటు కరీంనగర్, సిరిసిల్ల జిల్లా పరిషత్ పీఠాలను సైతం కైవసం చేసి ఈ కొత్త చరిత్రను లిఖించబోతున్నాం. బీజేపీ పక్షాన నిలబడే అభ్యర్థులను ఆశీర్వదించి అక్కున చేర్చుకోవాలని కరీంనగర్ పార్లమెంట్ ప్రజలకు విజప్తి చేస్తున్నా. ఈ సందర్భంగా బీజేపీ కార్యకర్తలకు నేను చెప్పేదొక్కటే. ఈ ఎన్నికల్లో గెలిచే అవకాశమున్న నాయకులకు మాత్రమే టిక్కెట్లు ఇస్తాం. అభ్యర్థుల ఎంపిక కోసం ఇప్పటికే సర్వే టీంలు ఒక దఫా సర్వే పూర్తి చేశాయి. రిజర్వేషన్లు ఖరారైన నేపథ్యంలో నిన్నటి నుండి సర్వే టీంలు రంగంలోకి దిగాయి. అభ్యర్థుల ఎంపిక విషయంలో పైరవీలకు తావు లేకుండా నిష్పక్షపాతంగా వ్యవహరిస్తాం. గెలుపే గీటురాయిగా భావించి టిక్కెట్లు ఇస్తాం. పార్టీని నమ్ముకుని కష్టపడి పనిచేస్తున్న నాయకులు కొన్ని చోట్ల గెలిచే అవకాశం లేకపోయినా, రిజర్వేషన్ల మూలంగా టిక్కెట్లు రాకపోయినా నిరాశ చెందవద్దు. వారికి పార్టీలో, ఇతరత్రా పదవుల్లో సముచిత స్థానం కల్పించి గౌరవిస్తాం. అంతిమంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేసి అత్యధిక స్థానాలు సాధించి కాషాయ జెండా సత్తాను చాటాలని కోరుతున్నా అని అన్నారు.

## ఎంపీ వంశీ గడ్డం కృషితో రామగిరి ఖిల్లాకు రోప్‌వే ఆమోదం

పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ 29 ( తెలంగాణ పత్రిక )



రామగిరి ఖిల్లా పర్యాటకాభివృద్ధి కోసం ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న రోప్‌వే ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వ ఆమోదం లభించింది. ఈ ప్రాజెక్టు సాధనలో పలు స్థాయిల్లో నిరంతర కృషి చేసి, ప్రతిపాదనలు సమర్పించిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ ప్రధాన పాత్ర పోషించారు. 2.46 కోట్లు వ్యయంతో 2.1 కిలోమీటర్ల పొడవైన రోప్‌వే నిర్మాణం చేపడతారు. దీని ద్వారా కోట పాదాల నుండి కొండపై భాగానికి భక్తులు, పర్యాటకులు సులభంగా, సురక్షితంగా చేరుకోగలరు. అదనంగా, రామగిరి పరిసరాల్లో పర్యాటక అభివృద్ధికి మరో ?2.5 కోట్లు కేటాయించబడ్డాయి. ఈ సందర్భంగా ఎంపీ గడ్డం వంశీ మాట్లాడుతూఇది చాలా కాలంగా సాగుతున్న పోరాటం. రామగిరి చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను వివరిస్తూ మౌలిక సదుపాయాల అవసరాన్ని పదేపదే ప్రతిపాదించాను. ఇప్పుడు ఆ కృషి ఫలించింది. రోప్‌వే వల్ల భక్తులు, పర్యాటకులకు సౌలభ్యం కలుగుతుంది. అదనంగా స్థానిక యువతకు ఉద్యోగావకాశాలు, చిన్న వ్యాపారాలకు ఆదాయం వస్తుంది. రామగిరి అభివృద్ధి దిశగా ఇది ఒక కొత్త అధ్యాయం అని అన్నారు.ఈ ప్రాజెక్టు అమలులోకి వస్తే రామగిరి ఖిల్లా జాతీయ స్థాయిలో గుర్తింపు పొందటమే కాకుండా, ప్రముఖ పర్యాటక కేంద్రంగా వెలుగొందనుంది.

## పోతంగల్ లో సర్వజనిక్ దుర్గామాత మండపం వద్ద

-శివాని నాట్య కళాబృందం వారిచే కూచిపూడి భరతనాట్యం.
-సర్వజనిక్ దుర్గాభవాని కమిటీ ఆధ్వర్యంలో....

పోతంగల్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 29.



పోతంగల్ మండల కేంద్రంలోని పాత పోతంగల్ హనుమాన్ మందిరం వద్ద సర్వజనిక్ దుర్గ భవాని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గత ఎనిమిది సంవత్సరాలుగా నిర్వహిస్తున్నటువంటి భవాని ఉత్సవాలలో భాగంగా శనివారం రోజున నిజామాబాద్ కు చెందిన శివాని నాట్య కళాబృందం వారిచే భరత నాట్యం కూచిపూడి ప్రదర్శనలను ఈ కళ బృందం ప్రెసిడెంట్ నవనీత గౌడ్ 30 మంది పిల్లలచే నాట్య ప్రదర్శనను రకరకాల వేషధారణలతో పాటలతో గ్రామస్తులను అలరించి ఆకట్టుకున్నారు వారి నాట్య ప్రదర్శనకు మెచ్చి గ్రామ పెద్దలు కమిటీ సభ్యులు వారికి సత్కరించి తగు బహుమతులను అందజేశారు సర్వజనిక్ దుర్గాభవాని కమిటీ ఆధ్వర్యంలో ప్రతిరోజు భవాని మాత వద్ద గ్రామస్తులు కలిసిమెలిసి ప్రతిరోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ఎంతో ఘనంగా భవాని ఉత్సవాలను జరుపుకుంటున్నారు ఇట్టి ఉత్సవంలో ముఖ్య కమిటీ సభ్యులు ఓమన్న పటేల్ కేశరాజు గంధపు శంకర్ పులి కంటి సాయిలు సుదం వెంకటేష్ గంట్ల సుదర్శన్ వారితోపాటు గ్రామ పెద్దలు గంధపు పవన్ గంట్ల విట్టల్ కేశ వీరేశం అబ్బ శేఖర్ మన్మోహన్ దేశాయ్ గంధపు రాజు గంధపు దత్తు యువకులు తదితరులు పాల్గొన్నారు..

## తెలంగాణ సంస్కృతికి నిలువెత్తు సాక్ష్యం బతుకమ్మ

మంగపేట స్టెప్టెంబర్ 29 (తెలంగాణ పత్రిక)



తొమ్మిది అంతరలుగా పేర్చిన సద్దుల బతుకమ్మ చూడటానికి ఎంతో ముచ్చటగా ఉంటుంది. రంగురంగుల పూలతో సంబరమంతా తనదే అన్నట్టు ఉంటుంది. బతుకమ్మకు పోటీగా ప్రతి ఇంటి ఆడబిడ్డ ఎంతో అందంగా తయారయ్యి చెట్టులో పువ్వంత హాయిగా నవ్వుతూ సంతోషంగా ఉంటారు.ఇదంతా ఒక ఎత్తు అయితే సద్దుల బతుకమ్మ సాయంత్రం ఒక ఎత్తు. ఆ రోజే బతుకమ్మ ముగింపు. బతుకమ్మ మీద కొలువైన గౌరమ్మను ఆ తల్లి గంగమ్మ ఒడిలో వదిలిపెట్టి మళ్ళీ ఏడాది వరకు బతుకమ్మ కోసం ఎదురుచూస్తారు. సాయంత్రం ఆడపిల్లలు, ఆడవారు అందరూ ఇంతెత్తున పేర్చిన బతుకమ్మను తీసుకుని ఊరు మధ్యలో చేరి పెద్ద పెద్ద బతుకమ్మల చుట్టూ చేరి గుండ్రంగా తిరుగుతూ, జానపద పాటలు పాడతారు, ఆడతారు.చీకటి పడేవరకు ఆడి పాడి, ఆ తరువాత బతుకమ్మలను ఎత్తుకుని ఊరేగుతూ వెళ్ళి బతుకమ్మను గంగమ్మ ఒడికి చేరుస్తారు. ఆ తరువాత రొట్టె, చెక్కెరతో తయారు చేసిన నైవేద్యం ను అందరికి పంచి తాము తిని, ఇంటికి వెళ్లి ఇంటిల్లిపాదికి పంచిపెడతారు. దాంతో సద్దుల బతుకమ్మతో పాటు బతుకమ్మ పండుగ ముగుస్తుంది. తొమ్మిదిరోజు బతుకమ్మలు వదిలిన నీటి ప్రాంతాలన్నీ పూలతో నిండిపోయి కొత్త చీర కట్టుకున్న గంగమ్మలా కనువిందు చేస్తాయి. ప్రతీ ఇంటిలోనూ అందరి ముఖాలు కళకళలాడతాయి ఆనందం వెల్లివిరుస్తుంది.